ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-10-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 265 పేజీలు: 12 వెల: 6.50

**జిఎస్టీ మార్పులతో అందరిలో సంతోషం: పిఎం** 9లో

**కరూర్ బాధిత కుటుంబాలను నేడు కలవనున్న విజయ్**

# 'మొంథా' వణుకు



**తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు**
**మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని సూచన**
**నేటినుంచి మూడు రోజులు రాష్ట్రమంతా భారీ వర్షాలు కురిసే అవకాశం**
**కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రపై ఎక్కువ ప్రభావం**
**90 నుంచి 110 కి.మీ వేగంతో ఈదురుగాలులు**



భారీ వర్షాలకు బలమయమయిన తిరుపతి రోడ్లు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి మొంథా తుపాను ముప్పు ముంచుకొస్తోంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ దిశగా కదిలి వాయగుండంగా మారింది. అండమాన్ దీవులకు పశ్చిమ నైరుతి దిశలో దాదాపు 440 కిలోమీటర్ల దూరంలో విశాఖపట్నానికి ఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో, చెన్నైకి తూర్పుఆగ్నేయంగా 970 కిలోమీటర్ల దూరంలో, కాకినాడకు ఆగ్నేయంగా 990 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది దాదాపు పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ 27న ఉదయానికి నైరుతి, పశ్చిమమధ్య బంగాళాఖాతం మీదుగా తుపానుగా బలపడే అవకాశం ఉంది. తరువాత ఇది వాయవ్య దిశగా, అనంతరం ఉత్తర వాయవ్య దిశగా ప్రయాణించి 28న ఉదయానికి తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది.ఉత్తరవాయవ్య దిశగా కదులుతూ 28 సాయంత్రానికి కాకినాడ వద్ద తీరాన్ని దాటే అవకాశం ఉంది.
ఈ తీవ్ర తుపాను తీరందాటే సమయంలో స్థిరమైన ఈదురు గాలులు గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం ఉత్తరకోస్తా, దక్షిణ కోస్తా, రాయలసీమ యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేకచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండుచోట్ల పడే అవకాశముంది. మొంథా తుపాను దృష్ట్యా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. సిఎం చంద్ర బాబు ఆదేశాల మేరకు 8 ఎన్డీఆర్ఎఫ్, 9 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు >>2

**ముందస్తు జాగ్రత్తలపై కేంద్రం సమీక్ష** 2లో

# ప్రజల ప్రాణాలకు నష్టం రానీయొద్దు

**ఆస్తి నష్టం లేకుండా గట్టిచర్యలు తీసుకోవాలి..**
**విద్యుత్, టెలికాం, మంచినీటి సరఫరా ఆగకూడదు..**
**తీరప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి**
**తుఫాన్ నేపథ్యంలో అధికారులతో టెలికాన్ఫరెన్స్‌లో సిఎం చంద్రబాబు**



**విజయవాడ అక్టోబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** తుఫాను కారణంగా ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరుగకుండా కట్టుదిట్టమైన కార్యచరణ అమలు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉండటంతో ముఖ్యమంత్రి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో తీరప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సిఎం చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్‌కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించా >>2

# తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ప్రత్యేక అధికారుల నియామకం

**విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ముఖ్య కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడనం చెన్నైకు తూర్పు ఆగ్నేయంగా 950 కిలోమీటర్లు, కాకినాడకు ఆగ్నేయంగా 990 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ అల్పపీడనం అక్టోబరు 26న మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పంపీడనంగా, అక్టోబర్ 28 ఉదయం నాటికి 'మొంతా' అనే పేరుతో తీవ్ర తుఫాన్‌గా మారే అవకాశం ఉంది. అక్టోబర్ 28 సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం కాకినాడ మధ్య తీరప్రాంతాన్ని తుఫాను దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలోని 19 జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిన ప్రభుత్వం, వారికి సహాయ, పునరావాస చర్యలను సమన్వయం చేసే బాధ్యత అప్పగించింది. ఈ అధికారులు జిల్లా పరిపాలనకు సహకరించి, ప్రతి బాధిత వ్యక్తికి సహాయం అందించేలా చూడాలని ఉత్తర్వులు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించి ప్రాంతీయ సమన్వయ అధికారులను కూడా నియమించింది ప్రభుత్వం. శ్రీకాకుళం నుంచి కొనసీమ వరకు ఉన్న తీరప్రాంతాలకు అజయ్ జైన్ ఐఏఎస్, పశ్చిమ గోదావరి నుంచి ప్రకాశం వరకు ఆర్.పి. సిసోడియా ఐఏఎస్ ప్రాంతీయ బాధ్యతలు నిర్వహించనున్నారు. తమ సంబంధిత జిల్లాలకు వెంటనే బయలుదేరి, జిల్లా కలెక్టర్ల సహకారంతో తుఫాను కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. వివిధ శాఖలు చేపట్టే సహాయ చర్యలను సమన్వయం చేసి, రెస్క్యూ మరియు సహాయ చర్యలు ప్రతి బాధితుడికి చేరేలా చూడాలని తెలిపారు. సహాయ చర్యలు పూర్తయ్యే వరకు, నష్టాల లెక్కింపు, బాధితులకు పరిహారం పంపిణీ, సాధారణ పరిస్థితులు పునరుద్ధరించే వరకు ప్రత్యేక అధికారులు తుఫాను సహాయ అధికారులుగా కొనసాగాలని ఉత్తర్వులు స్పష్టం చేశాయి.

## మరో 21 మంది మావోయిస్టుల లొంగుబాటు

**ఆయుధాలు అప్పగింత**

**బస్తర్, అక్టోబరు 26:** మావోయిస్టు పార్టీకి మరోసారి భారీ దెబ్బతగిలింది. పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోతున్న విషయం తెలిసిందే. తాజాగా మరో 21 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. బస్తర్ రేంజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లొంగిపోయిన మావోయిస్టులు కేశ్‌కాల్ డివిజన్ కుమారి, కిస్కోడా ఏరియా కమిటీ మావోయిస్టులని.. లొంగిపోయిన వారిలో కేశ్‌కాల్ డివిజన్ కమిటీ కార్యదర్శి ముకేష్, నలుగురు డివిసిఎంలు డివిజన్ వైస్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ఎఎంసి ఏరియా కమిటీ సభ్యులతో పాటు ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. బస్తర్‌రేంజ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ మావోయిస్టులు తాము అనుసరిస్తున్న మార్గం వ్యర్థమని భావించి వారి జీవితాలను పునర్నిర్మించుకునేందుకు జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలని ఎంచుకున్నార >>2

# భయపడొద్దు.. జాగ్రత్తలు తీసుకున్నాం

**• అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు • ప్రజలు అత్యవసరమైతేనే బయటకు రావాలి • సోషల్ మీడియాలో వదంతులు వ్యాపిస్తే ఊరుకోం: హోంమంత్రి అనిత**



**విజయవాడ అక్టోబర్ 26, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపికి మొంథా తుపాను ముప్పు నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. ఆదివారం తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆమె సమావేశమై ముందస్తు ఏర్పాటు చర్యలను సమీక్షించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం తీవ్ర తుపాను మారి 27, 28 మరియు 29 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి కష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని ఆదేశించారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు సముద్రంపైకి వేటకు వెళ్లకుండా చూడాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. శాఖలు వారిగా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఆమె సమీక్షించారు.తుపాను ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అనిత అన్నారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్న వినియోగించేం దుకు శాటిలైట్ జిల్లాలకు ఫోన్లు ప్రభావం చూపే జిల్లాల్లో ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం చేసామన్నారు. అధికారులు నిరక్ష్యంల వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.
నదులు, సముద్ర తీరాల్లో అన్ని బోటింగ్ కార్యకలాపాలు వెంటనే నిలిపివేయా లన్నారు. బీచ్‌లకు పర్యాటకుల ప్రవేశం నిషేధం చాలి, జిల్లా, మండలాల కంట్రోల్ రూమ్ నెంబర్లు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప రేపు,ఎల్లుండి బయటకు రావొద్దు అన్నారు. ఏ సహాయమైన స్టేట్, జిల్లాల కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వండి స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070, 18004250101 సెవ్ చేసి పెట్టుకోండి అన్నారు. ఇరిగేషన్ అధికారులు కాలువలు, వాగులకు ఉన్న అడ్డంకులు తొలగించాలని మంత్రి అనిత సూచించారు.
అవసరమైతే పునరావాస కేంద్రాలతో పాటు స్కూల్స్, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో తుపానుపై వదంతులు పెట్టే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ విషయంలో మోహమాటం లేదన్నారు.స్పెషల్ సీఎస్ సాయి ప్రసాద్, పోలీస్, ఎన్డీఆర్ఎఫ్ అధికారులతో పాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.



## ఈ శతాబ్దం మనదే

**వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు ప్రపంచ మానవాళి భవిష్యత్తుకు పునాదులు**
**ఆసియాన్ సదస్సులో మోడీ..**
**వర్చువల్‌గా హాజరైన ప్రధాని**

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** భారత్, ఆసియాన్ కేవలం భౌగోళికంగా మాత్రమే కాకుండా, సంస్కృతి, విలువల పరంగా కూడా దగ్గరగా ఉన్నాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. రెండు ప్రాంతాల మధ్య వాణిజ్య సంబంధాలు మాత్రమే కాక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక బంధాలు కూడా బలంగా ఉన్నాయని పేర్కొన్నారు. భారత ప్రధాన >>2



# పరకామణి కేసు పక్కదారి!

**రాజీలో టిటిడి ప్రమేయం ఉండదా!**
**కోర్టులో కౌంటర్ దాఖలు వెనుక మతలబేమిటి?**
**నేడు న్యాయస్థానం ప్రకటించే నిర్ణయంపై అందరిలో ఉత్కంఠ**

**తిరుమల,అక్టోబరు26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి భక్తులు ఎంతో విశ్వాసంతో సమర్పించే కానుకల లెక్కింపు జరిగే పరకామణిలో 2023లో అమెరికన్ డాలర్లు చోరీ కేసు రాజీపడటంతో ఇప్పుడు పెద్ద వివాదాస్పదంగా పరిణమించింది. హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తి ఈ చోరీ కేసుపై అన్ని ఆదారాలు సమర్పించాలని సిఐడిని ఆదేశించడం, సిఐడి డిజి రవిశంకర్‌అయ్యన్నార్ గత వారంరోజుల క్రిందట రికార్డులు, సిడిఫైళ్ళు, సిసికెమెరాపుటేజీలు హైకోర్టు ధర్మాసనం ముందుంచారు. ఈ కేసులో తదుపరి ఎలాంటి నిర్ణయాన్ని న్యాయమూర్తి వెలువడించకముందే ఎవరికివారే ముందుజాగ్రత్తగా కోర్టులో కౌంటర్ వేయడం చూస్తే కేసు పక్కదారిపట్టిస్తారా? అనే అనుమానాలు టిటిడి వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. దేవునికి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణి భవనంలో చేపట్టే టిటిడి ఇందుకు సంబంధించి పూర్తి స్థాయిలో పర్యవేక్షణమాత్రమే విజిలెన్స్ విభాగం చేస్తుందనేది టిటిడి వర్గాల వాదన. అంతమాత్రాన పరకామణిలో ఎలాంటి అక్రమాలు, అవినీతి చోటు చేసుకున్నా టిటిడి అనుమతి లేకుండా విజిలెన్స్ విభాగం తమదే పెత్తనం అంటే బాధ్యతారాహిత్యం చెప్పకనే చెప్పవచ్చు. ఆ సమయంలో విధుల్లో ఉండే వారే తప్పులతడక అనేది నర్మగర్భమైన విషయం. తప్పు జరిగితే టిటిడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలకు ఉపక్రమించడం జరుగుతుంది. అయితే 2023 ఏప్రిల్‌లో పరకామణిలో గుమస్తా అయిన సివి రవికుమార్ 72వేల రూపాయలు విలువచేసే 920 అమెరికన్ డాలర్లు చోరీచేస్తూ భద్రత విధుల్లో ఉన్న అప్పటి ఏవిఎస్ఒ సతీశ్‌కుమార్‌కు రెడ్‌హ్యాండడ్‌గా దొరికాడు. దీంతో అతనిని తదుపరి చర్యలకు తిరుమల వన్‌టౌన్ పోలీసులకు అప్పగించి కేసు నమోదు చేయించారు. ఈ కేసు తిరుపతి కోర్టువరకు వెళ్లింది. ఆ తరువాత టిటిడి అధికారులు కొందరు దీనిపై లోక్ అదాలత్‌తో మధ్యవర్తిత్వంచేసి రాజీచేయించడం జరిగిపోయింది. కానీ ఆ >>2

## ఉండవల్లి నుంచి ఎన్‌హెచ్-16 దాకా ఎలివేటెడ్ కారిడార్

**టెండర్లు పిలిచిన ఎడిఇఎల్**

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో ఎలివేటెడ్ రహదారి మూడోదశ (ఇ.రోడ్డు 3)కు ఎడిసిఎల్ టెండర్లు ఆహ్వానించింది. ఈ పనికి సంబంధించి సవరించిన అంచనాల పరిశీలనకు అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.
ఈ కమిటీ ఆయా అంశాలపై పరిశీలన అనంతరం అంచనా విలువను రూ.511.84 కోట్లుగా కమిటీ నిర్ణయించింది. ఉండవల్లి నుంచి ఎన్‌హెచ్-16ను అనుసంధానించేందుకు ఆరు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. వంతెనలు, అండర్‌పాస్‌లతో చెన్నై-కోల్‌కతా జాతీయరహదారి,పై వంతెన కలిచే చోట వాహనదారులు వివిధ మార్గాలోకి మారేందుకు వీలుగా ఇంటర్ ఛేంజ్‌ను నిర్మిస్తారు. టెండర్ల దాఖలుకు వచ్చే నెల 11న సాయంత్రం 4 గంటల వరకు గడువుగా నిర్ధేశించారు. అదే రోజు సాయంత్రం సాంకేతిక బిడ్లను తెరవనున్నారు.




# బైక్‌ను గుర్తించని బస్సు డ్రైవర్

**నల్లరంగు వల్లనే కనబడలేదని వివరణ**
**అప్పటికే పక్కగా వెళ్లిన రెండు బస్సులు**

**కర్నూలు, అక్టోబరు 26, ప్రభాతవార్త :** వి కావేరి బస్సు దగ్ధం కేసులో మరికొన్ని విషయాలు వెలుగులో వచ్చాయి. బస్సు ప్రమాదం జరగడానికి ముందే యాక్సిడెంట్ అయిన బైక్ రోడ్డుపై పడి ఉంది. ఆ బైక్ ను పక్కకు తీసేందుకు మృతుడు శివశంకర్ మిత్రుడు ఎర్రి స్వామి ప్రయత్నాలు ప్రారంభించాడు. అయితే రోడ్డుపై వేగంగా బస్సులు వస్తుండటంతో బైకును పక్కకు తీయలేక పోయాడు. బైక్ యాక్సిడెంట్ జరిగిన తర్వాత రెండు ట్రావెల్స్ బస్సులు బైకును గుర్తించి పక్కనుంచి వెళ్లిపోయాయని ఎర్రి స్వామి చెబుతున్నాడు. తర్వాత వచ్చిన వి కావేరి బస్సు మాత్రం బైక్ పైనుంచి వెళ్లిందన్నాడు. దీంతో బైక్ బస్సు కింద ఇరుక్కుని వెళ్లిపోయిందని, కొద్దిసేపటికి బస్సు కింద నుంచి మంటలు వ్యాపించాయని చెబుతున్నాడు. ఈ ప్రమాదంలో కావేరీ బస్సు కన్నా ముందు రెండు బస్సులు వెళ్లాయని వారు బైకును గుర్తించి పక్క నుంచి వెళ్లారని చెబుతున్నాడు. అయితే ఈ బస్సు డ్రైవర్ మిరియాల లక్ష్మయ్య మాత్రం తాను బైకు గుర్తించలేదని చెప్తున్నాడు. అందుకు కారణం బైకు నల్లరంగులో ఉందని పోలీసులకు వివరణ ఇచ్చాడు. బైక్ కనిపించకపోవడంతోనే బైక్ పైనుంచి బస్సు వెళ్లిందన్నాడు. అంతేగాక వర్షం కారణంగా బ్రేక్ వేస్తే ప్రమాదం జరుగుతుందని బ్రేక్ వేయలేదన్నాడు. అయితే మంటలు వ్యాపించే వరకు బస్సు ఎందుకు ఆపలేదనే విషయంపై స్పష్టత ఇవ్వడం లేదు. ఏది ఏమైనా బైకర్ మద్యం సేవించి రోడ్డు డివైడర్‌కు ఢీకొట్టాడు. రోడ్డుపై పడి ఉన్న బైకును గుర్తించిన బస్సులు పక్క నుంచి వెళ్లాయి. గుర్తించని డ్రైవర్ లక్ష్మయ్య బైక్ పైనుంచి వెళ్లడమే ప్రమాదానికి కారణం. అంతేగాక బైక్ పై నుంచి బస్సు ఎక్కిందని తెలిసిన వెంటనే 100 మీటర్లలోపే బస్సును ఆపి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదని నిపుణులు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ ప్రమాదంలో బైకర్ తప్పు కొంత ఉన్నప్పటికీ బైకును గుర్తించకపోవడం డ్రైవర్ తప్పు. బైక్ ఢీకొట్టిన విషయం తెలిసి కూడా బస్సును ఆపకపోవడం మరో తప్పని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంలో పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. బస్సు దగ్ధంపై రమేష్ అనే ప్రయాణికుడి ఫిర్యాదు >>2

**మద్యం సేవించి నడిపిన బైకర్** 2లో

27-10pg2exHMNWJQE 2_27-10pg2exHMNWJQE.qxd 27/Oct/25 12:20 AM Page 1





యుపిలోని ఘజియాబాద్‌లో ఆదివారం యశోదా మెడిసిటీని ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# ముందస్తు జాగ్రత్తలపై కేంద్రం సమీక్ష

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా' తుఫాను దూసుకొస్తున్న నేపథ్యంలో ఎటువంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భాధితులకు సహాయం అందచేసేందుకు సిద్దంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం వివిధ విభాగాల సిబ్బందికి సూచించింది. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి టివి సోమనాథన్ అధ్యక్షతన జాతీయ సంక్షోభ నిర్వహణ కమిటీ (ఎన్‌సిఎంసి) సమావేశమైంది.

తుఫాను వల్ల ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, మౌలిక సదుపాయాలకు,ఆస్థులకు కలిగే నష్టాన్ని సాధ్యమైనంత వరకూ తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించింది. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్‌డిఆర్‌ఎఫ్) సర్వసన్నద్ధంగా ఉండాలని సూచించింది. తమిళనాడు, ఎపి, పుదుచ్చేరీలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,ఒడిశా ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి తమ రాష్ట్రాల్లోని తుఫాను సహాయక సన్నద్ధత చర్యలను నివేదించారు.



ఆదివారం రాంచిలో ఛాత్‌పూజ సందర్భంగా నదిస్నానమాచరిస్తున్న మహిళా భక్తులు

# 'మొంథా' వణుకు

>> సిద్ధం చేసింది. సముద్రతీరాలు, నదుల్లో చేపలవేట, బోటింగ్ కార్యకలాపాలు నిలుపుదల చేసింది. బీచ్‌లకు పర్యాటకులు రాకుండా చూడాలని కోస్తా జిల్లాల కలెక్టర్లకు సూచించింది. ఈ మేరకు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రకటన జారీ చేశారు. మొంథా తుపాను ప్రభావంతో మచిలీపట్నంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. దీని ప్రభావంతో అలలు ఎగసిపడుతున్నాయి. మచిలీపట్నం బీచ్ వద్దనున్న దుకాణాలను సముద్రపు నీరు ముంచెత్తింది. తుపాను దృష్ట్యా బీచ్‌లోకి ఎవరూ వెళ్లకుండా మెరైన్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో బాపట్ల జిల్లా చీరాలలో రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తమయ్యారు. చీరాల ఆర్డీవో కార్యాలయంలో కంట్రోలు రూము ఏర్పాటు చేశారు. చీరాల డిఎస్పీ మహమ్మద్ మొయిన్ ముందస్తు చర్యలు చేపట్టారు. నేటి నుంచి తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు బీచ్‌లను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు చెప్పారు. కార్తీకస్నానాలు ఆచరించేందుకు సముద్రతీరాలకు పర్యాటకులు రావద్దని, చీరాల మండలం వాడరేవుతో పాటు, రామాపురం, కటారివారిపాలెం, మోటుపల్లి, చినగంజాం బీచ్‌లు మూసివేస్తున్నట్లు చీరాల డిఎస్పీ మహమ్మద్ మొయిన్ తెలిపారు. నాలుగురోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు సహకరించాలని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు చెబుతున్నారు. తుపాను కారణంగా ఈ నెల 27, 28, 29, తేదీలలో కృష్ణా జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి 3 రోజుల పాటు సెలవు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలోని విద్యార్థులందరూ ఈనెల 26వ తేదీ సాయంత్రంలోగా ఇళ్లకు వెళ్లే విధంగా అధికారులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. మొంథా తుపాను దృష్ట్యా మంత్రి అచ్చెన్న అధికారులను అప్రమత్తం చేశారు. కోనసీమ, మన్యం, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి అచ్చెనాయుడు మాట్లాడారు. తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. కాలువలు, చెరువులు, నదులను నిత్యం పర్యవేక్షించాలని అచ్చెన్న వివరించారు. తుపానుదృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని మంత్రి కోరారు.

మొంథా తుపాను నేపథ్యంలో విద్యుత్‌శాఖ అప్రమత్తం అయింది. విద్యుత్ అంతరాయంపై ఫిర్యాదుకు అధికారులు ప్రత్యేక నంబర్లను ఏర్పాటు చేశారు. ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ ఆఫీసు నంబర్ 8331018762, విద్యుత్ అంతరాయంపై ఫిర్యాదునకు టోల్‌ఫ్రీ నంబర్ 1912, అదే విధంగా అంతరాయంపై ఫిర్యాదునకు వాట్సాప్ నంబర్ 9493916192 లను సంప్రదించవచ్చు. విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని ప్రజలకు విద్యుత్‌శాఖ హెచ్చరించింది. మొంథా తుపాను నేపథ్యంలో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా కలెక్టర్లకు ప్రభుత్వం రూ.14 కోట్లు నిధులు విడుదల చేసింది. ఈ మేరకు జిఓఆర్‌టి నెంబరు 111ను విపత్తుల నిర్వహణ శాఖ (రెవెన్యూ) విడుదల చేసింది. చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు రూ.2 కోట్లు చొప్పున, కడప, అన్నమయ్య, ప్రకాశం, బాపట్ల, కర్నూలు, నంద్యాల, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాలకు రూ.కోటి చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఆయా నిధులను శిబిరాలకు ప్రజలను తరలించేందుకు, రక్షిత మంచినీరు అందించడం, ఆహారం సరఫరా, పాలు, ఆరోగ్య శిబిరాలు, పారిశుధ్యం మెరుగుదలకు ఉపయోగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**విజయవాడ ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు**

ఎగువ రాష్ట్రాల నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు వస్తుంది. వరద ఉధృతితో కృష్ణానది నిండికుండలా మారింది. ప్రకాశం బ్యారేజ్‌లో 69 గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. జలవనరుల శాఖ అధికారులు ఇప్పటికే లంక గ్రామాలను అప్రమత్తం చేశారు. బ్యారేజీలో ఇన్‌ఫ్లో అవుట్ ఫ్లో 6 లక్షల 69 వేల క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజ్ వద్ద ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

# నష్టం రానీయొద్దు

>> లన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని ప్రధాన, మధ్య తరహా రిజర్వాయర్లలో నీటిమట్టాలను పర్యవేక్షి ంచి నీటి విడుదల శాస్త్రీయంగా జరపాలని చంద్రబాబు ఆదేశించారు. రియల్ టైమ్‌లో వచ్చే సమాచారాన్ని తక్షణం ప్రభుత్వ యంత్రాంగంలోని కింది స్థాయి వరకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. అలాగే కాకినాడలో హాస్పిటల్ ఆన్ వీల్స్ సేవలను ప్రారంభించాలని సూచించారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, నీటిపా రుదల, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలు అన్నీ అప్రమత్తంగా ఉండాల న్నారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, మొబైల్ టవర్స్, సివిల్ సప్లైస్ వంటి అత్యవసర సేవలు నిరంతరం కొనసాగేలా చూడాలని నిర్దేశించారు. తుఫాన్ ప్రభావిత జిల్లాలకు ఇన్‌ఛార్జి అధికారులను నియమించి, తుపాను నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాలలో మోహరించాయని వెల్లడించిన సిఎం**

తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి మొంథా తుఫాన్‌గా మారే అవకాశం ఉందని అమరావతిలోని వాతా వరణ కేంద్రం హెచ్చరించిన అంశాన్నిదృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు. తుఫాన్ కారణంగా సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను ఇప్పటికేప్రభుత్వం నియమించిందని తెలిపారు. అంతే కాకుండా అక్టోబర్ 30వ తేదీ వరకు ప్రభుత్వ ఉద్యోగులు సెలవులను రద్దు చేసినట్లు వివరించారు.ప్రభుత్వ ఆదేశాలతో అధికార యంత్రాంగం జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారని వివరించారు. శ్రీకాకుళం జిల్లా నుంచి తిరుపతి వరకూ దీని ప్రభావం ఉంటుందని 80 నుంచి 100 మి.మీ. మేర భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, వరదల నుంచి ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లకుండా ఇప్పటి నుంచే సన్నాహక చర్యలు సమగ్రంగా చేపట్టాలని సిఎం ఆదేశించారు. ఈ నెల 27 నుంచి విద్యాసంస్దలకు సెలవులు ప్రకటించినట్లు అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు.

రాష్ట్రవ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని సిఎం అన్నారు. విద్యుత్, టెలికాం,తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. విద్యాసంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్ధంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతీ సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్లద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు.

**సముద్రంలో పడవలు వెనక్కి రప్పించండి**

ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షి తంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సిఎం స్పష్టం చేశారు.

# ఆర్‌టిసి బస్సులో పొగలు

## సమయస్ఫూర్తితో బస్సును నిలిపివేసిన డ్రైవరు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నుంచి కోదాడ వెళుతున్న ఆర్‌టిసి బస్సులో సాయంత్రం పొగలు వ్యాపించాయి. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ వద్ద జాతీయ రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. దీంతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి జాతీయ రహదారి పక్కన బస్సు నిలిపివేశారు. ప్రయాణికులను మరో బస్సులో తరలించారు. ఇంజన్‌లో ఆయిల్ లీకవ్వడం వల్ల పొగలు వ్యాపించాయని డ్రైవర్ తెలిపారు.

# మహిళా లెక్చరర్ ఆత్మహత్య

**ప్రొద్దుటూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మానసికంగా కుంగిపోయిన ఓ యువతి ఆత్మ హత్య చేసుకుంది. ఈ ఘటన కడప జిల్లా పొద్దుటూరు సిటీ ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో జరిగింది. చిన్నప్పుడే తల్లిదండ్రులు చనిపోవడంతో ఇద్దరు అక్కా చెల్లెళ్లు తాతవద్ద పెరిగారు. ఇటీవల అక్క కవిత పెళ్లి కాగా మహేశ్వరి (26) తతయ్య వద్దే ఉంటూ అతడి బాగోగులు చూసుకుంటూ చాపాడు మండలంలోని ఓ కాలేజ్‌లో లెక్చరర్‌గా పని చేస్తోంది. పేరెంట్స్ చనిపోవడం, అక్కకు పెళ్లవడంతో ఒంటరిగా ఫీలైన మహేశ్వరి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అక్క కవిత ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

27-10-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి ఉ.6.05
మూల మ.1.25
వర్జ్యం : రా.11.56-1.41
దు.మ.12.15-1.01, 2) మ.2.35-3.21
శుభసమయం : ఉ.5.30-6.15
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** దూరపు బంధువులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వాహనసౌఖ్యం.

**వృషభం:** నూతన ఉద్యోగావకాశాలు పొందుతారు. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**మిథునం:**ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం అవసరం. సన్నిహితుల కలయిక.

**కర్కాటకం:**వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించడం చెప్ప దగినది.

**సింహం:**స్పెక్యులేషన్ లాభించదు. సంతానపరంగా సంతృప్తిని పొందుతారు.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :**ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. శుభవార్తలు.

**వృశ్చికం:**ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా అనుకూలం.

**ధనుస్సు:** ఆకస్మిక ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కుంభం:** పాత బాకీలు వసూలవుతాయి. దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు.

**మీనం :** సంతానం గురించి అధికంగా ఆలోచిస్తారు. ప్రముఖులతో పరిచయాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మద్యం సేవించి నడిపిన బైకర్

## ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్టులో స్పష్టం చేసిన వైద్యులు

## బైకర్ ఫ్రెండ్ ఎర్రి స్వామి విచారణలో ఆసక్తికర విషయాలు

**కర్నూలు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కావేరి బస్సు దగ్ధం కేసులో బైకర్ శివశంకర్ మద్యం సేవించినట్లు శవ పరీక్షల్లో స్పష్టమైనట్లు జిల్లా ఎస్పీ కాంత్ పాటిల్ తెలిపారు. అదే క్రమంలో శివశంకర్, ఎర్రి స్వామి మద్యం షాపులో మద్యం కొనుగోలు చేసిన వీడియోలను కూడా విడుదల చేశారు. బైకర్ శివశంకర్ ప్రమాదానికి ముందు రోజు మద్యం కొనుగోలు చేస్తున్న దృశ్యాలు సిసి టివి కెమెరాల్లో రికార్డు అయ్యాయి. సిసి కెమెరా ఫుటేజ్ ప్రకారం.. గురువారం సాయంత్రం 7 గంటలకు ఒకసారి, మళ్లీ రాత్రి 8.25 గంటలకు శివశంకర్ పెద్దటేకూరు గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ వైన్స్ వద్ద మద్యం కొనుగోలు చేసినట్లు వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఈ సిసి టివి ఫుటేజ్ ఇప్పుడు కావేరి బస్సు ప్రమాదం దర్యాప్తునకు మరో ఆధారంగా మారింది. అదే క్రమంలో వైద్యులు నిర్వహించిన శవ పరీక్షల్లో సైతం అతను మద్యం సేవించినట్లు స్పష్టమైంది. ఈ క్రమంలో ఎర్రి స్వామిని విచారించిన పోలీసులు శివశంకర్‌పై ఫిర్యాదు తీసుకున్నారు. తీవ్ర మద్యం మత్తులో బైక్ నడిపి రోడ్డు డివైడర్‌ను ఢీ కొట్టాడని ఎర్రి స్వామి ఫిర్యాదులో వివరించాడు. ఆ మేరకు పోలీసులు విచారిస్తున్నారు.

# బైక్‌ను గుర్తించని బస్సు డ్రైవర్



ఆదివారం మీడియాకు వివరాలు అందిస్తున్న కలెక్టర్ ఎ. సిరి

>> మేరకు కేసు నమోదు చేశారు. అందులో ఏ1 ముద్దాయిగా డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను పేర్కొనగా, ఎ2 ముద్దాయిగా వి కావేరి ట్రావెల్స్ యాజమాన్యంను పేర్కొన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం, ట్రావెల్స్ యాజమాన్యం తప్పుల కారణంగా ప్రమాదం జరిగినట్లు అభియోగాలు నమోదు చేశారు. బైక్ యాక్సిడెంట్ పై మరో కేసును నమోదు చేశారు. శివశంకర్ మద్యం తాగి బైకును నిర్లక్ష్యంగా నడపడంతో బైక్ రోడ్డు డివైడర్‌ను ఢీకొని ప్రమాదం జరిగినట్లు కేసులో పేర్కొన్నారు. ఇందులో బైకర్ మిత్రుడు ఎర్రి స్వామి ఫిర్యాదారుడుగా చూపించారు. పోలీసు విచారణ కొనసాగుతోంది.

**బస్సు ప్రమాద మృతదేహాల అప్పగింత**

ఇటీవల చిన్నటేకూరులో జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను సంబంధిత బాధిత కుటుంబాలకు అందజేసి, వారి స్వగృహాలకు అంబులెన్స్‌ల ద్వారా పంపినట్లు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి తెలిపారు. డిఎన్ఎ పరీక్షలు పూర్తయ్యాక, గుర్తింపు నిర్ధారణ అనంతరం బాధిత కుటుంబాలకు మృతదేహాలు అందజేయడం జరిగిందని ఆమె వివరించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 10 మృతదేహాలను 7 కుటుంబాలకు అందజేశామని, మిగిలిన మృతదేహాలను కూడా ఈరోజు సాయంత్రం 3 గంటల నుండి 8 గంటల మధ్యలో సంబంధిత కుటుంబ సభ్యులు రాగానే అందజేయనున్నట్లు పేర్కొన్నారు. రేపు మిగిలిన బాధిత కుటుంబాలు రానున్నాయని, వారికి కూడా మృతదేహాలు అందజేయడానికి ఏర్పాట్లు పూర్తిగా ఉన్నాయని తెలిపారు. మరణించిన వారిలో ఒక గుర్తు తెలియని మృతదేహం కూడా ఉన్నదని, పోలీసు శాఖ సహకారంతో ఆ మృతదేహాన్ని త్రిమూర్తులు అనే వ్యక్తిగా గుర్తించగలిగామని కలెక్టర్ తెలిపారు. ఆ వ్యక్తి కుటుంబ సభ్యుల డిఎన్ఎ శాంపిల్ ఈ ఉదయం సేకరించామని, రేపు ఫలితం అందిన వెంటనే ఆ మృతదేహాన్ని కూడా వారికి అందజేయనున్నామని తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన 48 సంవత్సరాల అమృత్ కుమార్ కుటుంబ సభ్యులు కర్నూలులోనే దహన సంస్కారాలు నిర్వహించినట్లు, అందుకోసం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. ఏ. సిరి వివరించారు. బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా (ఆర్థిక సాయం) చెల్లింపుల కోసం సంబంధిత కుటుంబాల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించి, నివేదికను ప్రభుత్వానికి పంపించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## కర్నూలు బస్సు ఘటనలో కుప్పంవాసి మృతి

కర్నూలు జిల్లాలో ఇటీవల ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటనలో కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె మండలం యామనూరుకు చెందిన త్రిమూర్తి మృతి చె ందినట్లు గ్రామస్తులుతెలిపారు. ఈయన కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఇదివరకు ఉండేవారు. ఈయన తన కుమార్తె ఇంటికి వెళ్లి తిరిగి వస్తూ ఫోన్లు స్విచ్చాఫ్ రావడంతో ఆయన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో బస్సుసంఘటనలో త్రిమూర్తి మృతి చెంది ఉంటారని భావించిన పోలీసులు, వైద్యులు ఆదివారం రాత్రి త్రిమూర్తి కుటుంబీకులకు డిఎన్ఎ పరీక్షలు నిర్వహించిన అనంతరం మృతి చెందింది త్రిమూర్తేనని నిర్ధారించారని తెలిసింది. దీంతో మృతదేహాన్ని ఆయన కుమారుడు, అల్లుడికి కర్నూలు కెజిహెచ్‌లో అప్పగించారని తెలిసింది. కుటుంబీకులు మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువస్తున్నట్లు సమాచారం.

# మావోయిస్టుల లొంగుబాటు

>> న్నారు. ఆయుధాలను విడిచిపెట్టిన 21 మందిలో 13 మంది మహిళలు, ఎనిమిది మంది పురుషులు ఉన్నారన్నారు. వారంతా సాయుధ పోరాటాన్ని వీడి శాంతి, పురోగతి మార్గంలో వెళ్లాలనుకుంటున్నారని పోలీస్ అధికారి పేర్కొన్నారు. లొంగుబాటు సమయంలో మావోయిస్టులు 18 ఆయుధాలను అప్పగించారు. ఇందులో మూడు ఎకె 47 రైఫిల్స్, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు 303 రైఫిల్స్, రెండు సింగిల్ షాట్ రైఫిల్స్, ఓ బిజిఎల్ (బారెల్ గ్రెనేడ్ లాంచర్) ఉన్నాయి. చట్టప్రకారం పునరావసం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు. లొంగుబాటు, పునరావాసానికి సంబంధించిన వివరాలన్నీ త్వరలోనే వివరిస్తామని ఐజీ సుందర్‌రాజ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. ఇటీవల పెద్ద సంఖ్యలో మావోయిస్టులు అడవి మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారు. అక్టోబర్ మూడో వారంలో దాదాపు 238 మంది మావోయిస్టులు లొంగిపోచారు. 17న బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయం జగదల్‌పూర్‌లో అధికారుల ముందు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడితో సహా దాదాపు 210 మంది మావోయిస్టులు లొంగిపోయిన విషయం తెలిసిందే. రూ.9.18 కోట్ల రివార్డును ప్రకటించారు. లొంగిపోయిన సీనియర్ నేతల్లో కేంద్ర కమిటీ సభ్యుడు రూపేష్ అలియాస్ సతీశ్, భాస్కర్ అలియాస్ రాజ్‌మన్ మాండవి, రాణిత, రాజు సలాం, ధన్ను వెట్టి, అలియాస్ సంతు, నలుగురు సభ్యులు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ, ప్రాంతీయ కమిటీ సభ్యుడు రతన్ ఎలామ్ ఉన్నారు.

# ఈ శతాబ్దం మనదే

>> మంత్రి నరేంద్ర మోడీ ఆసియాన్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొని కీలక ప్రసంగం చేశారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆసియాన్ కుటుంబంలో మరోసారి చేరడం ఆనందంగా ఉందని చెప్పారు. అలాగే, ఆసియాన్‌లో కొత్త సభ్య దేశంగా చేరిన తిమోర్‌లెస్టేకు స్వాగతం పలికారు. తాజాగా విజయవంతంగా సదస్సు నిర్వహించినందుకు అన్వర్ ఇబ్రహీంకు అభినందనలు తెలియజేశారు. ప్రధాని మోడీ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ... ఆసియాన్ భారతదేశ "యాక్ట్ ఈస్ట్ పాలసీ"లో కీలక స్తంభమని, ఆసియాన్ సెంట్రాలిటీని, ఇండో పసిఫిక్ దృష్టికోణాన్ని భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని స్పష్టమైంది. ప్రపంచంలో ఏర్పడుతున్న అనిశ్చిత పరిస్థితుల్లో భారత్ – ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం నిరంతరం బలపడుతోందని మోడీ అన్నారు. ఈ బలమైన భాగస్వామ్యం ప్రపంచ స్థిరత్వానికి, అభివృద్ధికి మూలం అవుతోంది అని చెప్పారు. ఈ ఏడాది ఆసియాన్ సదస్సు థీమ్ ఇంక్లూజివిటీ అండ్ సస్టైనబిలిటీగా ఉండడం మన ఉమ్మడి కృషిని ప్రతిబింబిస్తున్నదని, డిజిటల్ ఇన్‌క్లూజన్, ఫుడ్ సెక్యూరిటీ, సరఫరా గొలుసు స్థిరత్వం వంటి రంగాల్లో సహకారం మరింత బలపడుతోందని వివరించారు. భారత్ ఎప్పుడూ ఆసియాన్ భాగస్వాములతో కష్టసమయాల్లో నిలబడిందని, హ్యూమానిటేరియన్ అసిస్టెన్స్, సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ రంగాల్లో సహకారం వేగంగా పెరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2026 ను భారత్– ఆసియాన్ సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటించారు. అలాగే విద్య, పర్యటన, విజ్ఞాన సాంకేతికం, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ద్వైపాక్షిక సహకారం మరింత విస్తరిస్తుందని చెప్పారు. 21వ శతాబ్దం భారత్–ఆసియాన్ శతాబ్దం అని మోడీ ధీమాగా పేర్కొన్నారు. ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045 మరియు వికసిత భారత్ 2047 లక్ష్యాలుకలసి ప్రపంచ మానవాళికి ప్రకాశవంతమైన భవిష్యత్తు చూపుతాయని నమ్మకం వ్యక్తం చేశారు.

# లొంగుబాటలో మావోయిస్టు టాప్ లీడర్ హిడ్మా?

## సమాచారం లేదంటున్న తెలంగాణ పోలీసులు

**హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగలనుందా...? ఆ పార్టీకి చెందిన కేంద్ర కమిటీ నాయకులు మల్లోజుల వేణుగోపాల్ రావు, ఆశన్న, మల్లోజుల కోటేశ్వరరావు సతీమణి సుజాత సహా పలువురు ముఖ్య నాయకులు, వందల సంఖ్యలో క్షేత్ర స్థాయిలోని కేడార్ తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర పోలీసులకు లొంగిపోవడం తెలిసిందే. వీరి లొంగుబాటును మావోయిస్టు పార్టీ కుట్రగా అభివర్ణి స్తూనే లొంగిపోయిన వారంతా ద్రోహులని పేర్కొనడం విదితమే. అయినప్పటికీ మావోయిస్టుల వరుస లొంగుబాట్లు ఆగడం లేదు. తాజాగా ఆదివా రం నాడు ఛత్తీస్‌ఘడ్‌లో పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు తమ కేడర్‌తో కలిసి లొంగిపోయారు. ఈ క్రమంలో మావోయిస్టు పార్టీకి మరో గట్టి ఎదురు దెబ్బ తగులబోతోందని ప్రచారం జరుగుతుంది. ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు, పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కా ర్యదర్శి మాడవి హిడ్మయ్ అలియాస్ హిడ్మా పోలీసులకు లొంగిపోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తన సహచరులతో పాటు భారీగా ఆయుధాలతో ఆయన లొంగిపోయేందుకు నిర్ణయించి నట్లుగా కూడా చెబుతున్నారు. మల్లోజుల వేణుగోపాల్ రావు, ఆశన్న తరహాలో భారీ కేడర్‌తో కలిసి లొం గిపోయేందుకు హిడ్మా నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. హిడ్మా మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ముఖ్యమైన వారిలో ఒకరుగా పేరొం దడం తెలిసిందే. ఛత్తీస్‌ఘడ్‌లో భద్రతా బలగాలపై జరిగిన అనేక దాడులకు హిడ్మా సూత్రధారిగా వుండడం గమనార్హం. గెరిల్లా యుద్ధ తంత్రంలో హిడ్మా ఆరితేరినట్లు పోలీసులు పలుమార్లు ప్రకటించారు. ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా జిల్లా పూవర్తి గ్రామానికి చెందిన హిడ్మా గిరిజనతెగకు చెందిన వ్యక్తి. గిరిజనులను పెద్ద సంఖ్యలో మావోయిస్టు పార్టీలో చేర్పించడంలో ఆయన చొరవ తీసుకున్నారని మావోయిస్టు పార్టీ అనేకమార్లు ప్రకటించిం ది. హిడ్మా లొంగుబాటు కోసం ఛత్తీస్‌ఘడ్. తెలంగాణ పోలీసు విభాగాలు అంతర్గతంగా కృషి చేస్తున్నట్లు సమాచారం. హిడ్మాపై ఛత్తీస్‌ఘడ్‌లో పదుల సంఖ్యలో కేసులున్నాయి. ఇందులో మెజారిటీ కేసులు భద్రతాబలగాలపై దాడులకు సంబంధించినవే కావడం గమనార్హం. ఇదే సమయంలో ఒడిషా, మహారాష్ట్ర, తెలంగాణ, ఎపిలోనూ కేసులున్నాయి.కాగా హిడ్మా లొంగిబాటుపై తమకు ఎలాంటి సమాచారం లేదని తెలంగాణ పోలీసులు చెబుతుండగా ఛత్తీస్‌ఘడ్ పోలీసులు మౌనం వహించసాగారు.గతంలో మల్లోజుల వేణుగోపాల్‌రావు, ఆశన్నల లొంగుబాటు సందర్భంగా కూడా పోలీసులు మౌనం వహించారు. హిడ్మాపై ఐదుకోట్ల రూపాయలకు పైగా రివార్డువుంది. హిడ్మా లొంగి పోతే మావోయిస్టుపార్టీలో ముఖ్యనాయకులు ఐదారుగురుమాత్రమే వుంటారని పోలీసులు చెబుతున్నారు.

# పరకామణి కేసు పక్కదారి!

>> తతంగం కోసం మళ్లీ టిటిడి అనుమతి అవసరం లేదని,ఫిర్యాదిదారుడుగా తన సమ్మతంతోనే పూర్వ అధికారుల సూచన మేరకు రాజీపోయామని ,ఎలాంటి దురుద్దేశం లేదని కౌంటర్ దాఖలు చేయడం తాజాగా మరింత వివాదాస్పద అంశంగా మారింది. ఆయన పోలీస్‌శాఖకు చెందిన ఉద్యోగి అనేది మరచిపోయి టిటిడి అనుమతి అవసరం లేదని కౌంటర్‌లో పేర్కొనడం ఎంతవరకు న్యాయసమ్మతమనేది నేడు హైకోర్టు ధర్మాసనం విచారణ చేయనుంది.

**దేవుని సొమ్ముకు ఎవరైనా బాధ్యులే:**

టిటిడిలో శాశ్వత ఉద్యోగులు అయినా డిప్యూటేషన్‌పై ఇతర శాఖల నుండి వచ్చినా ప్రతి ఒక్కరూ దేవుని పవిత్రతను,ఆస్తులను కాపాడటంలో తమవంతు బాధ్యత ఉంటుందనేది గుర్తుంచుకోవాలని టిటిడి వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరీ అలాంటిది చోరీ కేసును సమగ్రంగా విచారణ చేయించాల్సి ంది పోయి మధ్యవర్తిత్వం జరిపి రాజీచేయడంలో గతంలో కొనసాగిన బోర్డు, ఉన్నతాధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. అయితే ఏకంగా ఎవిఎస్ఓ సతీశ్‌కుమార్ వ్యవహారం ఎక్కడకు దారితీస్తుందనేది మాత్రం,రాజీ చేసుకోవాలని సూచనలు చేసిన ఆ పైఅధికారులు మాత్రం దోషులుగా నిలబడతారనడంలో ఎలాంటి సందేహం లేదు. హైకోర్టు న్యాయమూర్తి ఇటీవల ఆదేశాలతో టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్ కౌంటర్ దాఖలుకు మరికొంత సమయం కావాలని విజ్ఞప్తిచేశారు. ఇదే సమయంలో పూర్వ ఎవిఎస్ఓ హైకోర్టులో కౌంటర్‌దాఖలు చేయడం వెనుక ఉన్న పెద్దలు ఎవరనేది మాత్రం మంగళవారం తిరుమలలో జరిగే బోర్డు సమావేశంలో వెల్లడయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇదే సమయంలో సాధుపరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిశ్రీనివాసానంద సరస్వతి అప్పటి ఎవిఎస్ఓ వ్యవహార శైలిపై, లోక్‌అదాలత్‌వరకు దారితీసిన పరిస్థితులపై విచారణ చేయాలని విజ్ఞప్తి చేస్తూ హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలుచేయడం మరింత చర్చనీయాంశంగా మారింది. మరీ ఈ కేసులో నేడు హైకోర్టు న్యాయమూర్తి ఎలాంటి నిర్ణయం వెలువడించనున్నారనేది అటు టిటిడి వర్గాల్లో ఇటు గత టిటిడి పెద్దల్లో మరింత ఉత్కంఠగా మారింది. ఇప్పటికే ఇదే అంశంపై బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి కూడా ఆవేదన పూర్వకమైన విషయం వెల్లడించారు. దేవుని సొమ్మును కాపాడటంలో కాపలాకుక్కలా ఉంటున్నానని, ఈ కేసును ఉపసంహరించుకోవాలని నిందితుడు తరపున తనకు హెచ్చరికలు చేశారనేది ఆయన తెలిపారు. మరీ దేవుని సొమ్ముచోరీచేసిన కేసులో న్యాయం జరగాలనేది తన అభిప్రాయంగా వెల్లడించారు. తాను,తన కుటుంబం ఎవరిపై వ్యక్తిగత కక్ష,ద్వేషంలేదని స్పష్టం చేశారు.

## రేపటి వైఎస్సార్సీ ధర్నా నవంబరు 4కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మొంథా తుపాను నేపథ్యంలో తుపాను బాధిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ విజ్ఞప్తి చేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అవసరమైన ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు, సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎక్కడైతే బాధితులున్నారో వారిని గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు.వారికి అవసరమైన ఆహారం,పాలు,మజ్జిగ, వైద్యసహాయక చర్యలు అందాలన్నారు, ఈ నేపథ్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లు ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ అక్టోబర్ 28వ తేదిన (మంగళవారం) అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ర్యాలీలను మొంథా తుపాను కారణంగా నవంబర్ 4వ తేదీకి వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.

## ఇంటి భోజనంతో మహిళలకు ఉపాధి
### క్లౌడ్ కిచెన్ పేరుతో పథకం అమలు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళల కోసం సీఆర్డీఏ క్లౌడ్ కిచెన్ పథకంను అమలులోకి తీసుకుని రానున్నట్లు సమాచారం. ఇంటి నుంచే వంట చేసి ఆదాయం పొందే గొప్ప అవకాశం మహిళలకు కల్పించే దిశలో ఈ పథకం ఉంటుందంటూ కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. నిపుణులతో 35 మందికి 26 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందంటున్నారు. వారు వంటల్లో నిపుణతను సాధించే దిశలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,తద్వారా కేవలం రూ.99కే రుచికరమైన, నాణ్యమైన ఇంటి భోజనం లభిస్తుందంటున్నారు.

**నిపుణులతో ప్రత్యేక శిక్షణ:** ఈపథకం కింద, రాజధానిలోని ప్రతి గ్రామంనుంచి సుమారు 35 మంది మహిళలను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణఇస్తున్నారు.ఒక్కోబ్యాచ్‌కు 26రోజుల పాటు వంటల తయారీలో మెళకువలు నేర్పిస్తారు.

## పాఠశాలల్లో కౌమార బాలికల కోసం ప్యూర్ ఫేమ్ అమలు

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా కెజీబీవీలతో సహా సుమారు 8వేల మాధ్యమిక పాఠశాల్లో 'ప్యూర్ ఫేమ్' కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్(ప్యూర్) సంస్థతో,సమగ్ర శిక్షణా అధికారులు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. విజయవాడలోని సమగ్రశిక్ష కార్యాలయంలో జరిగిన ఈ ఒప్పంద పత్రాలపై సమగ్రశిక్ష డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, ప్యూర్ సంస్థ వ్యవస్థాపకులు శైల తల్లూరి సంతకాలు చేశారు. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు రుతుస్రావ పరిశుభ్రత నిర్వహణ, ఆరోగ్యం, శ్రేయస్సు, వ్యక్తిగత భద్రతపై నిర్మాణాత్మక వర్క్‌షాప్‌లు, అవగాహన సదస్సులు అందించనున్నారని డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. సమగ్రశిక్ష ఫ్రేమ్‌వర్క్ కింద సంపూర్ణ విద్య, లింగ సమానత్వం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. కౌమార దశ బాలికలకు ఆరోగ్య విద్య ద్వారా వారిని మరింత శక్తిమంతం చేయడానికి ప్యూర్ సంస్థ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఒక కీలకమైన అడుగు అని వెల్లడించారు.ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్‌డిజి), ప్రభుత్వ నిబద్ధతకు ఈ కార్యక్రమం మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం విభాగం డైరెక్టర్ ఆర్‌ఎస్ గంగాభవానీ, ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ సి శ్రీలత, అసిస్టెంట్ ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పి వనజ తదితరులు పాల్గొన్నారు. 'ప్యూర్ ఫేమ్' కార్యక్రమం ద్వారా దాదాపు 8 లక్షల మంది కౌమార బాలికలు లబ్ధి పొంద నున్నట్లు సమగ్ర శిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావు తెలిపారు. 6 నుంచి 10వతరగతి వరకు చదువుతున్న బాల బాలికలకు రుతుస్రావ పరిశుభ్రత నిర్వహణ, ఆరోగ్యం, శ్రేయస్సు,వ్యక్తిగత భద్ర తపై నిర్మాణాత్మక వర్క్‌షాపులు, అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు.

# తిరుపతి జిల్లాలో 13 ప్రైవేట్ బస్సులు స్వాధీనం

### 27 బస్సులపై కేసులు

**తిరుపతి,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలు చేర్చేలా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సామర్థ్యం, అగ్నిప్రమాదాల బారినుండి కాపాడేపరికరాలు , ఎఫ్‌సి వంటివాటిపై తిరుపతి జిల్లా రవాణాశాఖ, పోలీసు అధికారులు ఆదివారం ఉదయం దాడులు చేశారు. ఉదయం 5గంటలనుండి 10గంటల వరకు తిరుపతి జిల్లావ్యాప్తంగా చేపట్టిన ఈ దాడుల్లో నిబంధనలు పాటించని,కనీస భద్రత చర్యలు తీసుకోని13 ప్రైవేట్ బస్సులను స్వాధీనంచేసుకున్నారు. నిబంధనలు, ఇతరత్రా రవాణాశాఖ నిబంధనలు లేని 27 బస్సులపై కేసులు నమోదు చేసినట్లు తిరుపతి జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. బస్సులకు సంబంధించిన ప్రధాన




ధృవపత్రాలపైమాత్రమేగాకుండా వాహనంలో ప్రయాణీకుల భద్రత, వారి సురక్షితానికి సాంకేతికఅంశాలపై దృష్టి సారించామన్నారు. 2019 ఏప్రిల్ తరువాత రిజిస్ట్రేషన్ అయిన బస్సులకు ఎప్‌డిఎఎస్ ఉండాలని, 2023 తరువాత రిజిష్టర్ అయిన బస్సులకు ఎప్‌డిఎస్ఎస్ ఉండాలన్నారు. యజమానులు ఈ విషయాన్ని గమనించి బస్సులను మంచి సామర్థ్యంతో, అన్ని రకాలుగా సురక్షిత ప్రయాణంగా నడపాలని ఆయన ఆదేశించారు. ఈ తనిఖీల్లో తిరుపతి అదనపు ఎస్పీ రవిమనోహరచారి, డిఎస్పీ భక్తవత్సలం, ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణమ ఆచారి,ఎంవిఐలు శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, ఆంజనేయ వర్మ పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,అక్టోబరు 26.ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.రాష్ట్రంలో తుఫాను హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఆస్పత్రిలో వైద్యసిబ్బంది విధుల నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల ఆవాశితుల ఆశ్రిత సహా యక శిబిరాల్లో పూర్తి స్థాయిలో ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.తుపాను నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సన్నద్ధతపై వరుసగా రెండవ రోజు మంత్రి సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గత



అనుభవాల దృష్ట్యా గ్రామ,మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని మంత్రి సూచించారు. తుఫాన్ అనంతరం అంటువ్యాధులు ప్రబలకుండా అత్యవసర స్పందన బృందాలతో పర్యవేక్షించాలని, అత్యవసర సేవలు,మందులు ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరిస్థితులు కుదుటపడేవరకు వైద్యులు,పారామెడికల్ సిబ్బంది తాము పనిచేసే ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటలూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. కార్యదర్శి సౌరభ్ గౌర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకునేలా జిల్లా,రాష్ట్ర స్థాయిల్లో ఎపిడమిక్ సెల్‌లు ఏర్పాటు చేసామని,మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు. లంక గ్రామాలు,పల్లపు ప్రాంతాల్లోని గర్భిణుల్ని ముందే ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని, అత్యవసర పరిస్థితుల్లో 108,ఫీడర్ అంబులెన్స్‌ల రాకపోకలకు మ్యాపింగ్ చేయాలని చెప్పారు. జనరేటర్లు సిద్ధంగా ఉండాలని ఆస్పత్రుల సూపరిం టెండెంట్లు వైద్యాధికారులను ఆదేశించారు.

## టార్పాలిన్లు రైతులు వాడుకోవచ్చు: మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం సేకరణ కేంద్రాల్లో 50 వేల టార్పాలిన్లు,తాళ్ళు,ఇసుక సంచులు,ప్లాస్టిక్ షీట్లు అందుబాటులో ఉన్నాయని...రైతులు వాటిని ఉపయోగించుకోవచ్చని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. తుఫాను షెల్టర్లు,అవసరమైన చోట్ల ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాల్లో సరిపడా ఆహార నిల్వలు సిద్ధం చేసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. 'మొంథా' తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముందస్తు సన్నాహక చర్యలపై ఆయన వివిధ విభాగాలతో సమీక్షించారు. 'జిల్లాల సంయుక్త కలెక్టర్లు, రైతులకు ఇబ్బంది



లేకుండా చూడాలి,ఇప్పటికే 1500 రైస్ మిల్లుల్ని రైతు సేవా కేంద్రాలకు అనుసంధానించాం. తడిసిన ధాన్యం ఆరబెట్టేందుకు తగిన చోటును అందుబాటులోకి తేవాలి. అధిక తేమ పేరుతో రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దని మిల్లర్లను కోరాం. వారికి అవగాహన కల్పించేలా సంయుక్త కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలి'అని సూచించారు. 'కోస్తాలోని అన్ని రేషన్ దుకాణాలకూ 26 లోగా నిత్యావసరాల సరఫరా పూర్తవుతుంది. సత్వర రవాణాకు వీలుగా జీపీఎస్ ట్రాకింగ్ నుంచి మినహాయింపు ఇచ్చాం.ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలతో చర్చించి ఎల్పీజీ,పెట్రోల్,డీజిల్ నిల్వలను అవసరం మేరకు సిద్ధం చేశాం. టెలికం టవర్లు,ఆస్పత్రులు, కంట్రోల్‌రూంలు, తుఫానుషెల్టర్లను ఆందుబాటులో ఉంచుతున్నాం' అని మనోహర్ తెలిపారు. రైతులకు పౌర సరఫరాల శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.

## బిసి హాస్టళ్ల వార్డెన్లు, ఎంజెపి స్కూళ్ల ప్రిన్సిపాళ్లు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సవిత

**విజయవాడ.అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ ను దృష్టిలో పెట్టుకుని బీసీ హాస్టళ్ల వార్డెన్లు, ఎంజేపీ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. మొంథా తుఫాన్ మంగళవారం అర్ధరాత్రి తీరం దాటనున్న నేపథ్యంలో వార్డెన్లు, ప్రిన్సిపాళ్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, ప్రిన్సిపాళ్లు 24 గంటలూ హాస్టళ్లలో ఉండాలని, విద్యార్థులతో కలిసి రాత్రి నిద్ర చేయాలని ఆదేశిం చారు. మారిన వాతావరణం నేపథ్యంలో విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలని స్పష్టంచేశారు.



బయట ఆహారాలను హాస్టళ్లలోకి అనుమతించొద్దన్నారు. తుఫాన్ నేపథ్యంలో విద్యుత్ కోతలు ఉండే అవకాశముందని, ఇన్వర్టర్లను పొదుపుగా వాడుకోవాలని తెలిపారు. టార్చి లైట్లు, క్యాండిల్స్, అగ్గిపెట్టెలను పెద్ద మొత్తంలో ముందు జాగ్రత్తగా సమకూర్చుకోవాల న్నారు. ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ల ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే సమీపంలో ఉన్న పీహెచ్సీ వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు. హాస్టళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు బ్లీచింగ్ చేయాలని స్పష్టంచేశారు. జిల్లా స్థాయిలో డీబీసీడబ్ల్యూవోలు, రాష్ట్ర స్థాయిలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లిఖార్జున, ఎంజేపీ స్కూల్ కార్యదర్శి మాధవీలత హాస్టళ్లను, ఎంజేపీ స్కూళ్లను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సవిత ఆదేశించారు.

## ఏజెన్సీ ఆశ్రమ పాఠశాలల్లో వరుస మరణాలు తీవ్ర ఆందోళనకరం

### ఇది మన్యంలో జరుగుతున్న మరణ మృదంగమే
### మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు రూ.50లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలి: పిసిసి అధ్యక్షురాలు షర్మిల

**విజయవాడ,అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆదివాసీ ఆవాశాల్లో(ఎజెన్సీ)ని ఆశ్రమ పాఠశాలల్లో బిడ్డల వరుస మరణాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు.ఈ పాఠశాలల్లో 25 మందికిపై విద్యార్థులు మృతి చెందితే ప్రభుత్వ మీన మీసాలు లెక్కిస్తుందన్నారు.ఈ



మేరకు పీసీసీ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.కురుపాం ఘటన తర్వాతైనా ప్రభుత్వం నిద్రమత్తు వీడకపోవడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. మన్యం జిల్లా హడ్డుబంగి పాఠశాల విద్యార్థిని మృతి కూటమి ప్రభుత్వం చేసిన వరుస హత్యనేన్నారు. .గురుకులాల్లో పిల్లల జీవితాలను గాల్లో దీపాలుగా మార్చారు. ఏజెన్సీ ఆశ్రమాల్లో గిరిజన విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నా పట్టించుకొనే దిక్కులేదు. చంద్రబాబు 16 నెలల పాలనలో 21 మంది బిడ్డలు చనిపోయారంటే ప్రభుత్వం వైఫల్యం కాదా అని ప్రశ్నించారు.వారి మృతదేహాలపై పాలన సాగుతున్నట్లు లెక్క అన్నారుజ.వరుస మరణాలు కూటమి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.గిరిజన సంక్షేమంపై కూటమి ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందన్నారు. వసతి గృహాల్లో గిరిశిఖర బిడ్డలకు ఏది పెట్టినా అడగరని ప్రభుత్వానికి అలుసు అన్నారు. ఒక్క రూంలో 100 మందిని కుక్కినా నోరు మెదపరని ధీమాతో ఉన్నారన్నారు. ఇప్పటిదాకా 21 మంది బిడ్డలను పొట్టన పెట్టుకున్నందుకు ఆ కుటుంబాలకు రూ.50 లక్షలచొప్పున పరిహారం అందించాలన్నారు. సంక్షేమ బడుల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెట్టండన్నారు. మీ నిర్లక్ష్యంతో బిడ్డలను చంపి ఆ పాపాన్ని మూటకట్టుకోకండని హితవు చెప్పారు.

## తుఫాన్ ముందస్తు జాగ్రత్తలపై కలెక్టర్ సమీక్ష

**గన్నవరం(కృష్ణా), అక్టోబరు 26, ప్రభాతవార్త :** తీవ్రతుఫాన్ 'మొంథా' ముందస్తు జాగ్రత్తలపై కృష్ణాజిల్లా కలెక్టర్ డికె.బాలాజీ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు. ఆదివారం కలెక్టరేట్‌నుండి టెలికాన్ఫరెన్స్ ద్వారా డివిజనల్, మండలస్థాయి అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తుఫాన్‌కి వరదలకు తేడా ఉందని, వరదలు కేవలం కొన్ని ప్రాంతాలకు పరిమితం అవుతాయని, కాని తుఫాన్ వల్ల జిల్లా మొత్తం ఎఫెక్ట్ అవుతుందన్నారు. ప్రస్తుతం మెంతా తుఫాన్‌ను తీవ్ర తుఫాన్‌గా వాతావరణశాఖ అధికారులు ప్రకటించారని, దీని ప్రభావం జిల్లాపై ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. తుఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 100కిలోమీటర్లకు పైగా వేగంతో ప్రచండగాలులు వీచే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు. ఈనెల 27 వతేదీ నుండి 29వరకు అతిభారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పల్లపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పునరావాసశిబిరాలు ఏర్పాటు చేసి తుఫాన్ బాధితులకు ఆహారం, తాగునీరు అందించాలని ఆదేశించారు. పునరావాస శిబిరాలలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఫ్యాన్లు తగినన్ని మురుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, దోమలు



చల్లపల్లిలో సెల్ టవర్లను పరిశీలిస్తున్న కలెక్టర్ బాలాజీ

నివారణకు మస్కిటో కాయిల్స్ సిద్ధంచేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, జనరేటర్‌లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పునరావాసశిబిరాల వద్ద ఆరోగ్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్‌కి ఇబ్బందులు లేకుండా సెల్‌ఫోన్‌లు నిరతంరాయంగా పనిచేసేలా సెల్యూలార్ సంస్థల ప్రతినిధులకు పలు సూచనలిచ్చారు. పెట్రోల్‌బంకుల్లో ఆయిల్ నిల్వలు ఉండేలా తగు జగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలకు కాజ్‌వేలు పొంగి పొర్లే అవకాశం ఉందని, ఇటువంటి కాజ్‌వేల వద్ద రాకపోకలను నిలిపివేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా క్షేత్రస్థాయిలో చల్లపల్లిలో సెల్‌టవర్‌లతోపాటు, జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ముందు జాగ్రత్త ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు.

## 'మొంథా'ను ఎదుర్కొనేందుకు సిద్ధం

### 144 రిలీఫ్ కేంద్రాలు: కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడుతున్న మొంథా తుఫాను నేపథ్యంలో దానిని ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయి ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదివారం ఒక ప్రకటనలో వివరించారు. జిల్లాలో 9 తీర మండలాలు ఉండగా, వీటిలో 42 సెన్సి టివ్ గ్రామాలు, 166 హాబిటేషన్లు గుర్తించామన్నారు. తుఫాన్ ప్రభావం సమయంలో ప్రజలకు సురక్షిత ఆశ్రయం కల్పించేందుకు 144 రిలీఫ్ సెంటర్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. అక్టోబర్ 25న తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఈ కేంద్రాలను పరిశీలించారని, అన్ని సెంటర్లు అక్టోబర్ 26 రాత్రి (ఆదివారం) 8 గంటలలోగా పూర్తిగా కార్యాచరణలోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.అవసరమైతే ఈ రిలీఫ్ కేంద్రాలను ఉపయోగించుకుంటామని తెలిపారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో 27 ప్రదేశాలు, రైల్వే మార్గాల్లో 16 ప్రదేశాలు వరదలకు లోనయ్యే అవకాశం ఉందని గుర్తించినట్లు చెప్పారు. 377 చౌక దుకాణాలతో రిలీఫ్ సెంటర్లను అనుసంధానించి, అవసరమైన పిడిఎస్ బియ్యం సరఫరా దాదాపు పూర్తయిందని తెలిపారు. తుఫాన్ సమయంలో గర్భిణులు, పాలిచ్చే



తల్లులు, వృద్ధులు సురక్షితంగా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని కలెక్టర్ చెప్పారు. వచ్చే వారం రోజుల్లో ప్రసవ తేదీ ఉన్న 312 మంది గర్భిణులను గుర్తించామని, అందులో 45 మంది అధిక ప్రమాద గర్భధారణ గలవారికి రవాణా సౌకర్యంతో ఆసుపత్రికి అనుసంధానం పూర్తి చేసినట్లు తెలిపారు. తాగునీటి సరఫరాకై 800 ఆర్వో ప్లాంట్లు సిద్ధంగా ఉన్నాయని, అలాగ్ 40వేల నీటి క్యాన్లు సేకరించి అందుబాటులో ఉంచామ న్నారు సోమశిల, కండలేరు ప్రాజె క్టులలో నీటి ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోలను రియల్ టైమ్‌లో మానిటర్ చేస్తున్నామని తెలిపారు. బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్ టెల్, సంస్థలతో సమావేశం నిర్వహించి, 2100 మొబైల్ టవ ర్స్‌కు పవర్ బ్యాకప్ ఏర్పాటు చేశామని చెప్పా రు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. నెల్లూరులో ఒక ఎన్‌డిఆర్‌ఎఫ్ (ఎస్‌డిఆర్‌ఎఫ్) బృందం, కావలిలో ఒక ఎస్‌డిఆర్‌ఎఫ్ (ఎస్‌డిఆర్‌ఎఫ్) బృందాన్ని సిద్ధంగా ఉంచామన్నారు.

# తిరుమల సమాచారం





## జలాశయాలకు గంగాహారతి

### నిండుకుండలా నీరుచేరడం శుభపరిణామం:టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు

**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో జలాశయాలకు నీరు రావడం ,నిండుకుండల్లా తలపించడం శుభపరిణామమని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. డ్యామ్‌లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ,నీటి అవసరాలను సక్రమంగా నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ విభాగాన్ని ఆయన అభినందించారు. ఇటీవల కురిసిన వరదలతో తిరుమలలోని ఐదు జలాశయాలకు భారీగా నీరుచేయడం, గోగర్భమ్ డ్యామ్, ఆకాశగంగ, పాపవినాశనంలు పూర్తిగా నిండిపోయాయి. ఆదివారం ఉదయం పాపవినాశనమ్ జలాశయంలో గంగమ్మతల్లికి గంగాహారతి ఇచ్చారు. పసుపు,కుంకుమ, పూలు, పండ్లు నివేదించి పూజలుచేశారు. అనంతరం గంగమ్మ తల్లికి నమస్కరించుకుని భక్తుల తాగునీటి అవసరాలకు ఎప్పుడూ ధోకాలేకుండా చూడాలని వేడుకున్నారు. కుమారధార, పసుపుధార తీర్థాలు కొంతమేర నిండాల్సి ఉందని తెలిపారు. భక్తులకు అవసరాల కోసం తిరుమలకు 50లక్షల గ్యాలన్లు నీరు కావాలని, కల్యాణిడ్యామ్ నుండి 25లక్షల గ్యాలన్లు వస్తుందన్నారు. జలాశయాలన్నీ నిండటంతో 250 రోజులు నీటిఅవసరాలకు సరిపడే నీటీనిల్వలు తిరుమలలో ఉన్నాయన్నారు. గంగమ్మతల్లి చల్లని దీవెనలతో గంగాహారతి ఇవ్వడం జరిగిందన్నారు. గడచిన 11నెలల్లో టిటిడి ట్రస్ట్‌లకు 918కోట్లు రూపాయలు విరాళాలు వచ్చాయని ఛైర్మన్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ సత్యనారాయణ, ఇఇలు సుబ్రమ ణ్యం, శ్రీనివాసరావు, సుధాకర్,శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఒ ఎం.లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒ అల్లం సురేంద్ర,ఉద్యోగులు పాల్గొన్నారు.

## లోకక్షేమం కోసం కార్తికమాస హోమాలు

**తిరుమల,అక్టోబరు26ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని ప్రముఖ శైవాలయం తిరుపతి కపిలేశ్వర ఆలయంలో కార్తీకమాస పూజల్లో భాగంగా చేపట్టిన సుబ్రమణ్యేశ్వరస్వామి హోమం ఆదివారం ఉదయం పూర్తయింది. సోమవారం దక్షిణామూర్తిహోమం జరగనుంది. ఆదివారం ఉదయం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా యాగశాలలో పూజ, హోమం, లఘు పూర్ణాహుతి,నివేదన,హారతి చేపట్టారు. సాయంత్రం హోమం, సహస్రనామార్చన, విశేషదీపారాధన జరిపించారు. అనంతరం వల్లీదేవసేన



సమేత సుబ్రమణ్యస్వామి ఆలయ పురవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ హోమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమలలో కేంద్రబోర్డు పన్నుల డైరెక్టర్ రవి అగర్వాల్



**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** సెంట్రల్ బోర్డ్‌ఆఫ్‌డైరెక్టర్ ట్యాక్సెస్(సిబిడిటి) ఛైర్మన్ రవిఅగర్వాల్ ఆదివారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు పలువురు సినీప్రముఖులు తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో సినీనటుడు సుధీర్‌బాబు దంపతులు, బలగం డైరెక్టర్ వేణు, సురేఖవాణి కుటుంబంతో కలసి స్వామివారిని దర్శించుకున్నారు.వేదపండి తులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి తిరుమలదేవి



**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తిరుమలదేవి కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ శుభాలు కలగాలి

**తిరుమల,అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు మంచిరోజులు కలగాలని, సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం ఉదయం మరోసారి తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కుప్పంలో రూ. 2203 కోట్లతో కొత్త పరిశ్రమలు

### రేపు సిఎం చంద్రబాబునాయుడుచే వర్చువల్‌గా శంకుస్థాపన



**కుప్పం, అక్టోబరు 26 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పాన్ని దేశంలోనే ఓ ఆదర్శ నియోజకవర్గంగా మార్చుతానని ప్రకటించి ఆ దిశగా ముందడుగు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో సిఎం చంద్రబాబు నాయుడు మంగళవారం కుప్పంలో మరోకొత్త చరిత్రకు శ్రీకారం చుట్టనున్నారు. కుప్పం ప్రాంత అభివృద్ధిలో ఈ చరిత్ర మరోమైలు రాయిగా నిలిచిపోనుంది. ఏకంగా రూ2203కోట్ల రూపాయల పెట్టుబ డులతో ముందుకు వచ్చిన ఏడు పరిశ్రమల నిర్మాణాలకు సిఎం చంద్రబాబునాయుడు వర్చువల్ విధానంలో శ కుస్థాపన చేయను న్నారు. దీ ంతో కుప్పం ప్రాంతంలో భారీ పరిశ్ర మలు రావడంతో పాటు 22వేలమందికి ఈ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు లభిం చనున్నాయి.

**కుప్పానికి వచ్చిన భారీ పరిశ్రమలు :** ఆదిత్య బిర్లా గ్రూప్ రూ586కోట్ల పెట్టుబడులతో ఐ-ఫోన్ విడిభాగం తయారీకి ముందుకు వచ్చింది.ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ 525 కోట్లతో పరిశ్రమ నిర్మించనుంది. అలాగే ఎస్‌విఎఫ్ సోయా సంస్థ 372.8కోట్లు పెట్టుబడులు పెడుతోంది. మదర్ డెయిరీ సంస్థ 260 కోట్ల పెట్టుబడులతో పరిశ్రమ ప్రారంభించనుంది. శ్రీజ మిల్క్ డైరీ ప్రొడక్ట్ కంపెనీ 233 కోట్లతో పరిశ్రమ ఏర్పాటుచేస్తోంది. ఇక తమిళనాడు కోయంబత్తూరుకు చెందిన ఇ -రాయిస్ సంస్థ కుప్పంలో ఎలక్ట్రిక్ ఇ -ఆటోలు,టువీలర్ల మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుచేస్తోంది. ఈ సంస్థ 200కోట్లు పెట్టుబడి పెడుతోంది. అలాగే అలీప్ సంస్థ 26.7కోట్లతో మహిళా శక్తి భవన్ నిర్మించనుంది. ఈ సంస్థలన్నీ 2027 మార్చి నాటికి తమ ఉత్పత్తులు మొదలుపెట్టేలా యాక్షన్ ప్లాన్ రూపొందించారు.

వార్త

మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.

-పాస్కల్

# పిచ్చుకపై బ్రహ్మాస్త్రం !

ఇంత క్రితమే ఎనిమిది యుద్ధాల్ని ఆపినట్లు ప్రకటించుకున్న ట్రంప్ మహాశయుడుతాజాగా తానే మరో యుద్ధానికి సకలసన్నాహాలు చేస్తున్నారు. ఒక అగ్రదేశం ఓ చిన్న దేశం మీద చేసే సమరాన్ని యుద్ధకాంక్ష అంటారో, ప్రతీకార జ్వాల అనాలో, లేదా వెనిజులాను మందలించడానికే అనుకోవాలో ఈ యుద్ధ పర్యవసానం చెబుతుంది. వెనిజులాలో మాదక ద్రవ్యాల దందా జరుగుతున్నందునే ఆదేశానికి గట్టిగా బుద్ధి చెప్పాలనుకున్నట్లు ట్రంప్ కొద్ది రోజుల క్రితమే బహిరంగంగానే హెచ్చరించారు. ఆయన మెదడులో ఇలాంటి ఆలోచన వచ్చిందంటే అదితక్షణమే అమలు చేయాలనుకుంటారు. ఇప్పుడదే జరిగింది. ప్రపంచంలో ఏ దేశాన్నైనా సుంకాల విధింపు హెచ్చరికలతో గడగడలాడించే ట్రంప్ దేనికీ వెనుకాడడం లేదు. అవతలిది మిత్ర దేశమా? శత్రు దేశమా అని ఆలోచించే పనిలేదు. అమాంతం విరుచుకుపడడమే. అనుకున్నదే తడవుగా ఆయన కరేబియన్ సముద్రంలోకి విమాన వాహన నౌకను పంపారు. అమెరికా తమ దేశంపై యుద్ధాన్ని ప్రకటించి ఆందోళన సృష్టిస్తోందని వెనిజులా అధ్యక్షుడు నికోలస్ నెత్తీనోరు మొత్తుకుంటున్నాడు. అయినా ఆ దేశంలో ఉన్న మాదక ద్రవ్య స్మగ్లర్లను మట్టుబెట్టకుండా వెనుకడుగు వేయబోమని పెంటగాన్ నుంచి హెచ్చరిక వెళ్లింది. ఇప్పుడా రెండు దేశాలమధ్య తీవ్రస్థాయి ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఈ విషయమై మదురో టెలివిజన్‌లో ప్రసంగిస్తూ అగ్రరాజ్యాం సృష్టించే యుద్ధాన్ని తాను నివారించగలనని బీరాలు పలికాడు. తమ దేశంలో నిజంగానే మాదకద్రవ్య స్మగ్లర్లు ఉంటే వారిని నిర్మూలించేందుకు ప్రయత్నించాలే తప్ప అమెరికాతో తలపడడం దుస్సాహసమే అవుతుంది. దీనికితోడు తాను వెనిజులాపై యుద్ధ ప్రకటన చేయడానికి అమెరికన్ కాంగ్రెస్ అనుమతి అవసరం లేదంటూ ట్రంప్ స్వయంగా చేసిన ప్రకటనను బట్టి అమెరికాను ఎట్టి పరిస్థితుల్లోనూ వెనిజులాపై సమరం తప్పదని అర్థమైపోయింది. ఈ పరిస్థితిలో మరో యుద్ధమో, శాంతిఒప్పందమో ఈ ప్రపంచం ఎదురుచూడనున్నది. లాటిన్ అమెరికాలో 'నార్కో టెర్రరిస్టులపై పోరు పేరుతో ఈ యేడాది మొదట్లోనే ఈ సైనిక ఆపరేషన్‌ను ప్రారంభించారు. అప్పట్నించి వెనిజులాను లక్ష్యంచేసుకుని కరేబియన్ ప్రాంతంలో ఒకవిమాన వాహన నౌక, ఎనిమిది యుద్ధనౌకలు, పలు ఎఫ్ 35 స్టెల్ ఫైటర్ జెట్‌లను మొహరించారు. తాజాగా వెనిజులా తీరానికి సమీపంలో ఉన్న ట్రైనిడాడ్, టొబాగోతో కలిసి అమెరికా విస్తృత నౌకాదళ విన్యాసాలు నిర్వహిస్తోంది. అంతేకాదు చిన్న పామునైనా పెద్దకర్రతో ఎదుర్కోవాలన్న ధోరణిలో అమెరికా ఈ ఆదివారంనుంచి 30వ తేదీ వరకు యుఎస్ఎస్ గ్రేవ్లీ ఆన్ గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్ పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో నిలిపి ఉంచి అమెరికా మెరైన్ల చేత ఆప్రాంత దళాలకు శిక్షణనివ్వనుంది. సైనిక బలగాల రీత్యా వెనిజులా అంత బలమైనది కాదు. ఆ దేశమే సామాజిక ఆర్థిక పతనం అంచున విలవిల్లాడుతోం ది. అక్కడి నుంచి గత కొన్నేళ్లుగా 7.3 మిలియన్‌లకు పైగా ప్రజలు సామూహిక వలసలు వెళ్లిపోయారు. అదే దేశంలో జీవన ప్రమాణాల పతనం కూడా జరిగిందన్న ఆరోపణలున్నాయి. అధిక ద్రవ్యోల్బణ రేటుతో బలహీనపడింది. వ్యవస్థీకృత నేరాలకు వెనిజులా పెట్టింది పేరు. ఆ దేశాన్ని సరైనదారిలో ఆదేశ పాలకులు నడిపించలేకపోతున్నారన్నది అక్షర సత్యం. ఈ నేపథ్యంలో యు.ఎస్ ఈ దేశం మీదెన్నో ఆంక్షలు పెట్టింది. కానీ అమెరికాతో వెనిజులా కలిసి రాలేదు. మాదకద్రవ్య స్మగ్లర్లను ఏరివేస్తే వెనిజులకు అమెరికా నుంచి అవసరమైన ఆర్థిక భరోసా లభించి ఉండేదికానీ అధ్యక్షుడు మదురో ఆ దిశగా ఆలోచించడంలేదు. వెనిజులా ప్రపంచంలోనే అతిపెద్ద చమురు నిల్వలున్న దేశం. గతంలో అమెరికా కూడా ఈ చమురుపైనే ఆధారపడి ఉండేది. కానీ ఇప్పుడు కాదు హ్యూగో ఛావెజ్ అధ్యక్షునిగా ఉన్నప్పటినుంచే అమెరికాకు వెనిజులాకు పొత్తు పొసగలేదు. వెనిజులా సోషలిస్టు దేశంగా పేరుబడింది. అమెరికా పెట్టుబడిదారీ దేశం. అంతేకాదు మదురో ప్రభుత్వాన్ని అవినీతి, మానవ హక్కుల ఉల్లంఘనలపై అమెరికా విమర్శించడంలో వారి మధ్య దూరం మరింతగా పెరిగింది. అలావారివి కలవని దారులయ్యాయి. దీనికితోడు ఈ మధ్య జరిగిన పరిణామాల్లో వెనిజులా అధ్యక్షుడు తనకు వ్యతిరేకంగా ప్రజల్లోంచి ఉద్యమాన్ని తెచ్చిన విపక్షనేత మరియా కోరినా మచాడోకి నోబెల్ బహుమతి ఇవ్వడం కూడా మదురోకి రుచించలేదు. ఆమెను ఆ దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అవతరించిన ఉద్యమకారిణిగానే భావిస్తారు. దాదాపు ఆమె అజ్ఞాతంలో ఉంది. అయితే 'నోబెల్' కోసం పోటీపడిన డొనాల్డ్‌ట్రంప్ చివరకు తనమద్దతుదారుకే ఆ ప్రైజ్ దక్కిందని సరిపెట్టుకున్నారు. కాగా మదురో మాత్రం వెనిజులా సరిహద్దుల్ని మూసివేసి పొరుగు దేశాలను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. ఇదంతా మరియా కొరినా మచాడోకి 'నోబెల్'ప్రకటించినందుకే నైజీరియాకు అన్నిరకాలసౌహార్ద్ర సంబంధాలను ఆపేశారు. తన పాలనలో పూర్తిస్థాయి అణచివేతకే మదురో పాల్పడ్డారు. పైగా పెంటగాన్‌కి ఎదురు తిరిగిన కారణంగానే యుద్ధ వాతా వరణం నెలకొంది. అమెరికా మీద తలపడగలమన్న అహంకారంతో మదురో ప్రవర్తించడం వెనిజులా దేశానికి ఏమాత్రం మంచిదికాదు. ఇలా రాగద్వేషాల మధ్య తన సొంత దేశ ప్రజల సంరక్షణను సౌభాగ్యాన్ని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నందున అమెరికా కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గే ప్రసక్తిలేదు. మరో యుద్ధాన్ని చూస్తామేమో!

విజయం వల్ల లాభాలు ఆశించేవారు ఆ విజయాన్ని పొందేందుకు తిప్పలు పడక తప్పదు.



డబ్ల్యు. ఎమర్సన్

సంకల్ప బలం ఉన్నవారు అన్నిటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### తెలుగుభాష కోసం కృషి చేయాలి

**తెలుగుభాష** మన సంస్కృతికి, మన అస్తిత్వానికి మూలాధారం. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్"గా ప్రసిద్ధి చెందిన ఈ మధుర భాష ద్రావిడ భాషలలో ప్రాచీనమైనది, సాహిత్య సంపదలో సమృద్ధమైనది. అయితే నేటి వేగవంతమైన కాలంలో తెలుగు భాష తన ప్రాధాన్యతను కోల్పోతూ ఉంది. ఇది కేవలం ఒక భాష క్షీణత మాత్రమే కాదు మనసాంస్కృతికవారసత్వానికి ప్రమాదసూచకం. తెలుగు ప్రాధాన్యత తగ్గడానికి ప్రధాన కారణం విద్యారంగంలో ఆంగ్ల మాధ్యమం ఆధిపత్యం. పిల్లలకు ఆంగ్ల మాధ్యమ విద్యనే విజయానికి మార్గమని భావించడం వల్ల తెలుగు మాధ్యమం వెనుకబడింది. తెలుగు పునరుజ్జీవనానికి ప్రజలు, ప్రభుత్వం, విద్యాసంస్థలు కలిసి కృషి చేయాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### రోడ్డు ప్రమాదాలను నివారించాలి

**తెలుగురాష్ట్రాల** ప్రభుత్వాలు ప్రయాణికుల రక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను నిరంతరము పర్యవేక్షిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వాహనాలపై చర్యలు తీసుకుని ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి. హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళ్తుండగా జరిగిన బస్సుప్రమాదం మన అందరిని కలిచి వేసింది. ప్రభుత్వాలు మరోసారి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపటాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఇంటర్ స్థాయిలో అంతర్గత మార్కుల విధానం

**ఇంటర్మీడియట్** స్థాయిలో అన్ని విషయాలకు అంతర్గత మార్కులు ప్రవేశపెట్టే నిర్ణయం విద్యా వ్యవస్థలోఒక ప్రగతిశీలమైన సంస్కరణగా పరిగణించవచ్చు. ఇప్పటి వరకు విద్యార్థుల ప్రతిభను పూర్తిగా తుది పరీక్షల ఆధారంగా మాత్రమే అంచనా వేసే పద్ధతి ఉండేది. ఫలితంగా విద్యార్థులు మార్కులకోసం చివరి క్షణంలో మెకానికల్‌గా చదివే అలవాటు పెంచుకున్నారు. కొత్తవిధానం ద్వారా ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు, ప్రాజెక్ట్‌లు, అసైన్‌మెంట్‌లు, తరగతిప్రవర్తన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని నిరంతర మూల్యాంకనం చేసే అవకాశం లభిస్తుంది.

-తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### దేశానికి యువ నాయకత్వం అవసరం

**డెబ్బైఐదేళ్లు** నిండిన వెంటనే పదవుల నుంచి తప్పుకోవటం బిజెపి అమలు చేస్తున్న నియమం. ఈ నియమాన్ని పాటించి గతంలో కొంత మంది సీనియర్ మంత్రులు పదవుల నుంచి తప్పుకున్నారు. తప్పుకోవటం ఇష్టం లేనివారిని బలవంతంగా తప్పించారు. ఈ విధంగా డెబ్బైఐదేళ్ల యవసు కారణం చూపి ఎంతో మందిని ఇంటికి పరిమితం చేసారు. ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల విషయంలో ఖచ్చితంగా నిక్కచ్చిగా నియమాన్ని పాటించిన వారు మోడీ విషయం వచ్చేసరికి తమకు అలాంటి నియమం ఏదీ లేదని అంటున్నారు.

- శాస్త్రి, హైదరాబాద్

### ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు

**అమెరికాలోనున్న** 50 రాష్ట్రాలలో అక్కడి ప్రజలు లక్షల సంఖ్యలో వీధులలోకి వచ్చి అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విమర్శిస్తూ తమ నిరసనను తెలియజేయడం బహుశ అమెరికా చరిత్రలో ఇంతకు ముందెప్పుడు జరిగి ఉండదేమొ. దాదాపు ఏడెనిమిది యుద్ధాలను నివారించి శాంతిని నెలకొల్పానని తనకు తానే ప్రశంసలు చేసుకుంటున్న ఆ పెద్దమనిషి తన దేశంలో తనకు వ్యతిరేకంగా జరుగుతున్న అలజడులను నివారించకలేకపోవడం ఆశ్చర్యకరం. ఇజ్రాయెల్ గాజా, ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. రష్యా నుండి భారత్‌కు వచ్చే చమురు దిగుమతులను ఆపేశానన్నాడు. దీనిని భారత్ ధృవీకరించలేదు. ఇదొక అబద్ధం. ఇలా రాసుకుంటూపోతే చాలా ఉన్నాయి.

- డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### ట్రావెల్స్ వేగానికి కళ్లెం వేయాలి

**కర్నూల్** జిల్లాలో జరిగిన బస్సు ప్రమాద ఘటన చాలా బాధాకరమైనది. 19మంది ప్రయాణికులు అన్యాయంగా ప్రాణాలను కోల్పోయారు. దారుణమైన ఈ సంఘటన అందరిని అవేదనకు గురిచేసింది. మన కుటుంబ సభ్యులకు జరిగినంతగా మనసు కృంగిపోతోంది. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సినబాధ్యత ప్రభుత్వంపై, ప్రజలపైన ఉంది. రాత్రి సమయాల్లో తిరిగే బస్సుల స్పీడ్ ఎక్కువగా అడ్డూ అదుపులేకుండా ఉంటోంది. అంతేకాకుండా బస్సులమధ్య పోటీ వేగంవిషయంలో ఉంటుండడంమరింత ఆందోళనకరం. ప్రైవేట్ ట్రావెల్స్పు వేగ నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది.

-డా. తుమ్మలూరు సురేశ్ బాబు, కడప

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భారత్ విదేశాంగ విధానంలో స్పష్టత రావాలి!

***భారత్ తన ప్రాభవాన్ని నిలుపుకోటానికి నైతికంగా విధానపరంగా ముందుండటానికి గల పరిస్థితులు అర్థమయ్యేలా స్పష్టం చేసినప్పుడే భారత విదేశాంగ విధానానికి ఒక అర్థమూ, ప్రయోజనమూ ఉంటుంది. రష్యా చమురు దిగుమతులను కప్పిపెట్టలేం. అదే విధంగా అంతర్జాతీయ విధానాలలో అవలంబిస్తున్న వైఖరిని దాచుకోలేం. ప్రతి సమస్యలనూ హేతుబద్ధతతో విడదీసి తగ్గ రీతిలో భారత్ స్పందన ఉంటుందని తేటతెల్లం చేయాలి. స్పష్టపర్చాలి. అప్పుడే భారత్ పోరాటం ఉగ్రవాదుల మీద, తాలిబన్లను నైతిక విలువలకు కట్టుబడి ఉండే విధంగా మనప్రోత్సాహం మన పాత స్నేహ దేశం రష్యాను వదులుకోలేం అని, చైనా దగ్గరి తనాన్ని సమయానుకూలంగా గుర్తించగలమని అంతర్జాతీయ వ్యవహారాల్లో మన శైలి మనకే సొంతమని గ్లోబల్ వ్యవస్థ గుర్తిస్తుంది. అగ్రరాజ్యాల సరసన నిలబెడ్తుంది.***



రావులపాటి సీతారాంరావు

ప్రసిడెంట్ ట్రంప్ వేస్తున్న రాజకీయ పిల్లి మొగ్గలను బాహాటంగా ప్రపంచ నాయకులు ఎత్తి చూపాలని చాలా మంది పేరు గాంచిన జర్నలిస్టులు, ఎనలిస్టులు భావిస్తున్నారు. సహజంగానే వారు సెన్సేనల్ విషయాలను ఎత్తిచూపుతారు. అయితే ఒక ప్రపంచ నాయకుడు చరిత్రలో ఇంత వరకూ ముఖ్యమైన రాజకీయ, దౌత్య ప్రకటనలను మార్చి మార్చి చెప్పలేదనేదే వారు సంఘటితంగా చెబుతున్న మాట. భారత్‌కు సంబంధించినంత వరకు విదేశాంగ విధానం, చమురు దిగుమతల విషయంలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా భారత్ ఇక రష్యా నుండి చమురు దిగుమతులు చేసుకోదని ప్రకటించిన విషయం నమ్మాల్నో, వద్దో అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం నిర్దిష్టంగా అవునని, కాదని ఏదీ అనకపోవడంతో సందిగ్ధత నెలకొన్నది. పైగా ట్రంప్ మొహమాటం లేకుండా ప్రధాని మోడీ 'రష్యా నుంచి మేము ఆయిల్ కొనమనిహామీ ఇచ్చారని' చెప్పినా స్పష్టమైన ఖండనలేదు. ట్రంప్ అంతటితో ఊరుకోకుండా ఇక చైనా కూడా రష్యా నుంచి కొనకుండా ఒప్పుకొనే కార్యక్రమం చేయాలని అని అది కూడా తన భుజాలపై వేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ తనే ఆపు చేసానని, కాల్పుల విరమణ తన ప్రభుత్వం గంటల తరబడి అర్ధరాత్రి చర్చలు చేయటం వల్లనే అని కూడాఅన్నారు. ఈ విషయాన్ని మాత్రం మన విదేశాంగ శాఖ దాదాపు ఖండించినంత పని చేసి ప్రపంచానికి ట్రంప్ వాస్తవాలు చెప్పటం లేదన్న సంకేతం ఇవ్వగలిగింది. అయితే రష్యా దగ్గర భారత చమురు కొనటం కానీ కొనకపోవటం కానీ స్పష్టపర్చకపోవడం వల్ల అనేక సందేహాలకు దారితీస్తున్నది. ఆపరేషన్ సిందూర్ తర్వాత 'సీడ్‌ఫైర్' విషయంలో కానీ రష్యా నుంచి చమురు దిగుమతి విషయంలో కానీ ట్రంప్ చేసిన ప్రకటనలను నిర్ద్వంద్వంగా త్రోసి పుచ్చకపోవడంతో భారత్ ఇరుకున పడ్డట్లు అయింది. భారత్ విదేశాంగ విధానం సున్నిత దశలో ఉంది. ట్రేడ్ అగ్రిమెంట్ల విషయంలో అమెరికాతో ఒప్పందం కుదురుతుందన్న ఆశలో అమెరికాను బాహాటంగా ఖండించలేని పరిస్థితి. ఆసియా ఖండంలో చైనాతో సంబంధాలు మెరుగుపడుతున్న దశలో అమెరికాకు దగ్గరగా ఉన్నట్లు ఇచ్చే ఏ సంకేతం ప్రస్తుత పరిస్థితులలో మేలు చేకూర్చదు. భారత ద్వైదీ్వ భావంలో ఉన్నట్లు ప్రపంచ దేశాల్లో అనుమానం బలపడకముందే దౌత్యపరంగా భారత్‌ను సరిగ్గా అర్థం చేసుకొనే పరిస్థితిని, దానికి తగ్గట్లు బలమైన చర్యలు తీసుకోక తప్పదు. ఇటువంటి పరిస్థితులలోనే విదేశాంగ నిపుణులు సమయోచితమైన సలహాలతో భారత్‌కు నష్టంకలగకుండా గట్టెక్కించాలి. ఆసియాలో బాలెన్స్ ఆఫ్ పవర్‌ను కాదనలేని పరిస్థితిలో భారత్ ఉందని ప్రపంచ దేశాలకు స్పష్టపర్చక తప్పదు. ప్రతి దేశమూ ఇలాంటి పరిస్థితులు ఎప్పుడో ఒకప్పుడు ఎదుర్కొన్న చరిత్ర ఉంది. ఎప్పటికేది అవసరమో అప్పుడు ఆ అవసరానికి అనుగుణంగా ఏ దేశమైనా స్వప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ప్రవర్తించక తప్పదు. అది దేశానికి సంబంధించిన ధర్మం కూడా. భారత్ సున్నిత పరిస్థితిని అర్థం చేసుకొనేట్లు



విదేశాంగ శాఖ చర్యలు చేపట్టే మిత్ర దేశాలు భారత్ విధానాలను కాదనవు. అమెరికా, చైనాల విషయంలో భారత్ విధానాలకు అనుగుణంగా మిత్ర దేశాలను న్యూట్రలైజ్ చేయక తప్పదు. డొనాల్డ్ ట్రంప్ ఎంత కాదన్నా, తన దేశ ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నంలో ఇతర దేశాలకు తిక్క వ్యవహారం అనిపించినా, షాకింగ్ నిర్ణయాలతో దేశంలోని కొందరి గాఢాభిమానాన్ని పొందగల్గుతున్నారు. ఎవరైనా వారి దేశం బాగోగుల కోసం పాటుపడుతున్నప్పుడు ఆ నాయకుడిలోని ఇతర లోపాలను పెద్దగా తప్పుపట్టరు. అలజడులతో, ఘర్షణలతో సతమతమవుతున్న ఇజ్రాయెల్ పాలస్తీన్‌ల మధ్య గాజా ప్రాంతం నిప్పులకొలిమిగా మారింది. చర్చల పేరుతో ట్రంప్ ఆ కుంపటిని ఆర్పే ప్రయత్నం చేస్తున్న వైఖరికి, యు.యస్‌లో రిపబ్లిక్, డెమోక్రటిక్ సభ్యులతోసహా విమర్శించడానికి వెనుకాడక తప్పని పరిస్థితిని కలిగించడం ఇతర దేశాలు కూడా ఆసక్తిగా తిలకిస్తున్నాయి. భారత్ విదేశాంగ శాఖ ఇలాంటి ట్రంప్ తెగింపు చర్యలకు జవాబుగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవటం కష్టమే. భారతదేశంలో ట్రంప్ విధానాలూ, ప్రవర్తన నవ్వు కలిగిస్తున్నా, అంతటి శక్తివంతమైన దేశాధ్యక్షుడి చర్యలను తిప్పికొట్టలేని పరిస్థితి. రష్యా చమురు విధానాలను, భారత్ దిగుమతుల వ్యవహారాన్ని ఒక్కమాటతో పరిష్కరించేదిశగా, విదేశాంగ శాఖ కనుగొనటం కష్టమే. అదే విధంగా టారిఫ్ విషయాలల్లో రోజుకోమాటతో చైనాతో ఒక విధంగా, భారత్‌తో మరో విధంగా కావాలని వ్యవహరించటం కూడా ఇబ్బందికరంగానే మారింది. పైగా భారత్ చైనాతో స్నేహసంబంధాలను మెరుగుపర్చుకుంటున్న దశలో తొందరపడి చైనాను ఈ రకమైన ట్రంప్ విధానాన్ని తప్పుపట్టి, దూరం చేసుకోలేం. వెనుక గొయ్యి, ముందు నుయ్యి ఉన్న పరిస్థితిని ప్రధాని మోడీ గమనించి నిశ్శబ్ద నిర్ణయాలతో స్పష్టత ఇచ్చే ప్రయత్నం వైపు మొగ్గుచూపొచ్చు. ప్రపంచ దేశాలు, భారత్, పాకిస్థాన్ ఉగ్రవాదుల చర్యలను తిప్పికొట్టిన విధానాన్ని హర్షిస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని గుర్తించి భారత్‌ను అగ్రదేశ స్థాయిలో ఉంచడానికి తలూపే పరిస్థితికి వస్తున్నాయి. ఇజ్రాయిల్‌తో స్నేహ సంబంధాలు కొనసాగిస్తూనే ఇస్లామిక్ దేశాలను దూరం చేసుకోటానికి భారత్ సిద్ధంగా లేదు అన్న వ్యవహార శైలిని విదేశాంగ శాఖ ప్రదర్శిస్తున్నది. పాకిస్థాన్ వెనుక ఉండి, నిన్న మొన్నటి దాకా అన్నిరకాల సహాయ సహకారాలు అందించిన చైనా వైఖరిలో మార్పు, రష్యా, ఉక్రెయిన్ గొడవలను పక్కన పెట్టి భారత్‌కు దగ్గరగా వచ్చేందుకు ప్రదర్శిస్తున్న ఆసక్తి, భారత్‌ను ఇంత కష్టదశలోనూ ఒక మెట్టుపైకి ఎగబ్రాకేట్లు చేసింది. చైనా, రష్యా భారత్ కూటమి ప్రారంభ ఆరంభ దశలో ఉండటంతో అమెరికా వ్యవహారశైలిలో మార్పు తప్పని పరిస్థితి. భారత్ తన ప్రాభవాన్ని నిలుపుకోటానికి నైతికంగా విధానపరంగా ముందుండటానికి గల పరిస్థితులు అర్థమయ్యేలా స్పష్టం చేసినప్పుడే భారత విదేశాంగ విధానానికి ఒక అర్థమూ, ప్రయోజనమూ ఉంటుంది. రష్యా చమురు దిగుమతులను కప్పిపెట్టలేం. అదే విధంగా అంతర్జాతీయ విధానాలలో అవలంబిస్తున్న వైఖరిని దాచుకోలేం. ప్రతి సమస్యలనూ హేతుబద్ధతతో విడదీసి తగ్గ రీతిలో భారత్ స్పందన ఉంటుందని తేటతెల్లం చేయాలి. స్పష్టపర్చాలి. అప్పుడే భారత్ పోరాటం ఉగ్రవాదుల మీద, తాలిబన్లను నైతిక విలువలను కట్టుబడి ఉండే విధంగా మనప్రోత్సాహం మన పాత స్నేహదేశం రష్యాను వదులుకోలేం అని, చైనా దగ్గరి తనాన్ని సమయానుకూలంగా గుర్తించగలమని అంతర్జాతీయ వ్యవహారాల్లో మన శైలి మనకే సొంతమని గ్లోబల్ వ్యవస్థ గుర్తిస్తుంది. అగ్రరాజ్యాల సరసన నిలబెడ్తుంది. •

# కాంట్రాక్టు కార్మికులను పట్టించుకునేదెవరు?

ఆళవందార్ వేణు మాధవ్

ఒక డేటా ప్రకారం 2023-24లో భారతదేశ వ్యవస్థీకృత తయారీ రంగంలోని మొత్తం ఉద్యోగులలో కాంట్రాక్ట్ కార్మికులు 42శాతం ఉన్నారు. 1999-2000లో, వ్యవస్థీకృత తయారీ రంగంలో మొత్తం ఉపాధిలో కాంట్రాక్ట్ కార్మికులు 20శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉండేవారు. కాంట్రాక్ట్ లేబర్ అంటే ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్టర్ ద్వారా తాత్కాలిక ప్రాతిపదికన కార్మికులను నియమించుకోవడమే. ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలలో కాంట్రాక్ట్ కార్మికుల వినియోగం పెరిగింది. వాహనాల ఉత్పత్తి, నిర్మాణం, మైనింగ్, టెలికమ్యూనికేషన్స్, ఇంధనం, విద్యుత్, నీటి సరఫరా, రిటైల్ సేవలు, ఐ.టి, బిపిఓలు, ఆరోగ్య సేవలు, విద్య మొదలైన సేవలలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఖ్య పెరుగుతోంది. అనేక బహుళజాతి కంపెనీలలో 50 శాతం కంటే ఎక్కువ మంది కార్మికులు కాంట్రాక్టుపై పని చేస్తున్నారు. వారు వివిధ కాంట్రాక్టర్ ఏజెన్సీల ద్వారా నియమించబడ్డారు. కేంద్ర, రాష్ట్ర,స్థానిక సంస్థలు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా లేదా ఫిక్సెడ్ టర్మ్ ఒప్పందాలపై కాంట్రాక్టుపై కార్మికులను నియమించబడతారు. కాంట్రాక్ట్ కార్మికుల వినియోగాన్ని నియంత్రించే లక్ష్యంతో కాంట్రాక్ట్ లేబర్ (నియంత్రణ,రద్దు) చట్టం 1970 ఆమోదించబడింది. కోర్ కార్యకలాపాలలో భాగం కాని పనికి, శాశ్వత స్వభావం లేని పనికి మాత్రమే ఉంటుందని చట్టం స్పష్టంగా పేర్కొంది. అయితే, వాస్తవికత ఏమిటంటే ఈ చట్టం బహిరంగంగా ఉల్లంఘించబడుతుంది. కాంట్రాక్ట్ కార్మికులను కోర్ కార్యకలాపాలలో శాశ్వత పనికోసం నియమి



స్తారు. ఐటీ రంగంలో ఉద్యోగులను ప్రాజెక్ట్ మేనేజర్లుగా ప్రకటించడం ద్వారా వారికి కార్మికులుగా వారి హక్కులను నిరాకరిస్తున్నారు. 2010 నుండి, కేంద్రం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగవ తరగతి ఉద్యోగాలకు సంబంధించిన అన్ని నియామకాలను నిలిపివేసాయి. సాంప్రదాయకంగా నాలుగవ తరగతి ఉద్యోగులు చేసే హౌస్ కీపింగ్, నిర్వహణ, శాశ్వత ఉద్యోగాలను కాంట్రాక్ట్ కార్మికులను నియమించడం ద్వారా నిర్వహిస్తున్నారు. ఆరోగ్య, పారిశుధ్య కార్మికులు, ఆశా, అంగన్వాడీ, మిడ్‌డే మీల్ కార్మికులు వంటి అనేక ప్రభుత్వ పథకాలలో పనిచేసే కార్మికులు, జాతీయ గ్రామీణ ఆరోగ్యమిషన్ కార్మికులు, విద్యా సంస్థలలో శాశ్వత పనులు చేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది ఈ కార్మికులందరూ రెగ్యులర్ ఉద్యోగులుగా లభించే అన్ని హక్కులు కోల్పోతున్నారు. కాంట్రాక్ట్ కార్మి కులకు శాశ్వత కార్మికులకంటే తక్కువ వేతనం లభిస్తుంది. వారికి ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, సెలవు బోనస్ అందవు. ప్రమాదంలో మరణిస్తే, మరణించిన కార్మికుడి కుటుంబానికి ఎటువంటి పరిహారం లభించదు. కార్మికుడు అదేపని చేయలేని విధంగా గాయాలు అయితే, కార్మికులకు ఎటువంటి పరిహారం లేదా ప్రత్యామ్నాయ జీవనోపాధి లభించదు. కాంట్రాక్టర్లు నియమించినకార్మికులను తరచుగా అధికారికంగా నమోదు చేయరు, లేదా ఎలాంటి గుర్తింపు కార్డులు లేదా ఎలాంటి పే స్లిప్ ఇవ్వరు. కాబట్టి ప్రమాదం జరిగిన సమయంలో తాను కాంట్రాక్టర్ చేత నియమించబడ్డానని నిరూపించుకోవడం కార్మికుడికి చాలా కష్టంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని పెద్ద పరిశ్రమలు, గనులు, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ విభాగాలు, బహుళజాతి కంపెనీలు వాటిలో గత కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికులను ఉపయోగిస్తున్నారు. •

# లాభాల వేటలో భద్రత మరచిన ప్రైవేటు ట్రావెల్స్!



మన్నారం నాగరాజు

ఈ రోజుల్లో రవాణా రంగం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రజల ప్రయాణ అవసరాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో దూరప్రాంతాలకు ప్రయాణించే వారు ప్రైవేట్‌ట్రావెల్స్ బస్సులను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. ఆకర్షణీయమైన డిజైన్లు, లగ్జరీ సౌకర్యాలు, తళతళలాడే లైటింగ్‌తో ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మార్చిన ఈ బస్సులు ప్రజలకు నచ్చుతున్నాయి. కానీ ఈ మెరుపుల వెనుక దాగి ఉన్నప్రమాదం మాత్రం భయంకరంగా మారింది. ప్రైవేట్ బస్సు నిర్వాహకులు ఆదాయంపైనే దృష్టిపెట్టి ప్రయాణికుల భద్రతను పక్కనబెట్టారు. ఈ నిర్లక్ష్యం కారణంగా అనేక విలువైన ప్రాణాలు కోల్పోయే ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ప్రైవేట్ బస్సుల నిర్వాహకుల ప్రధాన ఉద్దేశ్యం లాభం సంపాదించడమే. బస్సులు నిండుగా నడవడం, రన్నింగ్ ఖర్చులు తగ్గించడం, ఫిట్‌నెస్ పరీక్షలు మినహాయించడం వంటి మార్గాల ద్వారా ఆదాయం పెంచుకోవడమే వారిప్రాధాన్యతగా మారింది. ప్రయాణికుల భద్రత కోసం ఏర్పాటు చేయాల్సిన ఎమర్జెన్సీ సిస్టమ్‌లు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, ఫస్ట్‌ఎయిడ్ బాక్సులు లాంటి అంశాలపై ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ అవి కేవలం పుస్తకాల్లోనే మిగిలిపోతున్నాయి. అధికారులు కూడా ప్రమాదం జరిగినప్పుడే మెలుకువ చెంది హడావిడి చర్యలు తీసుకుంటున్నారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో సాంకేతిక సదుపాయాలు చాలా తక్కువ. ఎమర్జెన్సీ అలారం వ్యవస్థలు లేకపోవడం, మంటలు చెలరేగినప్పుడు ఆర్పే పరికరాలు పనిచేయకపోవడం, బయటపడే తలుపులు జామ్ అవ్వడం వంటి సమస్యలు తరచుగా కనిపిస్తున్నాయి. అధికారుల నివేదికల ప్రకారం, ఎక్కువ శాతం బస్సుల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు సరిగా ఉండవు. బస్సు మొత్తాన్ని అద్దాలతో మూసేస్తారు. ఒకసారి మంటలుచెలరేగితే ప్రయాణికులు బయటపడే అవకాశం ఉండదు. ఫైర్ రిటార్డెంట్ మెటీరియల్ బదులు సాధారణ ప్లాస్టిక్, ఫోమ్ వాడడం వల్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. బస్సులో ప్రయాణికుల భద్రత కోసం అలార్మ్ వ్యవస్థలు, ఎమర్జెన్సీ బటన్‌లు, సెన్సార్‌లు ఉండాలి. కానీ చాలా బస్సుల్లో ఇవి లేవు. ఫలితంగా ప్రమాదం జరిగినప్పుడు డ్రైవర్ లేదా క్లీనర్ మినహా ఎవరూ పరిస్థితిని తెలుసుకోలేరు. ప్రతిబస్సులో ఫస్ట్‌ఇయిడ్ బాక్స్ ఉండడం చట్టపరమైన నిబంధన. కానీ ఆచరణలో మాత్రం చాలా బస్సుల్లో అది లభించదు. కొన్ని బస్సుల్లో ఉన్నా, వాటిలో అవసరమైన మందులు లేకపోవడం సాధారణమే. దీనివల్ల చిన్న ప్రమాదాలకైనా తక్షణచికిత్స లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు ప్రమాదాలకు ప్రధాన కారణాల్లో ఒకటి డ్రైవర్ నిర్లక్ష్యం. ఎక్కువ దూరం నిరంతర డ్రైవింగ్ చేయడం, నిద్రలేమితో రాత్రి డ్రైవ్ చేయడం, సమయానికి చేరు



కోవాలనే ఒత్తిడి ఇవన్నీ ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ప్రైవేట్ ట్రావెల్స్‌లో డ్రైవర్ ట్రైనింగ్ వ్యవస్థ సరిగా ఉండకపోవడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి ఆరోపణలు కూడా వస్తున్నాయి. బస్సుల వేగం 100-120 కిమీ వరకు పెరగడం వల్ల ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం ఎక్కువగానే జరుగుతోంది. ఇటీవలి కాలంలో స్లీపర్ బస్సులే ఎక్కువగా ఉన్నాయి. కానీ వీటి నిర్మాణంలోనే అనేక లోపాలు ఉన్నాయి. బస్సులో సన్నని గ్యాలరీలు, కర్టెన్లతో మూసిన కిటికీలు, ఒక్క తలుపు మాత్రమే ఉండడం వంటి సమస్యలు ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం పెంచుతున్నాయి. ఒకవేళ బస్సుఒరిగిపోతే లేదా మంటలు చెలరేగితే ప్రయాణికులు బయటపడే అవకాశం చాలా తక్కువ. బస్సు ఎత్తు ఎక్కువగా ఉండడం వల్ల రెస్క్యూ ఆపరేషన్లు కూడా కష్టతరం అవుతున్నాయి. సాధారణంగా ఒక్కో స్లీపర్ బస్సులో 36 నుండి 40 బెర్తులు ఉంటాయి. వీటిని కలుపుతూ ఉన్న గ్యాలరీలు చాలా సన్నగా ఉండడంవల్ల ప్రయాణికులు సులభంగా కదలలేరు. ఈ కారణంగా ప్రమాదం సమయంలో గ్యాలరీలు అడ్డుపడుతాయి. ఆర్టీఏ అధికారులు ప్రైవేట్ బస్సులపై నియమితంగా తనిఖీలు చేయాల్సి ఉన్నా, వారు చాలా అరుదుగామాత్రమే చర్యలుతీసుకుంటున్నారు. పండుగల సీజన్‌లో మాత్రమే ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించడం సరిపోదు. సాధారణ రోజుల్లో తనిఖీలు జరగకపోవడంతో నిర్వాహకుల నిర్లక్ష్యం బయటపడదు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు లేకపోయినా బస్సులు నడుస్తున్నాయి. బ్రేక్ సిస్టమ్, టైర్లు, ఇంజిన్ స్థితి వంటి అంశాలను క్రమం తప్పకుండా పరీక్షించకపోవడం మరో ప్రధాన లోపం. ఒక్కో బస్సులో గరిష్టంగా 45-50 మందిని మాత్రమే అనుమతిస్తారు. కానీ కొంత మంది నిర్వాహకులు 60 మందికి పైగా ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. దీంతో బస్సు బరువు పెరిగి నియంత్రణ తప్పే ప్రమాదం ఉంటుంది. ఇంకా బస్సు తలకిందులు కావడం, ఇంధన ట్యాంక్ నుంచి లీకేజీ జరిగి మంటలు చెలరేగడం వంటి ప్రమాదాలు కూడా జరగొచ్చు. 2013లో మహబూబ్‌నగర్ జిల్లా పాలెం వద్ద జరిగిన ఒక ట్రావెల్స్ బస్సు ప్రమాదం దేశాన్ని కుదిపేసింది. ఆ ప్రమాదంలో 45మంది ప్రయాణికులు దగ్ధమయ్యారు. తాజాగా కర్నూలు వద్ద వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాదంలో 20 మంది ప్రాణాలు కోల్పోవడం ప్రజల ఆవేదనను మరలా తాకింది. ఇరువురి ఘటనల్లోనూ మంటలు చెలరేగి బయటపడేమార్గం లేక ప్రయాణికులు సజీవదహనమయ్యారు. ఇదినిర్వాహకుల నిర్లక్ష్యానికి, అధికారుల వైఫల్యానికి నిదర్శనం. ప్రతి ప్రమాదం తర్వాతే అధికారులు మెలకువ చెంది హడావిడి చర్యలు తీసుకుంటారు. కొన్ని రోజులు మీడియా దృష్టిలో ఉండగానే మళ్లీ అన్నీమామూలుగా మారిపోతాయి. భద్రతా ప్రమాణాలు పాటించకపోతే లైసెన్స్ రద్దుచేయాలి. జరిమానాలు విధించాలి, బస్సుల సాంకేతిక సర్టిఫికేషన్ తప్పనిసరి చేయాలి. కానీ ఇవి ఆచరణలో కనిపించడం లేదు. భారతదేశంలో బస్సుల ఫిట్‌నెస్, ఫైర్‌సేఫ్టీ, డ్రైవర్ లైసెన్స్‌వంటి అంశాలకు చట్టపరమైన నియమాలున్నప్పటికీ వాటి అమలు బలహీనంగా ఉంది. ప్రతి ప్రైవేట్ ట్రావెల్స్ వార్షిక సేఫ్టీ ఆడిట్ చేయించుకోవాలి. ప్రతిబస్సులో ట్రాకింగ్, ఫైర్ సెన్సార్‌లు, ఎమర్జెన్సీ బటన్‌లుండాలి. రవాణాశాఖ ప్రత్యేక సాంకేతిక బృందాలతో నెలకు కనీసం ఒకసారి తనిఖీలు చేయాలి. భద్రతా బాధ్యత పూర్తిగా నిర్వాహకులదేకాదు, ప్రయాణికులకూ కొంత బాధ్యతఉంది. బస్సులో ఎక్కడ ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఉందో తెలుసుకోవాలి, సేఫ్టీ సూచ నలను గమనించాలి. తక్కువ ధరకు, అప్రూవల్ లేని బస్సు లను ఎంచుకోవడం ప్రమాదానికి దారితీస్తుంది. అందువల్ల ప్రయాణికులు కూడా భద్రతాపరమైన అవగాహనతో నిర్ణ యాలు తీసుకోవాలి. భద్రతా ప్రమాణాల లేమి వల్ల ప్రైవేట్ బస్సులు ప్రాణాల ముప్పుగా మారుతున్నాయి. లగ్జరీ పేరు తో రూపొందిన ఈ బస్సులు ఎన్ని మెరుపులు కలిగిఉన్నా, భద్రత లేకపోతే అవి మరణ వాహనాలుగా మారిపోతాయి. •

Main tab page 111_Main tab page 111.qxd 10/26/2025 9:56 PM Page 1



## ప్రజలు, కార్యకర్తలతో కలిసి మన్ కీ బాత్ వీక్షించిన కల్యాణ్ చక్రవర్తి

**ఒంగోలు, ప్రభాతవార్త**






ఒంగోలు కేంద్రంలోని 4వ మండలం, డివిజన్ 37, బూత్ నంబర్ 80లో బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెల్స్ కో కన్వీనర్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి 127వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కి బాత్ కార్యక్రమం దేశ ప్రజలకు ప్రేరణనిచ్చే అనేక అంశాలను స్పష్టంగా తెలియజేస్తూ, సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంత ముఖ్యమో తెలియజేస్తుందని అన్నారు. దాంట్లో భాగంగా ఈసారి ప్రధాని మోడీ అనేక అంశాలను ప్రస్తావించారని అన్నారు. ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులు కొనాలని చెప్పారని, ఈ పిలుపు ద్వారా దేశాన్ని వికసిత భారత్ దిశగా అడుగులు వేయిస్తూ, ప్రపంచంలోనే నెం.1గా నిలబెట్టడం ఆయన ఉద్దేశం అని అన్నారు. అంతేకాకుండా ఛాట్ పూజ ద్వారా, ఐక్యత పరుగు అంశాలను ప్రస్తావించి వాటి గురించి వివరించారని, ప్రజల్లో ఎలాంటి బేధాలు లేకుండా అందరూ ఒకటే అనే విషయాన్ని తెలియజేస్తున్నారని చెప్పారు. అనంతరం మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన ప్రజలతో సంభాషించి, ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు, కాకర్ల నరసింహారావు, భ్రమరాంబ, రవిశంకర్, శీలం వెంకటెశ్వరరెడ్డి ఒంగోలు మండలం 4 బీజేపీ అధ్యక్షులు భూపతి కృష్ణ, మండలం 5 అధ్యక్షులు గరికపాటి వంశీకృష్ణ, దుర్గ, నాగలక్ష్మీ, శ్రీమన్నారాయణ, బీజేపీ కార్యకర్తలు,ాయకులు, వివిధ వర్గాలకు చెందిన మేధావులు మన్‌కీబాత్ వీక్షించిన వారిలో ఉన్నారు.

## మ్నొంథా తుఫాన్ కారణంగా సముద్ర స్ధానాలకు రావద్దు

**- ఎస్సై వి.సుధాకర్**

**కొత్తపట్నం. అక్టోబర్ 26 ప్రభాతవార్త**




కొత్తపట్నం బీచ్ కు కార్తిక మాస సముద్ర స్నానములను ఆచరించు భక్తులు వాతావరణ శాఖ జారీ చేసిన మ్నొథా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మనకి కూడా తుఫాను ప్రభావం ఉండటంతో కార్తీకమాస పవిత్ర స్నానాలు ఆచరించే భక్తులు కార్తీక సోమవారానికి సముద్ర తీర ప్రాంతాలైన కొత్తపట్నం, మడనూరు, ఈతముక్కల, బీచ్ లలో సముద్రం అల్లకల్లోలంగా ఉండటంతో దయచేసి సముద్ర స్నానాలకి రావద్దని, సముద్ర స్నానాలకి దిగవద్దని కోరుచున్నాము. అంతేకాక గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా చాలా చెరువులు కాలవల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటం వలన అక్కడ కూడా స్నానం కొరకు దిగవద్దని భక్తులకు విజ్ఞప్తి తెలియజేశారు. కావున భక్తులందరూ పోలీసు వారి విజ్ఞప్తిని గమనించి కార్తీక సోమవారం సముద్ర స్నానానికి రావద్దని విజ్ఞప్తి చేశారు.

## ఆర్‌టీజీఎస్ భవననిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు పాత రిమ్స్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఆర్‌టీజీఎస్(రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ)భవనాన్ని ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి పరిశీలించారు. జరుగుతున్న పనుల వివరాలు ఎప్పటికి పూర్తి అవుతాయి



తదితర వివరాలను సంబంధిత నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి పాల్గొన్నారు.

## అద్దంకి మండల టిడిపి కార్యవర్గ ఎన్నిక

**- అధ్యక్షులుగా మురళీ మోహన్‌దాసు**

**అద్దంకి, అక్టోబరు 26 ప్రభాతవార్త**





అద్దంకి మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా జరిగింది. పట్టణంలోని పోతురాజుగండిలోగల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించి మండల కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా మానం మురళీ మోహన్ దాసు, చిన కొత్తపల్లి , ఉపాధ్యక్షుడు గాలం.శ్రీనివాసరావు, కుంకుపాడు, పధాన కార్యదర్శి రాజశేఖర్‌బాబు గోగులమూడి, చక్రాయపాలెం, కోశాధికారి శ్రీనివాసరావు గుడిపాటి, కొంగపాడు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జానకిరామయ్య వడ్లమూడి, నాగులపాడు, తోట గోపి, కలవకూరు, తన్నీరు కాసి శ్రీను, ధర్మవరం, కార్యదర్శులుగా రామాంజనేయులు చందలూరి, కొటికలపూడి, జినుగు కోటిరెడ్డి, శంఖవరప్పాడు, మరియదాసు మురికిపూడి, వెంపరాలను ఎన్నుకొన్నారు.

## సంతనూతలపాడు వాసవి క్లబ్స్‌కు బెస్ట్ అవార్డులు పంపిణీ

**సంతనూతలపాడు అక్టోబర్ 26, ప్రభాతవార్త**



ఒంగోలులో ఆదివారం నాడు వైశ్య నిధి భవనంలో జరిగిన సత్య లీల రీకాన్ అవార్డులు పంపిణీ కార్యక్రమంలో సంతనూతలపాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్బులకు బెస్ట్ అవార్డులను పంపిణీ చేశారు. ఉత్తమ సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ క్లబ్బులకు బెస్ట్ అవార్డులు అందించారు. ముఖ్యఅతిథిలు గా పారిశ్రామికవేత్త వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్లు శిద్దా సూర్య ప్రకాష్ రావు, మాడా వెంకట సుబ్బారావు లు వీరికి ఈ అవార్డు లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిది కె. హరిప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, సెక్రెటరీ వేమూరి ఆంజనేయలు, వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు వేమా శ్రీను, కోశాధికారి పామిడి సుధాకర్, గౌరవ అధ్యక్షులు పాదర్తి గిరి, వాసవి మహిళా క్లబ్ మాజీ అధ్యక్షులు వేమూరి ధనలక్ష్మి, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది చంద్రావతి, సెక్రెటరీ శిఘాకొల్లి జయశ్రీ,, వాసవి క్లబ్ మాజీ కార్యదర్శి సిహెచ్. రాము తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నేతలు చెంచిరెడ్డి, ఎల్లమందరెడ్డిలకు ఘన సత్కారం

**సంతనూతలపాడు అక్టోబర్ 26, ప్రభాతవార్త**



సంతనూతలపాడులో ఆదివారం సాయంత్రం జరిగిన అభినందన కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచి రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా ఎల్లమంద రెడ్డి లను జిల్లా వైసిపి విద్యార్థి విభాగం నూతన జనరల్ సెక్రెటరీ దుంపా అజయ్ రెడ్డి ఘనంగా సత్కరించారు. తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ మెరుగు నాగార్జున, జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి శాసనసభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మలకు అజయ్ రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సంతనూతలపాడు కు చెందిన జిల్లా వైసీపీ నూతన విద్యార్థి విభాగం జనరల్ సెక్రెటరీ గా నియమితులైన దుంపా అజయ్ రెడ్డిని పలువురు వైసీపీ నేతలు ప్రత్యేకంగా అభినందించారు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## మూడు రోజులు పాఠశాలకు సెలవులు

**ఒంగోలు, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్ నేపథ్యంలో ఈ నెల 27, 28, 29 తేదీలలో జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు, కళాశాలలు ఇతర విద్యా సంస్థలు అన్నింటికి 3 రోజులపాటు సెలవు దినాలుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అప్రమత్తంగా ఉండండి

**- జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్**

**ఒంగోలు, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం వలన ఈనెల 27,28,29వ తేదీల్లో తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అన్నీ జిల్లాల కలెక్టర్లతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయుగుండం 28వ తేదీ ఉదయం నాటికి తీవ్రమైన తుఫానుగా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా ఎటువంటి ప్రాణ- ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ ప్రాంతం వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్దంగా ఉండాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఎస్ఎంఎస్ అలర్ట్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తుగా హెచ్చరికలు పంపించాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర జిల్లాల్లో మోహరించామని వెల్లడించిన ముఖ్యమంత్రి తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో




నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించి అందుకు అనుగుణంగా కార్యచరణ అమలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 27,000 సెల్ టవర్లను డీజిల్ జనరేటర్లతో సిద్దం చేశామని ముఖ్యమంత్రి అన్నారు. విద్యుత్, టెలికాం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్ధేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి పునరావాసం కల్పించాలని సూచించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యా సంస్థలకు ఆయా జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించాలన్నారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా సిద్దంగా ఉండాలన్నారు. చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగిండానికి అవసరమైన పవర్ సా, క్రేన్‌లు, జేసీబీలు ప్రతి సబ్ డివిజన్ స్థాయిలో సిద్దం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా ఉండాలని ముఖ్యమంత్రి అన్నారు. జాతీయ రహదారులపై అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వాహనాలు సిద్దం చేశామని రాష్ట్ర వ్యాప్తంగా 851 జేసీబీలు, అలాగే క్రేన్‌లు- పవర్ సాలు 757 అందుబాటులో ఉంచామని వెల్లడించారు. మరో వైపు పంట నష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయశాఖ- ఆర్టీజీ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సారి మొంథా తుఫాన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రతి శాఖ, ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి నిర్ధేశించారు. ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ పీడీ మాధురి, వ్యవసాయశాఖ జేడీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పని కావాలంటే.. చేయి తడపాల్సిందే..!

- *ప్రభుత్వ కార్యాలయాల్లో కరప్షన్ కింగ్‌లు*
- *లంచం ఇస్తేనే ఫైల్ ముందుకు లేకుంటే కొర్రీలు పెట్టి పెండింగ్‌లోనే*
- *రెవెన్యూ మున్సిపల్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ, అటవీశాఖ అధికారులపై తీవ్ర ఆరోపణలు*
- *అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన మారని తీరు*

**ఒంగోలు, ప్రభాతవార్త**

జిల్లాలోని పలు ప్రభుత్వ శాఖల్లో లంచం ఇస్తేనే పనులు జరుగుతాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి పనికి ఇంత చెల్లించాలని ఫిక్స్ చేసి మరి అధికారులు వసూళ్లు చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. జిల్లాలో ఏసీబీ దాడులు జరిగి పట్టు బడుతున్నా పలు శాఖల్లోని అధికారుల తీరులో మాత్రం మార్పు రావడం లేదు. ప్రధానంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్‌లు, సర్వే అండ్ భూ రికార్డులు, వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్, పంచాయతీ రాజ్, అటవీశాఖల్లో చేయి తడపనిదే పనులు జరగవనే దుస్థితి నెలకొంది. పలు శాఖల్లోని ఉన్నతాధికారులు విధిస్తున్న పలు టార్గెట్‌ల కోసం లంచాలు తీసుకుంటున్నట్లు పలువురు ఉద్యోగులు పేర్కొనడం గమనార్హం. అయితే జిల్లాలో గత సంవత్సర కాలంలో ఏకంగా సుమారు ఏడుగురు ఉద్యోగులు ఏసీబీకి పట్టుబడ్డారంటే జిల్లాలో లంచాలు ఏ రేంజ్‌లో తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు.లంచం ఇస్తేనే పనిని చేస్తామనేలా తయారయ్యారు కొందరు ప్రభుత్వ అధికారులు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలోని క్రింది స్థాయి నుండిపై స్థాయి అధికారుల వరకు డబ్బుల వసూళ్లకు పాల్పడుతు న్నారన్న ప్రచారం జోరుగా జరుగుతుంది. భూ సమస్యల పరిష్కారంలో రైతుల నుంచి రెవెన్యూ యంత్రాంగం అందిన కాడికి దండుకుంటుందన్న ఆరోపణలు ఉన్నాయి. భూ సమస్యల పరిష్కారంలో ఆర్ఐ రిపోర్ట్స్, తహసీల్దార్ అప్రూవల్ తప్పనిసరి కావడంతో చాలా మండలాల్లో డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారని లేకుంటే ఏదొక కొర్రీలు పెట్టి దానిని రిజక్ట్ చేసేలా రిపోర్టులు పంపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయా మండలాల్లో ఆపరేటర్లతో రిపోర్ట్‌లు రెడీ చేస్తున్నా రైతుల వివరాలు తెలుసుకుని బేరసారాలు చేస్తూ రిపోర్టులు పంపుతున్నట్లు తహసీల్దార్ కార్యాలయం వద్ద జోరుగా ప్రచారం జరుగుతుంది. వైద్య ఆరోగ్య శాఖలోనూ అవినీతి పెరిగిపోయిందని ప్రచారం జోరుగా సాగుతుంది. ఎక్కడ పోస్టింగ్‌లు ఇవ్వాలన్నా, డిప్యూటేషన్‌మీద వేయాలన్నా ముడుపులు తీసుకొని వేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ శాఖలోనూ అవినీతి పెరిగిపోయింది. అధికారులు ప్రతి రిజిస్ట్రేషన్‌కు డబ్బులు ఇస్తేనే సంతకాలు చేస్తున్నారని, వారు నేరుగా కాకుండా ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. పంచాయతీ రాజ్,




ఆర్‌అండ్‌బి, మున్సిపల్ శాఖలోనూ ప్రతి పనికి కమీషన్ ఇవ్వకతప్పదనే పరిస్థితి నెలకొంది. ఆయా శాఖల బట్టి 5శాతం 3శాతం,2శాతం మేర కమీషన్ ముట్టచెప్పాల్సిందే. డబ్బులు ఇవ్వకపోతే నెలలు తరబడి సదరు అధికారి లేదా ఉద్యోగిచుట్టు తిరగాల్సిందే. మున్సిపల్‌శాఖలో చెక్కుపై సంతకం చేయాలన్నా రూ.2వేలు ఇస్తేనే సంబంధిత ఉద్యోగులు సంతకం పెడుతు న్నట్లు కాంట్రాక్టర్లు పేర్కొంటున్నారు. చెత్తను తీసుకొని వెళ్లే ట్రాక్టర్ల ఓనర్లు సైతం ప్రతి బండికి సుమారు ఐదారు వేలు మున్సిపల్ ఆఫీసు లో కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారి వరకు ముట్టచెప్పాల్సిందే. ఎవరైనా ఇల్లు కట్టుకోవాలని చూస్తేవారి వద్దనుంచి భారీగా టౌన్‌ప్లానింగ్ వాళ్లు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా పంచాయతీ రాజ్ శాఖలో పై అధికారుల నుంచి కిందిస్థాయి ఉద్యోగుల వరకు ఎంత పర్సంటేజి ఇవ్వాలనేది ముందే చెప్తున్నట్లు సమాచారం. ఎవరైనా ప్రజాప్రతినిధులతో గాని ఫోన్ చేయిస్తే వారి ఫైల్‌ను పక్కన పెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే విధంగా అటవీ శాఖలోనూ ప్రతి రేంజ్ ఆ శాఖ ఉన్నతాధికారులకు ప్రతి నెల మామూళ్ల ఇవ్వాలనే టార్గెట్లు ఉంటాయన్న సమాచారం. ఇలా ప్రతిశాఖలోనూ అవినీతి విలయతాండవం ఇస్తుంటే ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

**మొంథాఖీ తుపాను ముప్పు నేపథ్యంలో**

# ముందస్తు జాగ్రత్త తీసుకోవాలి

**- మొంథా తుఫాన్ ప్రత్యేక అధికారి కోన శశిధర్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు**

**ఒంగోలు, ప్రభాతవార్త**

మొంథాఖీ తుపాను ముప్పు నేపథ్యంలో రానున్న మూడు రోజులు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెక్రెటరి మరియు మొంథా తుఫాన్ ప్రత్యేక అధికారి కోన శశిధర్, అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ఒంగోలు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో చేపట్టవలసిన ముందస్తు చర్యలు పై ప్రకాశం జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తో కలసి అధికారులతో సమావేశమై, శాఖల వారీగా చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లుపై సమీక్షించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొంథా తుపాను ముప్పు నేపథ్యంలో రానున్న మూడు రోజులు 27,28,29 తేదీల్లో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు కలుగకుండా తగు ముందస్తు జాగ్రత్తలు పటిష్టంగా చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్నీ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ఆయన అధికారులను






ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి కోన శశిధర్ మీడియా తో మాట్లాడుతూ, మొంథా తుపాను ముప్పు ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వ సన్నద్ధంగా ఉందన్నారు. మొంథా తుపాను నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాకు ఒక సీనియర్ అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందన్నారు. తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు ప్రకాశం జిల్లా యంత్రాంగాన్ని సమన్వయం చేయడానికి ఈ రోజు ఒంగోలుకు రావడం జరిగిందన్నారు. తుఫాన్ నేపథ్యంలో చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో కలసి ఆల్ కీ డిపార్ట్మెంట్స్ అధికారులతో సమీక్షించి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ మొంథా తుపాను 28వ తేదీ రాత్రి మచిలీపట్నం - కాకినాడ మద్యన తీరం దాటుతుందని వాతావరణ శాఖ అంచనా అని తెలిపారు. మత్స్యకారులు ఎవరైనా చేపల వేటకు సముద్రంలోని వెళ్ళారా లేదా అని సమీక్షించుకోవడం జరిగిందని, జిల్లాలో ఎవరు సముద్రంలోని వెళ్లలేదని అందరు సురక్షితంగా ఉన్నారని అధికారులు చెప్పడం జరిగిందని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు, అధికారులు చెప్పేవరకు మత్స్యకారులు ఎవరు సముద్రంలోకి వెళ్లరాదని చెప్పడం జరిగిందన్నారు. సముద్ర తీర ప్రాంత మండలాల్లోని 18 గ్రామాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైతే ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అన్నీ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఆప్రాంతంలోని వృద్దులు, గర్బిణీ స్త్రీలపై ప్రత్యేక దృష్టి సారించి వారిని సురక్షిత ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టడం జరుగుచున్నదన్నారు. జిల్లాలో వున్న చెరువులు, రిజర్వాయర్స్ పరిస్థితిపై సమీక్షించుకోవడం జరిగిందని, ఎక్కడైతే ఓవర్ ఫ్లో అవుతున్న ట్యాంక్స్, చెరువులపై ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తగుచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ, మత్స్యశాఖ, పశు సంవర్ధక శాఖ, ఇరిగేషన్, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, విద్య, తదితర ముఖ్యమైన శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. సంబంధిత శాఖల సిబ్బందితో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటుచేసి గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్నీ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ గంట గంటకు సమాచారం తీసుకుంటూ ఏదైనా సంఘటన జరిగితే తక్షణమే స్పందించేలా చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా యంత్రాంగం మొంథా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు పూర్తి సన్నద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి**

## గొట్టిపాటి రవి సమీక్ష

**అద్దంకి, అక్టోబరు 26 ప్రభాతవార్త**



మొంథా తుపాను నేపథ్యంలో ముగ్గురు సీఎండీలతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ కూడ పాల్గొన్నారు. మొంథా తుపాను దృష్ట్యా విద్యుత్ ఉద్యోగులు అంతా అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని, ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులంతా అందుబాటులో ఉండాలని, ఇతర శాఖలతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయం చేసుకుని పని చేయాలని, మంత్రి ప్రత్యేకంగా సమీక్షలో సూచించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో విద్యుత్ ఉద్యోగులకు సెలవులు రద్దు చేసినట్లు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. కిందపడిన కరెంట్ వైర్లు, స్తంభాలతో ప్రజలు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సమస్యలుంటే వెంటనే 1912 నెంబర్ కు సమాచారం అందించాలని మంత్రి సూచించారు.

6_6.qxd 10/26/2025 11:15 PM Page 1



## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు సంజీవని లాంటింది

### - ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీలో ఇన్చార్జి ఎరిక్షన్ బాబు






**యర్రగొండపాలెం, అక్టోబరు 26, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల ఆరోగ్యానికి సంజీవని లాంటిదని యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రుల్లో వైద్యం చెయించుకున్న 29మంది పేదలకు రూ.23,27,678విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేవుడి రూపంలో అండగా ఉన్నారని అన్నారు. ప్రవేట్ వైద్యశాలలో వైద్యం చెయించుకొని ఉన్నదంత ఊడ్చి పెట్టి వచ్చిన వారికి ఊరటగా ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయనిధేనని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు ఎరిక్షన్ బాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, పుల్లల చెరువు నాయకులు శెనగ నారయణ రెడ్డి, తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీనీవాస్, కాపునాయకులు తోటామహేశ్ నాయుడులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ సురక్ష యాప్‌పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలి

### - ఎక్సైజ్ సురక్ష గోడపత్రికను ఆవిష్కరణలో టిడిపి ఇన్చార్జి ఎరిక్షన్ బాబు





**యర్రగొండపాలెం, అక్టోబరు 26, ప్రభాతవార్త**
అక్రమ,కల్తీ మద్యం వినియోగాన్ని అరికట్టేందుకు ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌పై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని యర్రగొండపాలెం తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు సూచించారు. యర్రగొండపాలెం పట్టణం పుల్లలల చెరువు సెంటర్ లోని శ్రీ రేణుక యల్లమ్మ మద్యం దుకాణం వద్ద ఆదివారం ఎక్సైజ్, పార్టీ శ్రేణులతో కలిసి సురక్ష యాప్ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఎక్సైజ్ సురక్ష యాప్ అవగాహన కార్యాక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కల్తీ మద్యం ఏరులై పారిందని, ఆ ఐదెళ్ళ కాలంలో లెక్కకు అందనంత మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆరోపించారు. కల్తీ మద్యం లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. కల్తీ మద్యం ఘటనలను పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయడానికి ఎక్సైజ్ శాఖ సురక్ష యాప్‌ను తీసుకొచ్చిందన్నారు. ఏ స్థాయిలో వ్యక్తులైనా కల్తీ మద్యాన్ని ప్రోత్సహించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి యర్రగొండపాలెంలోని పుల్లల చెరువు సెంటర్‌లోని శ్రీరేణుక యల్లమ్మ మద్యం దుకాణాన్ని సందర్శించి యాప్ గురించి అవగాహన కల్పించారు. లైసెన్సుదారులు సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను తప్పని సరిగా స్కాన్ చేసి విక్రయించాలని తెలిపారు. ఆయనతో పాటు ఎక్సైజ్ సిఐ శ్రీనీవాసారావు, ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగల్ రెడ్డి, కాపునాయకులు తోటా మహేశ్ నాయుడు, తెలుగు యువత నాయకులు వేగినాటి శ్రీనీవాస్, గంగపాలెం నాయకులు మాగులూరి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని వారి వివాహ వేడుకలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



**రాచర్ల, అక్టోబరు 26, ప్రభాతవార్త**
రాచర్ల మండలం, చోళ్ళవీడు గ్రామంలో ఆదివారం జరిగిన బత్తిని వారి వివాహ మహోత్సవంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి నూతన వధువరులైన అజయ్ కుమార్, శ్రీ రంగ కీర్తిలను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా గ్రామానికి చెందిన బత్తిని అల్లూరయ్య కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి సాదరంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటికె యోగానంద్, మాజీ జడ్పీటీసీ బత్తిని వెంకటేశ్వర్లు, బత్తిని రాజశేఖర్, రామకృష్ణ, టీడీపీ నాయకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న ఆర్అండ్‌బి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు



**రాచర్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గంగపేట - జగ్గంబట్ల కృష్ణాపురం మధ్య దెబ్బతిన్న ఆర్అండ్‌బి రోడ్డుకు రాకపోకలకు అంతరాయం కలుగకుండా ఆర్అండ్‌బి డిఈ ఏ రాంబాబు ఆదివారం తాత్కాలిక మరమ్మతులు చేశారు. ఈ సందర్భంగా డిఈ రాంబాబు మాట్లాడుతూ రోడ్డుకు త్వరలో నిధులు మంజూరు చేయించి శాశ్వత మరమ్మతులు చేపడతామని అన్నారు. మండలంలోని అనేక ప్రాంతాల్లో తుఫాను ప్రభావం వల్ల చాలా నష్టం వాటిల్లిందని, వాటన్నింటినీ సంబంధిత అధికారులతో పాటు గిద్దలూరు ఎమ్మెల్యే కూడా పరిశీలించారని, వాటిలో అన్ని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ రాహుపరం సొసైటీ బ్యాంకు చైర్మన్ భవనం పుల్లారెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి

## లక్ష విరాళం అందించిన ఎమ్మెల్యే ముత్తుముల



**రాచర్ల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**
ఆర్మీ అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. మండలంలోని సోమిదేవిపల్లె గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డిని మండల మాజీ సైనికులు కలిసి ఆకవీడు గ్రామంలో ఆర్మీ అమరవీరుల స్మారక స్థూప నిర్మాణానికి సహకారం అందించాలని కోరగా స్పందించిన ఆయన తక్షణమే లక్ష రూపాయల విరాళాన్ని అందిస్తానని సంఘ సభ్యులకు తెలిపారు. ప్రభుత్వ పరంగా కూడా ఆర్థిక సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అడిగిన వెంటనే ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి సైనికులు, మాజీ సైనికుల సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కమిటీ ప్రెసిడెంట్ బి ప్రభుదాస్, వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామచంద్రారెడ్డి, సెక్రటరీ ఎస్ రామకృష్ణుడు, ట్రెజరర్ జి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## నీట మునిగిన మిరప పంటలను పరిశీలించిన అధికారులు



**కంభం, అక్టోబరు 26, ప్రభాతవార్త**
మండలంలోని లింగోజీపల్లి గ్రామంలో నీట మునిగిన మిరప పంటను ఉద్యానవన శాఖ అధికారిణి శ్వేత ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిరప పంట సాగుపై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో మిరపపంట మొత్తం నీట మునిగింది. విషయం తెలుసుకున్న శ్వేత లింగోజీపల్లి గ్రామం వెళ్లి పంటలను పరిశీలించారు. మిరప పొలంలో ముందుగా అధికంగా ఉన్న నీటిని బయటకు పంపించే ఏర్పాటు చేయాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మట్టి ఉన్న మట్టిని ఎగదోయాలని రైతులకు సూచించారు. మొక్కలు తేరుకున్న తర్వాత స్థూల పోషక మిశ్రమాన్ని (5గ్రా.లీటరి) సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని 2.5గ్రా.లీటరి) ఒకదాని తర్వాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2,3సార్లు పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మోంథ తుఫాను పట్ల అప్రమత్తం అయిన అధికారులు..

## ముందస్తు చర్యలకు సిద్ధం





**మార్కాపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, మోంత తుఫాను నేపథ్యంలో మార్కాపురం మండలానికి ప్రత్యేక అధికారిగా పిఎస్‌విపి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం వెంకట సత్యనారాయణను నియమించారు. ప్రత్యేక అధికారి మండల మరియు మునిసిపల్ అధికారులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించి, తుఫాను సంబంధిత ముందస్తు చర్యలపై ఆదివారం సమీక్ష చేశారు. తుఫాను ప్రభావంతో అధిక వర్షాలు పడే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, పశు, ఆస్థి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇప్పటికే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భంగా అధికారులు కొన్ని సూచనలు చేసారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినచో ప్రజలు వెంటనే కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. సచివాలయ సిబ్బంది మరియు మండల అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లో సిద్ధంగా ఉండాలి. ఇరిగేషన్ మరియు విద్యుత్ శాఖలు తుఫాను కారణంగా కలిగే ఇబ్బందులను నివారించే చర్యలు వెంటనే చేపట్టాలి. ఈ సమావేశంలో తహసీల్దార్ చిరంజీవి, మునిసిపల్ కమిషనర్ డి వి ఎస్ నారాయణ రావు , మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లుగా అర్ధాంతరంగా నిలిచిన ఇందిరమ్మ కాలనీ

### - సుమారు 2000 నిరుపేద కుటుంబాల సొంతింటి కల

### - ప్రధాన రోడ్డు కోసం ఆశగా ఎదురుచూస్తున్న కాలనీ వాసులు



**మార్కాపురం, అక్టోబరు 24, ప్రభాతవార్త**
మార్కాపురం చెన్నరాయనిపల్లి సమీపంలో మౌలిక వసతుల్లేని ఇందిరమ్మ పేజ్ 1, 2 కాలనీలు నీరు, విద్యుత్ కొంతమేరకే వచ్చాయి, రోడ్లు మాత్రం ఇంకా కలగానే మిగిలాయి. నిరుపేదలకు సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో 2007లో అప్పటి ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ పేజ్ 1, పేజ్ 2 గృహ నిర్మాణ పథకాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో సాకారం కాలేకపోతున్నాయి. మార్కాపురం పట్టణ శివారులో చెన్నరాయనిపల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ కాలనీల్లో సుమారు 2000 మంది లబ్ధిదారులకు రెండు సెంట్లకు పైగా స్థలాలు కేటాయించినా, మౌలిక వసతుల లేమితో ఇళ్ల నిర్మాణాలు 18 ఏళ్లుగా అర్ధాంతరంగా నిలిచిపోయాయి. గృహనిర్మాణ శాఖ అధికారులు ప్రారంభ దశలో లబ్ధిదారులను ఇళ్లు కట్టుకోవాలని ప్రోత్సహించగా కొందరు నిర్మాణాలు మొదలుపెట్టారు. అయితే కాలనీకి ప్రధాన రహదారి, తాగునీటి సౌకర్యం, విద్యుత్ కనెక్షన్లు లేకపోవడం వల్ల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయాయి. ప్రభుత్వాలు మారినా, కాలనీ పరిస్థితి మాత్రం మారలేదు. మొండి గోడలు, చిల్ల చెట్లు, బురదతో నిండిన రహదారులు మాత్రమే అక్కడి వాస్తవ దృశ్యమై కనిపిస్తున్నాయి. 2019లో అప్పటి ప్రభుత్వం అదే ప్రాంతంలో కొత్తగా ఇళ్లు కేటాయించడంతో కొంతమేరకు నీటి పైపులు, విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు. దీంతో దాదాపు 50 కుటుంబాలు తమ ఇళ్లు పూర్తి చేసుకుని నివసించడం ప్రారంభించాయి. అయినప్పటికీ రోడ్లు లేకపోవడం వల్ల వర్షం పడ్డప్పుడు కాలనీ ప్రజలు బయటకు రావడం కూడా కష్టంగా మారింది. బురద గుంటలు, జారుడుగుంటలు,కాలనీ ప్రజలను నిత్యం వేధిస్తున్నాయి.

**ఎమ్మెల్యే కందుల దృష్టికి పలుమార్లు సమస్యలను తీసుకెళ్ళిన కాలనీవాసులు :**
ఇందిరమ్మ కాలనీ వాసులు పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్లారు. ఎమ్మెల్యే కాలనీని పర్యటించి జిల్లా, డివిజన్ గృహనిర్మాణ శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించారు. మీరు ఇళ్లు కట్టుకోండి, మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి నివేదికను పంపించాను అని భరోసా ఇచ్చారు. గృహనిర్మాణ శాఖధికారులతో కలిసి సమగ్ర నివేదిక తయారుచేసి సంబంధిత మంత్రిత్వ శాఖకు పంపించటం జరిగిందని శాసనసభ్యులు తెలిపారు. ఆయన మాటలతో ప్రజల్లో ఆశా కిరణం మెరిపించినా, ఇంకా రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. మేము ఇళ్ళ స్థలాలు పొందాం కానీ మౌలిక వసతులు లేక ఇళ్లు కట్టుకోలేకపోతున్నాం. చెన్నరాయనిపల్లి నుంచి ప్రధాన రహదారి వేస్తే, రెండు బోర్లు వేస్తే చాలామంది ఇళ్ల నిర్మాణం చేపడతారు. అద్దె భారంతో బతుకు బండి ఈడ్చే నిరుపేదలకు ఇది పెద్ద ఊరటనిస్తుంది. అని అంటున్నారు. మార్కాపురంలో ఇలాంటి 2000 గృహాల భారీ కాలనీ మరోటి లేదు. ప్రభుత్వం ప్రధాన రోడ్డు నిర్మాణం, తాగునీటి సౌకర్యం, డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే, ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి కానున్నాయి. నిరుపేదలకు కేటాయించిన స్థలాలు నిజంగా సొంతింటి కలగా మారే రోజు కోసం కాలనీ వాసులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు.

## ఎదురెదురుగా బైకులు ఢీకొని నలుగురికి గాయాలు







**గిద్దలూరు రూరల్, అక్టోబరు 26, ప్రభాతవార్త**
ఎదురెదురుగా వస్తున్న ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో నలుగురికి గాయాలైన సంఘటన గిద్దలూరు టౌన్ మార్కెట్ యాడ్ సమీపంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు గిద్దలూరు నుండి పలుగుంటి పల్లెకు చెందిన వ్యక్తులు బైకు పై పలుగుంటి పల్లెకు వెళ్తున్న వేణు,నవీన్,వెంకటేష్ అనే వ్యక్తులు ముందుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేయడంలో తురిమెళ్ళ నుండి గిద్దలూరుకు వస్తున్న మాబు హుస్సేన్ అనే వ్యక్తి బైక్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో బస్సు మాబు హుస్సేన్ కు తగలడంతో తీవ్ర గాయాలు కాగా మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారమందించడంతో 108సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులకు ప్రథమచికిత్స చేసి అనంతరం వారిని వెంటనే గిద్దలూరు వైద్యశాలకు తరలించారు.

## సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల



**కంభం, అక్టోబరు 26, ప్రభాతవార్త**
కంభం పట్టణంలోని శ్రీ సత్య సాయి బాబా ఆలయంలో ఆదివారం నిర్వహించిన సత్యసాయిబాబా 100వ జయంతి వేడుకల్లో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయిబాబా చూపిన ప్రేమ, సేవ మార్గాలను ప్రతిఒక్కరు పాటించాలని అన్నారు. సత్య సాయిబాబాకు నిర్వహించిన ప్రత్యేక అలంకరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన హారతి ఇచ్చారు. అనంతరం సత్యసాయి జయంతి వేడుకలు సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన చిన్నారులకు ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**రాచర్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
ఈనెల 27 నుండి 29 వరకు సంభవించే ముంత తుఫాన్ ప్రభావన్ని తప్పించుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుఫాన్ తీవ్రత చాలా ప్రభావం చూపుతుందని అధిక నష్టాలు జరిగే అవకాశం ఉందని కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ఇబ్బంది పరిస్థితులు ఎదురైన తక్షణమే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని అధికారులు నిత్యం అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సంగని వారి వివాహా కార్యక్రమంలో పాల్గొన్న

## టిడిపి నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి

**గిద్దలూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణం, శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో మండలంలోని దొడ్డంపల్లె గ్రామానికి చెందిన సంగని జయరామిరెడ్డి కుమారుడు సంజీవరాయునిపేట సొసైటీ బ్యాంక్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి మరియు సాయి శృతిలకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్, మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణకు పోటెత్తిన జనం..

### - ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజలు నినాదాలు.

### - ప్రభుత్వం మెడికల్ కళాశాలగా కొనసాగించాల్సిందే...

### - మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు






**పొదిలి, ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు పోటెత్తుతున్నారు.. మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు నేతృత్వంలో నియోజకవర్గంలోని పొదిలి పట్టణంలోని 16వ వార్డులో ఆదివారం నిర్వహించిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి ప్రజలు నీరాజనాలు పలికారు. అన్నా రాంబాబును పొలిమేర నుంచే ప్రజలు పూల వర్షంతో స్వాగతించారు. ఉచిత విద్య వైద్యం అందించాల్సిన బాధ్యత నుంచి కూటమి ప్రభుత్వం తప్పు ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో 17 మెడికల్ కళాశాలను రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం ఓ విప్లవాత్మక మార్పుకు నాంది అన్నారు. మెడికల్ కళాశాల లు పూర్తయితే ఎక్కడ జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందన్న కుట్రతోనే కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తూ జీవో జారీ చేయడం దుర్మార్గం అన్నారు. ఉచిత వైద్యము విద్య ప్రజల హక్కుని వాటిని కాలరాస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటు అన్నారు. మెడికల్ కళాశాల ప్రైవేటు కారణ వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఎదురేగి స్వాగతించడం సంతోషమన్నారు. అంతకుముందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి , పలువురు నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్తీక మాస పూజలకు ముస్తాబయిన శైవ క్షేత్రాలు







**గిద్దలూరు రూరల్, అక్టోబరు 26, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణ పరిసర ప్రాంతాలలోగల శైవ క్షేత్రాలు కార్తీక మాస పూజలకు ముస్తాబయ్యాయి. కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించేందుకు ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గిద్దలూరు పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం, మండలంలోని పాపులవీడు భైరవేశ్వర స్వామి దేవస్థానం, కెఎస్ పల్లె సమీపంలోని శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయం, ముండ్లపాడు గ్రామ సమీపంలోని భవాని శంకర స్వామి దేవాలయంతోపాటు పలు ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించేందుకు సిద్ధం చేశారు. ఆలయాల్లో పూజలు నిర్వహించేందుకు భక్తులు వేకువజామునుండే రానుండడంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## మొంధా తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి,

## ప్రజలను అప్రమత్తం చేయాలి

### - అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త**
రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి "మొంధా తుఫాన్" ప్రభావం ఉండబోతుందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ఏపీ పబ్లిక్ అకౌంట్ కమిటీ సభ్యులు, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలోని రెవెన్యూ, ఎంపీడీఓలు, పోలీస్ శాఖ, ఇరిగేషన్‌శాఖ, ఆర్ అండ్‌బి, విద్యుత్ శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటికే గిద్దలూరు నియోజకవర్గంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే మొంధా తుఫాన్ ప్రభావంపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నియోజవర్గంలో ఇప్పటికే గిద్దలూరు సగిలేరు వాగు, కంభం మండలంలో గుండ్లకమ్మ వాగులు, మోస్తారుగా ప్రవహిస్తున్నాయని, వాటి ప్రవాహాలను ఉధృతిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, నియోజవర్గంలో ఎక్కడైనా పాత భవనాల్లో నివాసం ఉన్న వారిని సచివాలయ సిబ్బంది ద్వారా గుర్తించాలని, గ్రామస్థాయిలో మొంధా తుఫాన్ ప్రభావంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అధికార యంత్రాంగం అందుబాటులో ఉండాలని లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షి ంచాలన్నారు. చెరువు ఆయకట్లను కట్టడి చేసేందుకు ఇరిగేషన్ శాఖ ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని, అదే విధంగా వరద ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లో ప్రొక్లేనర్లను అందుబాటులో ఉంచాలన్నారు. అధికార యంత్రాంగం మొంధా తుఫాన్ ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రజలు తమకు ఎటువంటి సమస్య ఉన్న తక్షణమే తనకు కానీ, తన కార్యాలయ సిబ్బందికి కానీ ఫోన్ ద్వారా తెలియచేయాలని సూచించారు.

## ఫోర్జరీ డాక్యుమెంట్ కేసులో రిమాండ్

**సంతనూతలపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం చంద్రపాలెం గ్రామానికి చెందిన మల్లెల వెంకాయమ్మ డాక్యుమెంట్ ఫోర్జరీ కేసులో సంతనూతలపాడుకు చెందిన చిట్టెంశెట్టి అంకారావుకు ఒంగోలు ఫస్ట్‌క్లాస్ ఏడిఎం 14 రోజులు రిమాండ్ విధించినట్లు సంతనూతలపాడు ఎస్సై వేజెండ్ల అజయ్‌బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకాయమ్మ భర్త మల్లెల సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అజయ్‌బాబు పేర్కొన్నారు. దీనిపై అంకారావును కోర్టుకు హాజరు పరచగా నవంబర్ 7వ తేదీ వరకు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఆయన తెలిపారు.



## క్రీడాకారుడికి ఎన్ఆర్అండ్ పీఎం వాకర్స్ అసోసియేషన్ ఆర్థిక సాయం



**చీరాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

చీరాల ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రౌండ్ నందు ఈపూరి పాలెం, వీవర్స్ కాలనీకి చెందిన బేల్దారి పని చేసే అడిగోపుల సాంబశివరావు అనే 48 సంవత్సరాల మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారుడు చెన్నైలో 2025 నవంబర్ 5 నుండి 11 వరకు జరిగే 23వ ఆసియా మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలలో 100 మీ.లు, 200 మీ.లు పరుగు పందెంలో పాల్గొనుటకు ఆర్థిక సహాయం చేయమని అసోసియేషన్ సభ్యులను కోరారు. దీంతో స్పందించిన అసోసియేషన్ సభ్యులు వారు రూ.5,500 నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురు ప్రసాద్, నారాయణమూర్తి, సదా శివన్నారాయణ, బీఎస్ రవి, ముంగిర శ్రీనివాసరావు, బుల్లిబాబు, న్నిత్యానందలాల్, పొట్టి కళ్యాణరావు, బదిరి, కే.శ్రీనివాసరావు,వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన హరిజోన్ విద్యార్థులు



**వేటపాలెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో హారిజోన్ పాఠశాల 7వ తరగతి విద్యార్థులు రాము నవదీప్, కే.జాన్‌వెస్లీ జిల్లా ఆర్చరీ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎల్.రాజు, హారిజోన్ పాఠశాల సెక్రటరీ డాక్టర్ పి.రవికుమార్, ప్రిన్సిపాల్, జాతీయ స్థాయి కోచ్‌లు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. రవికుమార్ మాట్లాడుతూ విలువిద్య ఒక్క క్రీడ మాత్రమే కాకుండా మానసిక శక్తి, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఏకాగ్రత వంటి జీవన విలువలను పెంపొందించే సమగ్ర సాధన అని తెలియజేశారు. ఆటలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

## వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ



**కొనకనమిట్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న నిర్ణయాన్ని తీవ్రంగా నిరసిస్తూ చేపట్టనున్న ప్రజా ఉద్యమ పోస్టర్‌ను కొనకనమిట్ల మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరా శంకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు కామసాని వెంకటేశ్వరరెడ్డి,వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మెట్టు వెంకటరెడ్డి, నాయకులు మందలపుశ్రీనివాస్‌రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేశ్వర రెడ్డి, సానికొమ్ము వెంగళరెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు కోటపాటిబ్రహ్మారెడ్డి, మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు.

## వైకాపా ఎస్సీసెల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

## మంచికల, దాసరిలకు సన్మానం



**కొనకనమిట్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

వైకాపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా మంచికల చిన్న కోటేశ్వరరావు, దాసరి రమేష్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి పొదిలి విశ్వనాథపురం ఎస్ఎస్ఎన్ కాలేజీ సముదాయంలో ఆదివారం రాత్రి వైసీపీ నాయకులు అభిమానుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి , శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంచికల చిన్న కోటేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి ఇప్పించిన మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, జంకె వెంకటరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావటానికి కృషి చేసిన మంచి కల చిన్న కోటేశ్వరావుకు, గిద్దలూరు ఎమాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతకోట రమణారెడ్డి, ప్రభుదాసు, దార్ల డి.ఏడుకొండలు, పాస్టర్ శామ్యూల్, దర్జీల సంఘం మాజీ అధ్యక్షులు పి.చిన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల ప్రవీణ్, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## తుఫాన్ నుంచి ప్రజలను అప్రమత్తం చేయాలి

### - మండల ప్రత్యేకాధికారి సువార్త



**కొనకనమిట్ల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మొంథా తుఫాన్ నుంచి ప్రజలను అప్రమత్తం చేయాలని మండల ప్రత్యేకాధికారి సీహెచ్ సువార్త కోరారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ హాల్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. నీట మునిగే ప్రాంతాల గుర్తించి వర్షపు నీరు, మురుగు నీరు పోయేలా కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ తీగలు కిందకి ఉన్న నీటిలో పడి పోయే అవకాశం ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ తీగల వల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలన్నారు. తహసీల్దార్ ఏ.సురేష్ మాట్లాడుతూ చెరువులను అధికారులతో వెళ్లి పరిశీలించడం జరిగిందన్నారు. నీటి సంఘాల అధ్యక్షులతో మాట్లాడి అప్రమత్తత చేశామన్నారు. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సిఫ్ట్ చేయడానికి బిల్డింగ్ , సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీ రోడ్డులు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవడం హాస్టల్స్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉంటే ఆ రూమ్‌లోని పిల్లలను షిఫ్ట్ చేయడం, తాగునీటి సరఫరా లేకుండా చూడాలని, వివిధ విషయాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి డి.ఈశ్వరమ్మ, ఏఎస్సై ముళ్ళ మొహిద్దిన్, ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.శ్రీదేవి, వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు, ఎంఈఓలు డాంగే షరీఫ్, బి.నరసింహారావు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలి

**దర్శి, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా పరిధిలోని పుల్లలచెరువు, త్రిపురాంతకం, కురిచేడు, దర్శి, ముండ్లమూరు మండలాలలో ఉన్న రైతులకు ఎన్నెస్పీ ఇన్‌చార్జి డీఈ యు.విజయలక్ష్మీ పలు సూచనలు చేశారు. మొంథా తుఫాన్ కారణంగా రాబోయే 4 నుండి 5 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలియజేసిన హెచ్చరికల దృష్ట్యా నాగార్జున సాగర్ కాలువల పరిధిలోని ఆయకట్టు మునిగిపోకుండా, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాగార్జున సాగర్ కాలువల ద్వారా నీటి ప్రవహాలను తాత్కాలికంగా తగ్గించడమైంది. నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు, ఎక్కడైనా కాలువల వలన పంటలు మునిగిపోయే పరిస్థితులు గమనించినట్లయితే వెంటనే సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు సమాచారం అందించగలరని, తుఫాన్ ప్రభావం తగ్గిన వెంటనే రైతులు అవసరం మేరకు నాగార్జున సాగర్ కాలువలలో నీటి ప్రవాహాలను తిరిగి పునరుద్ధరించబడుతుంది. కావున, రైతులందరూ పైన తెలిపిన విషయాలను గమనించి నీటిపారుదల శాఖ అధికారులకు సహకరించాల్సిందిగా ఎన్నెస్పీ ఇన్‌చార్జి డీఈ యు.విజయలక్ష్మీ తెలియజేశారు.

## శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ ప్రమాణ

## స్వీకారమహోత్సవ కార్యక్రమంలో దర్శి టీడీపీ నాయకులు



**దర్శి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

శ్రీకాళహస్తి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా ఆదివారం జనసేన పార్టీ నాయకులు కొట్టేసాయి ప్రసాద్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి శ్రీకాళహస్తి వెళ్లి కొట్టే సాయి ప్రసాద్‌ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసిన దర్శి మున్సిపల్ చైర్మన్‌నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యార్డు చైర్మన్ దారం సుబ్బారావు-నాగవేణి, టీడీపీ నాయకులు కొట్టేమల్లి,తిరుమల వెంకటేశ్వర్లు(బిర్లా), దర్శి నియోజకవర్గ ఐటీడీపీ కన్వీనర్ ఎస్‌వీ రామయ్య తదితరులు ఉన్నారు.

## తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి



**దర్శి, అక్టోబర్ 16, ప్రభాతవార్త**

ఆదివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు దర్శి మండల స్పెషల్ అధికారి ఏ.గాయత్రిదేవి, డిప్యూటీ కమీషనర్, కార్మిక శాఖ, ఒంగోలు వారి ఆధ్వర్యంలో దర్శి మండలం లోని మండల స్థాయి అధికారులతో మొంథా తుఫాన్ సంసిద్ధతపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుఫాన్ ప్రభావం ఉన్నందున గ్రామాల్లోని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు. వాగులు, వంకలు, చెరువులు ఉన్న చోట్ల అధికారులు జాగ్రత్తలుతీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో దర్శి ఎంపీడీవో, దర్శి మున్సిపల్ కమీషనర్, డిప్యూటీ ఎంపీడీవో, అగ్రికల్చర్ ఆఫీస్, ఎంఈఓలు, విద్యుత్ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీకార్యదర్శులు పాల్గొన్నారు.

## మూడు రోజులు పాటు తుఫాన్ ప్రభావం

### - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసులు



**ముండ్లమూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసులు మాట్లాడుతూ మూడు రోజులు పాటు రాబోయే తుఫాన్‌పై అన్ని శాఖల అధికారులతో ఆదివారం మండల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. తుఫాను ముందు తుఫాన్ సమయంలో తుఫాన్ తర్వాత తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. రేపటి నుండి తుఫాన్ పై ప్రజలకు అవగాహన కల్పించి మైకుల ద్వారా టామ్ టామ్ ద్వారా మీడియా ద్వారా ప్రజలను అలెర్ట్ చేయమని చెప్పారు. అన్ని శాఖల వారి శాఖకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా చెప్పారు. పాఠశాలకి కూడా సెలవులు క్రటించడం జరిగిందన్నారు. వగులు, వంకలు, చెరువులు దగ్గర ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీదేవి, డిప్యూటీ ఎంపీడీవో జనార్ధన్, మండలంలోని అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బల్లికురవలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**బల్లికురవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం అక్టోబర్ 26 నాటికి బంగాళాఖాతంలో గాడ అల్పపీడనంగా, 28వ తేదీ నాటికి తీవ్ర తుఫానుగా మారే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం జిల్లాల వారీగా ప్రత్యేక సమన్వయం కోసం ఐఏఎస్ అధికారులను నియమించింది. అదే విధంగా తుఫాన్ ప్రభావిత మండలాల స్థాయిలో కమాండ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసింది. బల్లికురవలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు 9553480991 అందుబాటులో ఉంచారు.

## భవిష్యత్తు తరాల కోసం కష్టపడదాం..

### - అభివృద్ధి దిశగా అడుగులు వేయాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ మక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

అమరావతి గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో పీసీపల్లి మండలం చింతలపల్లి పంచాయతీ సర్పంచ్ దుంపా సంపూర్ణతో పాటు మరో 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల కోసం అందరం కలిసికట్టుగా కష్టపడుతూ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరడం హర్షణీయమని పేర్కొన్నారు. సర్పంచ్ దుంపా సంపూర్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి చూసి మేము టీడీపీలో చేరాలని నిర్ణయించుకున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య, ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టీడీపీ నేత షేక్ ఫిరోజ్



**కనిగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ ఆదివారం ఒంగోలులోని గోల్డెన్ రెవెన్యూఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. కనిగిరి పట్టణానికి చెందిన షేక్ నజీర్ యజ్దాని దంపతుల కుమారుడు షేక్ రషీద్ వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఫిరోజ్ వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతూ సుఖసంతోషాలతో సజీవన సాఫల్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంజి నాయుడు, వధూవరుల కుటుంబ సభ్యులు షేక్ అబ్దుల్, నజీర్, ఖాజా రసూల్, ఫిరోజ్, ఆసిఫ్, షేక్ మీరా మొహిద్దిన్, తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణని సన్మానించిన తమ్మినేని ఉమాశంకర్‌రెడ్డి

**కనిగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్‌ని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం తమ్మనేని ఉమాశంకర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. జిల్లా మున్సిపాలిటీ కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఆయన, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఉమా శంకర్‌రెడ్డికి అభినందనలు తెలియజేసి పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, తమ్మినేని సుజాత, కన్నేటి సుబ్బారెడ్డి, యాల్ల కృష్ణారెడ్డి, తమ్మనేని వెంకటరెడ్డి, ఏకుల వెంకట సుబ్బారెడ్డి, సంగటి మహేందర్‌రెడ్డి, దేవిరెడ్డి నారాయణరెడ్డి, పల్లావుల మురళీకృష్ణారెడ్డి, తమ్మినేని రమణారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఎన్నికైన కనిగిరి ఏపీఎన్జీవో తాలూకా యూనిట్ కార్యవర్గం






**కనిగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఆదివారం కనిగిరి ఏపీఎన్జీవో తాలూకా యూనిట్ ఎన్నికల పక్రియలో భాగంగా నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది. మొత్తం 16 పోస్టులకు ఒక్కో నామినేషన్ మాత్రమే రావడంతో యూనిట్ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కే.మంజేష్ ప్రకటించారు.

**ఎన్నికైన కార్యవర్గం వివరాలు ఈ విధంగా ఉన్నాయి :**



అధ్యక్షులుగా పవీ రమణారెడ్డి(ఏఎస్ఓ కనిగిరి), సెక్రటరీగా షేక్ హాజరత్ అలీ(సీనియర్ సహాయకుడు), కోశాధికారిగా బి.మల్లిఖార్జునరావు(పంచాయతీ కార్యదర్శి), ఉపాధ్యక్షులుగా కేటీవీ నరసింహారావు(సీనియర్ సహాయకుడు),డాక్టర్ బి.హను సందీప్(వైద్యాధికారి), ఎం.ఈశ్వర్‌రెడ్డి (అగ్రికల్చరల్‌అసిస్టెంట్), బి.జాన్‌బాబు(సీనియర్ సహాయకుడు), జీవీ అరవింద(పంచాయతీ కార్యదర్శి), ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ నాసర్‌వలి(వీఆర్వో), జాయింట్ సెక్రటరీలుగా పీవీసీ కిరణ్ కుమార్(పంచాయతీ కార్యదర్శి), జి.కిరణ్ కుమార్(సీనియర్ సహాయకుడు), బి.మనోహర్‌రెడ్డి(ఏహెచ్ఏ), సీహెచ్ సతీష్(వెల్ఫేర్ అసిస్టెంట్), ఎం.శివన్నారాయణ(సర్వే అసిస్టెంట్), వి.పద్మావతమ్మ(ఏఎన్ఎం), స్టేట్ కౌన్సిలర్లుగా ఎస్.రాంప్రసాద్(పంచాయతీ కార్యదర్శి), జి.రమేష్(సీనియర్ సహాయకుడు),షేక్ మస్తాన్(ఎంపీహెచ్ఎస్),డీఈసీలుఎం.రామలింగారెడ్డి(జూనియర్ సహాయకుడు),షేక్‌నాయబ్ రసూల్(ఇరిగేషన్), ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కే.శరత్‌బాబు, సెక్రటరీ ఆర్‌సీ కృష్ణారెడ్డి, పెన్షనర్స్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి, మార్కాపురం అధ్యక్షుడు శాస్త్రి, పొదిలి అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, యర్రగొండపాలెం అధ్యక్షుడు రవి తదితరులు ఎన్నికైన కొత్త కార్యవర్గ సభ్యులను అభినందించారు.

## 78 ఏళ్ల సేవా పయనం.. ఏపీటీఎఫ్ జెండా

## కింద నూతన ఉపాధ్యాయుల ఏకతా పిలుపు

### - ఘనంగా కనిగిరిలో అవగాహన సమావేశం

### - ఉపాధ్యాయ ఉద్యమాలకు ఏకమవ్వాలని నేతల పిలుపు



**కనిగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) కనిగిరి జోన్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన ఉపాధ్యాయుల కోసం అవగాహన సమావేశం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. సంఘ చరిత్ర, పోరాట పథం, ఉపాధ్యాయుల హక్కు లు, బాధ్యతలు, సేవా నియమావళి వంటి అంశాలపై నిపుణులు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వాకా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు విధుల పట్ల క్రమశిక్షణతో ఉండి, తమ హక్కులను తెలుసుకోవాలి, ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు ఉపాధ్యాయ వర్గానికి ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఉపాధ్యాయుడు సంఘ ఉద్యమాలకు తోడ్పడుతూ సంఘ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ గత 78 ఏళ్లుగా ఉపాధ్యాయుల హక్కుల సాధనలో నిరంతరం పోరాటం చేస్తోంది. ప్రభుత్వాలు ఎవరి పాలనలోనైనా సమస్యల పట్ల ఒకే విధంగా స్పందిస్తున్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఉమ్మడి ఉద్యమాల ద్వారానే విజయం సాధ్యమవుతుంది. కాబట్టి ప్రతి నూతన ఉపాధ్యాయుడు ఏపీటీఎఫ్‌లో సభ్యత్వం తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సంఘ బలానికి వెన్నెముక. సంఘ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొని విద్యారంగ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలి. ఈ సమావేశంలో జోన్ నాయకులు పొట్టెండ్ల మాలకొండయ్య, కేవీ సుబ్బయ్య, జి.రామకృష్ణ, షేక్ హుస్సేన్, హజరత్‌రెడ్డి, నజీర్, నాలి వెంకటయ్య, ఎన్.రమేష్‌బాబు, పెన్నా వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసులు, మచ్చ ప్రసాద్, షేక్ ఖాజా మస్తాన్, జేఎస్ ఆనంద్‌బాబు, కే.చెన్నయ్య, ఇండ్ల ప్రసాద్, ఒంగోలు వెంకటేశ్వర్లు, వి.నరేంద్ర , బి.రవీంద్ర, గువ్వల వెంకటేశ్వర్లు, జి.హరిబాబు, ముప్పురి రాధాకృష్ణ, తదితర మండల, జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నవంబర్ 4న నియోజకవర్గ కేంద్రాల్లో

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీలు



**పామూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

నవంబర్ 4న కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాలతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగు ర్యాలీలో పార్టీలకు అతీతంగా మండల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వైసీపీ కన్వీనర్ గంగసాని హుస్సేన్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో హుస్సేన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇందుకు సంబంధించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు పేద ప్రజలకు ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారన్నారు. చంద్రబాబు ఇవ్వాల మెడికల్ కాలేజీలను బినామీలకు కట్టబెట్టేందుకు వ్యూహం అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం విద్యను దూరం చేసే కుట్ర చేస్తుందన్నారు. ప్రకాశం జిల్లాలో రిమ్స్ కాలేజీ హాస్పిటల్‌లో పేదలకు మెరుగైన వైద్యం అందుతుంది. ఎంతో మంది పేద విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్య, వైద్యం ప్రైవేటు పరం చేస్తే పేదల భవిష్యత్తు ఏంటీ..? నవంబర్ 4న వైసీపీ తలపెట్టే ఉద్యమానికి కదలి రండి, వైఎస్సార్ సీపీ చేస్తున్న ర్యాలీకి ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాల వారు మద్దతు ఇవ్వండి అన్నారు. ఆరోగ్యశ్రీని చంద్రబాబు నాశనం చేశారని ప్రైవేటు హాస్పిటల్ వాళ్లు బిల్లులు రాక ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో పీహెచ్‌సీలు మూతపడ్డాయని డాక్టర్లు సమ్మెలో ఉంటే పరిశీలించే ప్రయత్నం చేయలేదన్నారు. వర్షాల వల్ల డయేరియా ప్రబలితే మందులు ఇచ్చే దిక్కు లేదు అన్నారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గంగసాని లక్ష్మీ, ప్రకాశం జిల్లా టీచర్ల విభాగం అధ్యక్షులు కల్లూరి రామిరెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్ల విజయభాస్కర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు చాంద్ భాషా, ముడియాల అనంతరెడ్డి, గయాజ్, కాలేషా, షేక్ రసూల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహశీల్దార్ రవిబాబు

**సంతమాగులూరు అక్టోబర్ 26 ప్రభాతవార్త**





బంగాళాఖాతంలో మొంథా తుఫాను తీవ్రమవుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహాసీల్దార్ రవిబాబు విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ తీవ్ర తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల తో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ సూచనల మేరకు తుఫాను నేపథ్యంలో అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు రవిబాబు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ శాఖల సిబ్బంది సెలవులు రద్దు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే సెలవులు ఉన్నా వారు ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మినహా మిగిలిన వారందరూ తప్పకుండా విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఈనెల 29 వరకు అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందరూ అందుబాటులో ఉండాలని తాసిల్దార్ సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాలను హరిజన గిరిజన వాడల నివాస ప్రాంతాలను ఆదివారం తాసిల్దార్ రవిబాబు స్థానిక అధికారులతో కలసి పర్యటించారు. మండలంలోని 20 గ్రామ సచివాలయాల పరిధిలో వరద సహాయక పునరావస కేంద్రాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు.

### ప్రభుత్వ సిబ్బందికి ప్రజలు సహకరించాలి

తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ సిబ్బంది తీసుకునే చర్యలకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలని తహసీల్దార్ రవిబాబు కోరారు. అత్యవసర పరిస్థితి ఉంటే తప్ప ప్రజలు ఎవరు ఇల్లు దాటవద్దని ఆయన సూచించారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కనీసం మూడు రోజులకు సరిపడా ఆహార వస్తువులు సిద్ధం చేసుకుని ఉండాలని ఆయన సూచించారు. చంటి బిడ్డలను చిన్నారులను వీధులలోకి వెళ్లకుండా చెరువులు ,కల్వర్టుల వద్దకు వెళ్ళకుండా, నీటి ప్రవాహాల్లో దిగకుండా పెద్దవారు తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పశువులకు మేతకు కూడా సిద్ధం చేసుకోవాలని, తాగు నీటిని కూడా నింపుకోవాలని ఆయన సూచించారు. మూడు రోజులపాటు పాఠశాలలకు సెలవు ప్రకటించినందున ప్రభుత్వ ప్రైవేటు వసతి గృహాల్లోని విద్యార్థులను కూడా తల్లిదండ్రుల వెంటకు చేర్చాలని ఆయన విద్యాసంస్థలకు సూచించారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రవిబాబు డిప్యూటీ తాసిల్దార్ రాఘవరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, వెలుగు ఏపీఎం హనుమంతరావు, ఎంపీడీవో జ్యోతి ర్మయి, యంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, దినేష్‌కుమార్, ఆరోగ్య, పోలీస్ శాఖ అధ్వ ర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి తుఫానుపరిస్థితుల్లో ఎదుర్కొనేందుకు అన్ని శాఖలను సిద్ధం చేశారు.

## [illegible] హైలెవల్

**బల్లికురవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



అద్దంకి - బల్లికురవ రహదారిలో అద్దంకి బ్రాంచ్ కెనాల్ 32 మైలు వద్ద అతి పురాతనమైన శిథిలావస్థకు చేరిన వంతెనను తొలగించి, రెండు కోట్ల వ్యయంతో హైలెవల్ వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రత్యేక చొరవతో ఐదు నెలల క్రితం వంతెన నిర్మాణ పనులు ఆరంభించారు. అనేక ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవడం, వర్షాల కారణంగా నిర్మాణంలో తీవ్ర జాప్యం జరిగింది. ఎట్టకేలకు నిర్మాణ పనులు పూర్తి చేసుకొని నవంబర్ 10న వంతెన ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు గుత్తేదారు వెంకయ్య తెలిపారు. ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రహదారులు, భవనాల శాఖ మంత్రి జనార్దనరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించనున్నారని ఆయన వివరించారు. ఇప్పటి వరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న అన్నదాతలకు, మండల ప్రజానీకానికి వంతెన ప్రారంభంతో ఇక్కట్లు తొలగనున్నాయి.

## వరుడిని ఆశీర్వదించిన టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

**పెద్దదోర్నాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ మౌలాలి వివాహ వేడుకలు యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని ఆశీస్సులు జల్లు కురిపించారు. ఈ మేరకు మండల కేంద్రమైన పెద్దదోర్నాలలోని బొగ్గరపు వారి కళ్యాణ మండపంలో షేక్ మౌలాలి వివాహం ఘనంగా నిర్వహించారు. గూడూరి ఎరిక్షన్‌బాబుతో పాటు టీడీపీ పెద్దదోర్నాల మండల కన్వీనర్ షేక్ మాబు, వాణిజ్య విభాగపు రాష్ట్ర కార్యదర్శి బొగ్గరపు సుబ్బరత్నం, తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ లక్ష్మయ్య, టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దొద్ద శేషాద్రి, కొప్పుల సుబ్బారెడ్డి, తిరుమల మల్లయ్య, షేక్ మౌలాలి, షేక్ రఫీ, పఠాన్ లాల్ ఖాన్, దర్శనం దేవయ్య, జనసేన మండల కన్వీనర్ కేతి వెంకట మోహన్ మురళి, టీడీపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బట్టు సుధాకర్‌రెడ్డిని పరామర్శించిన గూడూరి ఎరిక్షన్‌బాబు

**పెద్దదోర్నాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**




భుజము ఎముక విరిగి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టీఎన్‌టీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్‌రెడ్డిని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆదివారం పరామర్శించారు. ఆరోగ్య యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్నారు. గూడూరి ఎరిక్షన్‌బాబుతో పాటు దోర్నాల గ్రామ సర్పంచ్ చిత్తూరి హరిక, టీడీపీ మండల కన్వీనర్ షేక్ మాబు, వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి రావిక్రింది సుబ్బరత్నం, తెలుగు రైతు ఉపాధ్యక్షుడు జడ లక్ష్మయ్య, టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు దొద్ద శేషాద్రి, కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ ప్రభావం పై అధికారుల ప్రత్యేక సమావేశం

**కొండపి, ప్రభాతవార్త**



మొంథా తుఫానుకు ముందస్తు జాగ్రత్త చర్యలపై మండల స్థాయి మరియు గ్రామ స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఆదివారం కొండేపి మండల కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో తాసిల్దార్ ఎంపీడీవో అధికారులకు పలు సూచనలు అందించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకురావాలి గ్రామాలలో అవసరమైన అత్యవసర సామగ్రి (జెనరేటర్లు, మినీ టార్చ్‌లు, తాగునీటి సదుపాయం) సిద్ధంగా ఉంచాలి. రక్షణ కేంద్రాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా, మరియు సూపర్ క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని పారిశుద్ధ్య ఏర్పాట్లు కూడా చేయాలని సూచించారు. అత్యవసరమైన ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచి వారికి సహాయాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి భయాందోళనలు లేకుండా చూడాలన్నారు. డ్యూటీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసకుంటామన్నారు. అందరూ అధికారులు సమయానికి హాజరై, తుఫాన్ నివారణ చర్యల్లో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామాంజనేయులు తహసీల్దార్, ఎస్సై పాల్గొన్నారు.



## దేవాదాయ రెవిన్యూ భూములపై ఉన్నతాధికారుల ప్రత్యేక రివ్యూ

**అద్దంకి, అక్టోబరు 26 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండలోని ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన పరిధిలో ఆదివారం దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమీషనర్ సూర్యచంద్ర శేఖర్ అజాద్ ఆధ్వర్యంలో దేవస్థానాల భూములపై ప్రత్యేక సమీక్ష జరిగింది. ఈ సమీక్షలో దేవాదాయ భూముల రెవిన్యూ రికార్డులలో



నమోదు కాని, భూములను వెంటనే నమోదు చేయించాలని, దేవాదాయశాఖ ఆధీనంలో వున్న దేవస్థాన భూములు, రిజిస్ట్రేషన్ తయారు చేయుటకు తగు సూచనలు ఇచ్చారు. ఈ సమీక్షలో ప్రకాశం, బాపట్ల జిల్లాల సహాయ కమీషనర్‌లు సింగరకొండ దేవస్థాన సహాయ కమీషనర్ తిమ్మానాయుడుతోపాటు జిల్లాకార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.

## ఆర్కిడ్స్ మెడికల్ క్యాంపు

**అద్దంకి, అక్టోబరు 26, ప్రభాతవార్త**



మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆసియన్ వాస్ కలర్ హాస్పటల్ హైదరాబాద్ ఆధ్వర్యంలో వెరికోస్ వీనస్ క్యాంపు ఉచిత వైద్య శిబిరం ఆదివారం అద్దంకిలోని ఆర్కిడ్స్ స్కూల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సంస్థ చైర్మన్ పాకనాటి మధుసూధనరెడ్డి, వైస్ చైర్మన్ మద్ది శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ సుంకర శ్రీదేవితోపాటు పేరం సుధాకర్‌రెడ్డి, గోనుగుంట శ్రీనివాసరావు, కిరణ్ బాబు, లక్ష్మీ నారాయణ, నరసింహారెడ్డి, మల్లికార్జునరావు, కమిటీ సభ్యులు ఈ క్యాంపులో పాల్గొన్నారు.

## ప్రజలు మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా వుండాలి

**- ట్రాన్స్‌కో ఈఈ మస్తాన్‌రావు వినతి**

**అద్దంకి, అక్టోబరు 26 ప్రభాతవార్త**

రానున్న మూడు రోజులలో మొంథా తుఫాన్ తీవ్రత వుంటుందని ప్రజలు అప్రమత్తంగా వుండాలని, ఎపిసిపిడిసిఎల్ ఆపరేషన్ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుఫాన్ దృష్ట్యా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్‌ఫార్మర్‌లకు ప్రజలు దూరంగా వుండాలని, స్తంభాలు పడిపోయిన తీగలు తెగిపడిన వాటిని తాకరాదని, వెంటనే సబ్‌స్టేషన్‌లకు కాని, కంట్రోల్ రూం నంబరు 94906 11613కి లేదా 1912కు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పుస్తక పఠనంతో జ్ఞానాభివృద్ధి

**అద్దంకి, అక్టోబరు 26 ప్రభాతవార్త**



మరో గ్రంథాలయం ఉద్యమంలో భాగంగా పుస్తక పఠన కార్యక్రమం అదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పెద్దలు 50 మంది పైగా పాల్గొన్నారు. అద్దంకి పట్టణంలోని కమఠేశ్వర స్వామి దేవాలయం నందు ఈ కార్యక్రమం జరిగినది. బాల బాలికలు దినపత్రికలు చెకుముకి మ్యాగజైన్స్, నీతి కథలు, పుస్తకాలు చదివినారు.. వాటిలోని అన్ని నీతి వాక్యములు చదివి వినిపించారు. అద్దంకి పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు మాట్లాడుతూ పుస్తక పఠనం జ్ఞాన అభివృద్ధి తో పాటు ఏకాగ్రత మొదలగునవి మెరుగవుతాయని మనసుకు ప్రశాంతత చేకూరుతుంది అని త్రిమూర్తులు అన్నారు. విశ్రాంత గ్రంథ పాలకుడు సిహెచ్ సుగుణరావు మాట్లాడుతూ ఒక మంచి పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమని చిన్నప్పటినుంచి పుస్తకం పఠనం ఎంతో మంచి భవిష్యత్తును ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య జిల్లా అధ్యక్షులు కావూరు రఘు చంద్, తంగా శ్రీనివాసరావు, జ్యోతి రమేష్, ఎర్రయ్య, రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల పరిచయ కార్యక్రమం

**ఒంగోలు, ప్రభాతవార్త**



సెయింట్ థెరిస్సా హైస్కూల్ పూర్వ విద్యార్థుల 1978 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆదివారం ఒంగోలు అంజయ్య రోడ్డు లోని బీసీ భవన్ నందు పూర్వ విద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెయింట్ థెరిస్సా హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ వివిధ ఉద్యోగాలు వృత్తుల్లో ఉంటున్న మనం పూర్వ విద్యార్థుల కలయిక ద్వారా చిన్ననాటి జ్ఞాపకాలు నెమరేసుకుని ఒకరినొకరు మంచి స్నేహభావంతో మెలుగుతూ బాగా చదువుతున్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికంగా అండగా మన పూర్వి విద్యార్థులు సహకారం అందించాలని తెలిపారు. పదిమందికి ఆదర్శంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఒంగోలు సెంట్ థెరిస్సా హైస్కూల్ పూర్వ విద్యార్థులు కలయిక సందర్భంగా ఒంగోలు హౌసింగ్ బోర్డ్ లోని బొమ్మరిల్లు చిన్నారుల ఆశ్రమం నందు విద్యార్థులకు పండ్లు కాయలు తోపాటు భోజన వసతి ఏర్పాటు చేయడమైనది. సంతపేటలోని శివం వృద్ధుల శరణాలయం నందు వృద్ధులకు పండ్లు కాయలతో పాటు భోజనం ఏర్పాటు శివం సంచార వాహనం ద్వారా ఒంగోలు నగరంలో అనాథలకు పేదలకు 300 మందికి అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పసుపులేటి నరసింహారావు. కత్తినేని సుబ్బారెడ్డి. పెళ్లూరు వెంకట సుబ్బారావు. ఎడ్ల కృష్ణారెడ్డి. గుజ్జల గురవారెడ్డి. పఠాన్ గఫర్ ఖాన్. డేవిడ్ రాజు. జవహర్. తోట ప్రసాద్ రావు. కోడెల కోటయ్య. బత్తుల నాగేశ్వరరావు గజ్జల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా పెద్దరంధ్రంతో ఏర్పడిన పెద్దగచ్చులు వంతెనను పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్‌తో కూడిన అధికారులు

**సంతనూతలపాడు, అక్టోబర్ 26 ,ప్రభాతవార్త**

సంతనూతలపాడు సమీపంలో గల ఒంగలు- కర్నూలు రహదారిలో నున్న ప్రమాదకరంగా పెద్ద హోల్‌తో ఏర్పడిన పెద్దగచ్చులు వంతెనను ఆదివారం నాడు మండల స్పెషల్ అధికారి, జిల్లా మెప్మా ప్రాజెక్టుడైరెక్టర్ పి.శ్రీహరి, తహసీల్దార్ఎస్ఎల్ నారాయణరెడ్డి, ఎంపీడీవో డి.సురేష్‌బాబు, ఏఎస్ఐ జి.వెంకటరావుతో కూడిన అధికారుల బృందం పరిశీలించారు. సంతనూతలపాడు నుండి ఒంగోలు వెళ్లే రహదారిలో దెబ్బతిన్న వంతెన ఉంది. ముఖ్యంగా ఈ వంతెనకు ఒక్క పక్కన ప్రధానంగా పెద్ద రంధ్రం ఏర్పడింది. రెండో వైపు నుండి వాహనాలు వెళ్తున్నాయి. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని దెబ్బతిన్న



ఈ వంతెనను స్పెషల్ ఆఫీసర్ శ్రీహరితో కూడిన అధికారుల బృందం పరిశీలించారు. తదుపరి దీనిపై అధికారుల బృందం పరిశీలించారు. తదుపరి దీనిపై ఆర్అండ్‌బి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నాయక్, జేఈ దాసరి మాధవరావులతో స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి ఫోన్లో మాట్లాడారు. భాగా తీవ్రంగా దెబ్బతిన్న వంతెనపై సంబంధిత ఆర్అండ్‌బి అధికారులకు తెలియజేశారు. దీనిపై కోటి 12 లక్షల రూపాయల వ్యయంతో ఈ మేరకు ఎస్టిమేట్ వేసి ఈఎన్‌సీ కార్యాలయానికి పంపించినట్లు వారు ఫోన్‌లో స్పెసల్ ఆఫీసర్‌కు వివరించారు. తక్షణమే దెబ్బతిన్న వంతెన నిర్మాణం ఆవశ్యకత ఎంతైనా ఉందని స్పెషల్ ఆఫీసర్ పేర్కొన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పి.రవికుమార్, ఎంఈఓ డి.వెంకారెడ్డి, హాస్టల్ వార్డెన్స్ శ్రీనివాసరావు, రవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, మండల విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్ బీవీ కృష్ణ, ఎన్ఎస్‌పీజేఈలు కరిముల్లా, రమణారెడ్డి, మండల ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి తదితరులు స్పెషల్ ఆఫీసర్ శ్రీహరి వెంట పాల్గొని దెబ్బతిన్న వంతెనను పరిశీలించిన వారిలో ఉన్నారు.

## మురుగు దుర్వాసన మోత..!

**- పీల్చేదెట్లా.. పాచి నీళ్లలో నడిచేదెట్లా..? - ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**పెద్దదోర్నాల, అక్టోబర్ 26, ప్రభాతవార్త**





ఇది నేలకు పరిచిన గ్రీన్ తివాచీ కాదు. నీటిపై పేరుకుపోయిన పాచి. ఈ బజార్ అంతా ఆకుపచ్చ పాచి మురుగునీరే. ఎక్కడో కాదు. మండల కేంద్రమైన పెద్దదోర్నాల పట్టణం గుర్రాల ప్రసాదు వీధి. ఇక్కడ జీవన విధానం రోజు రోజుకు విరక్తి కలిగిస్తుంది. ఒక వైపు వర్షపు నీరు, ఆ నీరు వెళ్లే మార్గం లేక మురుగు నీటి దుర్వాసన మోత. దుర్వాసన పీల్చలేక, పాచి నీళ్లల్లో నడవలేక పాచిన మురుగునీరు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లుతుంది. ఆకుపచ్చ తివాచి లాగా ఉన్న ఈ నీటి నిల్వలు దోమల పెంపక కేంద్రాలుగా మారాయి. దీని వల్ల ఇళ్ల కిటికీలు మూసుకున్న మురుగు వాసన గూట్లో బంధించినట్లు ఇబ్బందికరంగా మారింది. మురుగు దుర్వాసనే శ్వాసగా మారింది. దోమలు ఇళ్లల్లో చేరి దోమపోటు భరించలేకపోతున్నాం. పాచి నీళ్లల్లో ప్రతి రోజు నడవాల్సి వస్తుంది. ప్రాణాలు రక్షించండి మహాప్రభో అంటూ ఆ ప్రాంత ప్రజలు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. చిన్నారుల నుండి వృద్ధుల వరకు చర్మవ్యాధులు, వైరల్ ఫీవర్స్, ఇన్ఫెక్షన్ బెడద, టైఫాయిడ్ మలేరియా వచ్చే అవకాశాలు ఉన్నాయని భీతిల్లుతున్నారు. అధికారులు స్పందించి మురుగునీటి నిల్వలేకుండా యుద్ధ ప్రాతిపదికన మురుగునీటి నిల్వ లేకుండా బయటకి పంపించే ఏర్పాటు చేయాలి. బ్లీచింగ్ ఫౌడర్ చల్లి, దోమలు ప్రబలకుండా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. కనుక ప్రివెన్షన్ ఇస్ బెటర్ దెన్ క్యూర్ అన్నట్లు రోగాలు రాకముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పని చేసే దగ్గరే బస చేయండి

**- మొంథా సైక్లోన్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొందాం - మండల ప్రత్యేకాధికారి**

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మొంథా తుఫాన్‌తో రానున్న 4 రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో నాగులుప్పలపాడు మండల పరిధిలో యాక్షన్ ప్లాన్ రూపొందించి అధికారులందరిని అప్రమత్తం చేయడం జరిగిందని సైక్లోన్ స్పెషల్ అధికారి, డ్వామా పీడీ గంగవరపు జోసెఫ్ కుమార్ తెలిపారు. సైక్లోన్ దృష్ట్యా అధికారులు పని చేసే దగ్గరే రాత్రి బస చేసి రిపోర్టింగ్ విషయంలో ఇబ్బంది లేకుండానే, ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలని తెలిపారు. ఆదివారం నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులతో తుఫాను పట్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యల గురించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుఫాన్ స్పెసల్ ఆఫీసర్ డ్వామా పీడీ జి.జోసెఫ్ కుమార్, ఎంపీడీవో తేళ్ళ రవికుమార్, ఎమ్మార్వో కే.ప్రవీణ్ కుమార్, ఎస్సై రజిత పాల్గొని అధికారులకు తగు సూచనలు చేశారు. తుఫాన్ ప్రభావం ఉండే గ్రామాలలో ప్రజలను అప్రమత్తం చేసి ఎటువంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాగులు, చెరువులు ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. తుఫాను ప్రభావంతో మండలంలో ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు తెలిపారు. రానున్న నాలుగు రోజులు వ్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం ఉంటే తప్ప ప్రమాదాలు చేయవద్దని పేర్కొన్నారు. గ్రామాలలో ఏదైనా సమస్య ఉన్నట్లయితే వెంటనే మండల రెవెన్యూ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ప్రవాస భారతీయులు నెప్పల సుబ్బారాయుడిని కలిసిన వైసీపీరాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మద్దిరాళ్ళపాడు గ్రామానికి చెందిన ప్రవాస భారతీయులు నెప్పల సుబ్బారాయుడుని మర్యాదపూర్వకంగా కలుసుకున్న అదే గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్. ఈ సందర్భంగా ఆయనతో స్నేహపూర్వకంగా మాట్లాడి గ్రామ అభివృద్ధి, ప్రవాస భారతీయుల పాత్రపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పాలడుగు రాజీవ్‌తో పాటు పాలడుగు సందీప్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీ స్వర్ణ అనిల్, యువ నాయకులు దాసరి తిరుపతిస్వామి, స్వర్ణ వినయ్, కాటూరి రాకాని, మాదుగుల అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ దృష్ట్యా జాగ్రత్తగా ఉండాలి - సీఐ శ్రీకాంత్‌బాబు

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త**



ప్రస్తుతం ఉన్న సముద్ర పరిస్థితి దృష్ట్యా ఎవరు కూడా సముద్రంలోకి వెళ్ళడానికి అనుమతి లేదని, అదే విధంగా సముద్ర వేటకు వెళ్లిన వారు తిరిగి రావాల్సిందిగా ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు తెలియజేశారు. ఈ విషయమై ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు నాగులుప్పలపాడు మండలం కనపర్తి గ్రామంలోని మత్స్యకారులతో సమావేశమై తుఫాన్ సందర్భంగా వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. తిరిగి సాధారణ పరిస్థితి వచ్చేంత వరకు కనపర్తి దాని అనుబంధంగా ఉన్నటువంటి గ్రామాలలో ప్రజలు సముద్ర వేటకు వెళ్లకుండా ఉండాల్సిందిగా కోరారు. అదే విధంగా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఎదుర్కోవడానికి ప్రకాశం జిల్లా పోలీసులు సన్నద్ధంగా ఉన్నామని, కనపర్తి వద్ద పోలీసు వారి ఆధ్వర్యంలో గత ఈతగాళ్లను ఏర్పాటు చేయడమైందన్నారు. అదే విధంగా కమ్యూనికేషన్ సాఫీగా జరగడానికి పోలీసు వారి వీహెచ్ఎఫ్‌సెట్‌ని కనపర్తి గ్రామం నందు గల తుఫాన్ షెల్టర్ నందు ఏర్పాటు చేయడమైంది. దీని ద్వారా కమ్యూనికేషన్ అనేది ఒంగోలు హెడ్ క్వార్టర్స్‌తో ఎటువంటి పరిస్థితులలోనైనా సాఫీగా జరగడానికి ఆస్కారం ఉంది. ఇది రౌండ్ దక్లాక్ ఉంటుందన్నారు. నేడు కార్తీక సోమవారం కావున సముద్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా భక్తులు ఎవరు కూడా సముద్ర స్నానాలు నిమిత్తం రావద్దని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎస్సై షేక్ రజియా సుల్తానా, సిబ్బంది ఉన్నారు.

## ఆటో ద్విచక్ర వాహనం ఢీ - ఇరువురికి గాయాలు

**మేదరమెట్ల, ఆక్టోబరు 26 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట కు చెందిన యువకులు బైక్‌పై చెన్నై వెళుతూ మేదరమెట్ల వద్ద



ఆటోను ఢీ కొన్నారు. ఈ సంఘటనలో మహేష్, ఆకాష్‌లకు గాయాలు అయ్యాయి. 108 వాహనంలో వీరిని అద్దంకి ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.

## మొంథా తుఫాన్ పట్ల అప్రమత్తంగా వుండాలి

**- డాక్టర్ అశోక్ కుమార్**

**అద్దంకి, అక్టోబరు 26 ప్రభాతవార్త**



రానున్న మూడు రోజులలో మొంథా తుఫాన్ తీవ్రత వుంటుందని ప్రజలు అప్రమత్తంగా వుండాలని, అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అధికారుల సూచనలను తప్పక పాటించాలని, ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.


**సామంతపూడి గ్రామ పంచాయతీ, దర్శి మండలం, ప్రకాశం జిల్లా**

**టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన**

ఆర్.సి.నెం. 02/2025 తేది: 25.10.2025

ప్రకాశం జిల్లా, దర్శి మండలం, సామంతపూడి గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ చేపల చెరువులో చేపలు వేసి పెంచి పట్టుకొనుటకుగాను 2025-26, 2026-27 మరియు 2027-28 అనగా మూడు సంవత్సరములకు టెండర్-కం-బహిరంగ వేలం తేది 04.11.2025 న ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు శ్రీయుత జిల్లా పంచాయతీ అధికారి వారి సమక్షంలో లేదా వారి అనుమతి పొందిన వారి సమక్షంలో సామంతపూడి గ్రామ సచివాలయం వద్ద టెండర్-కం-బహిరంగ వేలం పద్ధతి ద్వారా జరుపబడును.

షరతులు: 1. సామంతపూడి గ్రామ సచివాలయం వద్ద అదే రోజు రూ. 1,000/-లు చెల్లించి ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల లోపు టెండర్ ఫారం పొందవలెను. 2. పూర్తి చేసిన టెండర్ ఫారములు ... [illegible]

... 14. వేలం యొక్క కాలపరిమితి 2025-26, 2026-27 మరియు 2027-28 అనగా 3 సంవత్సరములు అనగా తేది 01.07.2025 నుండి 30.06.2028 వరకు అనగా మూడు సంవత్సరములకు మాత్రమే. 15. ప్రకృతి వైపరీత్యముల వలన జరిగిన నష్టములకు గ్రామ పంచాయతీ ఎలాంటి నష్టపరిహారం చెల్లించదు. 16. కిస్తీని పూర్తిగా పంచాయతీ షరతుల మేరకు చెల్లించి పంచాయతీ కార్యదర్శిగారి లిఖిత పూర్వకమైన ఉత్తర్వులు పొంది చెరువులో చేపలను పెంచుకొనవలెను. 17. పంచాయతీకి బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులు. 18. హెచ్చుపాటదారు అగ్రిమెంట్ చేయించుకొనవలెను. 19. టెండరు షరతులు మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలో వచ్చి తెలుసుకొనవచ్చును.

సం/- ఏ. శ్రీనువాసులు, పంచాయతీ కార్యదర్శి, సామంతపూడి గ్రామపంచాయతీ, దర్శి మండలం, ప్రకాశం జిల్లా. సెల్ నెం: 9705282132

సం/- అమరా గంగమ్మ, సర్పంచ్, సామంతపూడి గ్రామపంచాయతీ, దర్శి మండలం, ప్రకాశం జిల్లా.

27-10Pg5 9_27-10Pg5.qxd 26/Oct/25 10:46 PM Page 1



# జిఎస్‌టి మార్పులతో అందరిలో సంతోషం

## అత్యంత క్రూరంగా నిజాం పాలన
## 127వ మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ
## ఎఐ సాయంతో 11భాషల్లో ప్రసంగం

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** దసరా, దీపావళి పండుగల వేళ జిఎస్‌టి శ్లాబుల తీసుకొచ్చిన మార్పులు అన్ని వర్గాల్లో తీసుకువచ్చాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభివర్ణించారు. అలాగే ఈ సీజన్‌లో దేశీయ వస్తువుల కొనుగోళ్ల గణనీయంగా పెరిగాయన్నారు. వంట నూనె వినియోగాన్ని 10శాతం తగ్గించాలని రాసిన లేఖకు సానుకూల స్పందన వచ్చిందని ప్రధాని వెల్లడించారు. మన్‌కీ బాత్ 127వఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌లోని అంబికాపుర్‌లో గార్బేజ్ కేఫ్ వినూత్నంగా పర్యావరణానికి సేవలు అందిస్తోందని తెలిపారు. అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలను ఇచ్చి ఫుల్ మీల్స్ తినొచ్చు. మీరు కిలో వ్యర్థాలు ఇస్తే లంచ్ లేదా డిన్నర్ ఏర్పాటు చేస్తారు. అదే అరకిలో ఇస్తే అల్పాహారం ఇస్తారు. ఈ కేఫ్‌ను అంబికాపూర్ మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహిస్తోందని ప్రధాని అభినందించారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరుపుకుంటున్న ఛాత్‌పూజ మహోత్సవం గురించి, మావోయిస్టుల గురించి కూడా ప్రధాని మోడీ మన్‌కీ బాత్‌లో ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్, నక్సలిజం నిర్మూలన కోసం తీసుకున్న చర్యల కారణంగా ఈ ఏడాది పండుగలు మరింత ఉత్సాహంగా మారాయని మోడీ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ప్రతి భారతీయుడిలో గర్వాన్ని నింపిందన్నారు. ఈసారి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా దీపావళి వెలుగులు కనిపించాయని వివరించారు.

**31న రన్ ఫర్ యూనిటీలో పాల్గొనండి:** అదేవిధంగా, సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతిని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. అక్టోబర్ 31న జరగనున్న "రన్ ఫర్ యూనిటీ (ఐక్యతా పరుగు) కార్యక్రమంలో ప్రతి పౌరుడు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ భారతదేశాన్ని ఏకం చేసిన నేతగా, పరిశుభ్రత, సుపరిపాలనకు ప్రతీకగా నిలిచారని మోదీ అభివర్ణించారు. ప్రధానమంత్రి భారత జాతీయ గీతం వందేమాతరం" గురించి ప్రస్తావిస్తూ, 2025 నవంబర్ 7న ఈ గీతం 150వ వార్షికోత్సవం జరగనున్నదని తెలిపారు. ఈ అద్భుతమైన గీతాన్ని రచించిన బంకిం చంద్ర ఛటర్జీని ఆయన స్మరించారు. "వందేమాతరం మన దేశ ఆత్మను ప్రతిబింబించే గీతం, అది ప్రతి భారతీయుడిలో దేశభక్తి జ్వాలను రగిలిస్తుంది," అని మోడీ అన్నారు.

**11 భాషల్లో మోడీ ప్రసంగం:** ఈసారి మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ సందేశాన్ని ఎఐ టెక్నాలజీ సహాయంతో 11 భారతీయ భాషలలోకి అనువదించారు. అంటే మోడీ ప్రసంగం 11 భాషల్లో వినిపించింది అన్నమాట. ఈ భాషల్లో ప్రసంగం ఎఐ సహాయంతో మలయాళం, తెలుగు, కన్నడ, ఇంగ్లీష్, గుజరాతీ, బెంగాలీ, తమిళం, మరాఠీ, అస్సామీ, ఒరియాతో సహ మొత్తం 11 భాషలలో మోడీ ప్రసంగం ఒకేసారి వినిపించింది. దీని వలన దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు వారి మాతృభాషలో ప్రధాని సందేశాన్ని వినగలిగారు. పాఠ్యాంశాలను 11భాషల్లోకి అనువదించడానికి ఎఐని ఉపయోగించడాన్ని ప్రధాని ప్రశంసించారు. భవిష్యత్తులో ఎఐ కొత్త సాంకేతిక పరిజ్ఞానాలలో ప్రపంచాన్ని నడిపించగల సామర్థ్యం ఆధునిక భారతదేశానికి ఉందని ఈ చర్య ద్వారా ప్రభుత్వం ప్రదర్శించింది.

### కుమురం భీం వీరత్వం తెలుసుకోండి

నిజాం పాలనపై తెలంగాణ పోరాట వీరుడు కుమురం భీం చేసిన పోరాటాన్ని ప్రధాని మోడీ కొనియాడారు. భారత్‌ను దోచుకోవడానికి బ్రిటిష్‌పాలకులు అన్ని దోపిడీ మార్గాలను వాడారు. ఆ సమయంలో దేశభక్తి గల హైదరాబాద్ ప్రజల ప్రతిస్పందన వీరోచితంగాఉంది. బ్రిటిష్ వారు నిజాం పాలనను బలపరిచారు. నిజాం పాలన అత్యంత క్రూరంగా ఉండేది. పేదలు, గిరిజనులపై నాడు జరిగిన వేధింపులు వర్ణనా తీతం. ప్రజల భూములను స్వాధీనం చేసుకున్నారు. భారీగా పన్నులు విధించారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేస్తే వారి చేతులను నరికివేశారు. అలాంటి కష్టకాలంలో 20 ఏళ్ల కుర్రాడు ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడ్డాడు. అతడి పేరు చెప్పబోయే ముందు, ఆ కుర్రాడి వీరత్వం గురించి తెలుసుకోండి. నిజాంపై ఒక్కమాట మాట్లాడటం కూడా నేరమే భావించేకాలంలో ఆ కుర్రాడు నిజాంఅధికారి సిద్ధిఖీని బహిరంగంగానే సవాల్ చేశాడు. అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటంలో ఆ యువకుడు సిద్ధిఖీని మట్టుబెట్టాడు. అరెస్టును కూడా తప్పించుకున్నాడు. అక్కడినుంచి అతడు అసోంకు చేరుకున్నాడు. ఆయువ వీరుడి పేరు కుమురంభీం అని ప్రధాని మోడీ వివరించారు. కేవలం40యేళ్లే బతికినా, ప్రజలపై చెరగని ముద్ర వేశారనిచెప్పారు. నిజాంకు చాలా కాలంపాటు సవాలుగా నిలిచారని తెలిపారు. 1940లో నిజాం సైనికులు ఆయన్ను హత్య చేశారన్నారు. ఆయన గురించి తెలుసుకునేందుకు యువత వీలైనంత ప్రయత్నించాలని కోరుతున్నానని ప్రధాని మోడీ వెల్లడించారు. మరో ప్రముఖ గిరిజన నాయుకుడు భగవాన్ బిర్సా ముండా గురించి ప్రధాని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం, గిరిజన సమాజ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం గురించి కొనియాడారు.





# చర్చలు కొలిక్కిరాకుంటే అఫ్ఘాన్‌తో యుద్ధమే

**కరాచి, అక్టోబరు 26:** పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య సంబంధాలు అత్యంత ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య రెండో విడత శాంతి చర్చలు శనివారం ఇస్తాంబుల్‌లో ప్రారంభమయ్యాయి. అయితే, ఓవైపు శాంతి చర్చలు జరుగుతుండగానే మరోవైపు పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. చర్చలు విఫలమైతే ఆఫ్ఘనిస్థాన్‌తో బహిరంగ యుద్ధానికి దిగాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. టర్కీ, ఖతార్ దేశాల సంయుక్త మధ్యవర్తిత్వంతో ఈ చర్చలు జరుగుతున్నాయి. అక్టోబర్ 18,19 తేదీల్లో దోహాలో తొలి విడత చర్చలు జరిగాయి. తాజా చర్చల్లో ఆఫ్ఘనిస్థాన్ తరఫున ఉప అంతర్గత వ్యవహారాల మంత్రి రహమతుల్లా ముజీబ్, అనస్‌హక్కానీ పాల్గొంటుండగా, పాకిస్థాన్ నుంచి ఇద్దరు భద్రతాధికారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈచర్చల ఫలితం వెలువడే అవకాశంఉందని పాక్ రక్షణమంత్రి సియాల్‌కోట్‌లో తెలిపారు. పాకిస్థాన్‌కు చెందిన డైలీ టైమ్స్ కథనం ప్రకారం, చర్చలు విఫలమైతే ఆఫ్ఘనిస్థాన్‌తో బహిరంగ యుద్ధం తప్పదని, అయితే రెండు పక్షాలు శాంతినే కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. తమ దేశంపై దాడులకు పాల్పడుతున్న తెహ్రీక్‌ఇతాలిబన్ పాకిస్తాన్ (టీటీపీ) ఉగ్రవాద సంస్థను తమ భూభాగం నుంచి పూర్తిగా ఏరివేయాలని ఆఫ్ఘనిస్థాన్‌కు పాకిస్థాన్ గట్టిగా తేల్చిచెబుతోంది. ఈ విషయంలో ఆఫ్ఘన్ నుంచి కచ్చితమైన, ధ్రువీకరించదగిన హామీని పాక్ కోరుతున్నట్లు అక్కడి ఖిడాన్‌ఖి పత్రిక పేర్కొంది. అలాగే, చర్చల పురోగతిని పర్యవేక్షించేందుకు టర్కీ, ఖతార్‌లతో కూడిన తృతీయ పక్ష పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కూడా ఇస్లామాబాద్ ప్రతిపాదిస్తోంది. గత కొద్దివారాలుగా డ్యూరాండ్ లైన్ వద్ద ఇరు దేశాల సైనికుల మధ్య పలుమార్లు ఘర్షణలు జరగడంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి తోడు, ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ ఇటీవల ఢిల్లీలో పర్యటించడం పాకిస్థాన్‌కు ఆగ్రహం తెప్పించింది. ఈ నేపథ్యంలోనే, కునార్ నదిపై వీలైనంత త్వరగా డ్యామ్‌ల నిర్మాణం చేపట్టాలని తాలిబన్ సుప్రీంలీడర్ హిబతుల్లా అఖుంద్జాదా ఆదేశించడం ఇస్లామాబాద్‌కు కొత్త తలనొప్పిగా మారింది. పాకిస్థాన్‌లో చిత్రాల్‌నదిగా, ఆఫ్ఘనిస్తాన్‌లో కునార్‌నదిగా పిలిచే ఈనదిపై డ్యామ్‌లు నిర్మిస్తే నీటి ప్రవాహంపై ప్రభావం పడుతుందని పాకిస్థాన్ ఆందోళన చెందుతోంది.

## అమెరికా కొత్త యుద్ధాన్ని సృష్టిస్తోంది: వెనుజులా అధ్యక్షుడు మదురో



**కేరకాస్, అక్టోబరు 26:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా విషయంలో వెనుజులాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో కరీబియన్ సముద్రజలాల్లో డ్రగ్స్‌ను తరలిస్తున్న పడవలు, జలాంతర్గాములపై అగ్రరాజ్యం దాడులు ముమ్మరం చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద వాహకనౌక 'యుఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్'ను వెనుజులా సమీపానికి తీసుకెళ్లడం ద్వారా ఆ దేశంపై ఒత్తిడి తీవ్రతరం చేసింది. ఈ పరిణామాలను వెనుజులా అధ్యక్షుడు నికోలస్ మదురో తీవ్రంగా ఖండించారు. అమెరికా ప్రభుత్వం తనపై యుద్ధం చేస్తోందని ఆరోపించారు. 'ట్రంప్ యంత్రాంగం కొత్త,శాశ్వత యుద్ధాన్ని సృష్టిస్తోంది. మాదకద్రవ్యాల విషయంలో అతిశయోక్తులతో కూడిన, అసభ్యకరమైన, నేరపూరితమైన, తప్పుడు కథనాలను అల్లుతోంది. మా దేశం కొకైన్ పత్రాలను ఉత్పత్తి చేయదు' అని మదురో జాతీయ మీడియాలో ప్రసంగించారు. వెనుజులాకు చెందిన వ్యవస్థీకృత నేరాల ముఠా 'ట్రెన్ డి అరాగ్వా'కు మదురో నాయకుడని ట్రంప్ ఇటీవల ఆరోపించారు. మదురో సర్కారు ఇక రోజులు లెక్కపెట్టుకోవాలని స్వయంగా సోషల్ మీడియాలో హెచ్చరించారు. మదురో ఎన్నికను అమెరికా గుర్తించడం లేదని శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవెట్టి వెల్లడించారు.

# పాక్‌పై ట్రంప్ మళ్లీ పొగడ్తలు

**కౌలాలంపూర్, అక్టోబరు 26:** ఆసియాన్ సదస్సు కోసం కౌలాలంపూర్ చేరుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు మలేసియాలో ఘనస్వాగతం లభించింది. స్వాగతం సందర్భంగా ట్రంప్ రెడ్ కార్పెట్‌పై అనూహ్యంగా డ్యాన్స్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ట్రంప్‌తోపాటు మలేసియా అధ్యక్షుడు అన్వర్ ఇబ్రహీం కాలు కదిపారు. ఆదివారం రోజు థాయ్‌లాండ్ - కాంబోడియా దేశాలు శాంతి ఒప్పందంపై సంతకాలు చేసే కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, పాక్ ఆర్మీ చీఫ్, ప్రధానమంత్రిపై ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే, గత 8 నెలల్లో తాను ఆపిన 8 యుద్ధాల్లో థాయ్‌లాండ్- కాంబోడియా యుద్ధం కూడా ఒకటని ట్రంప్ చెప్పారు. సగటున ప్రతినెలా ఒక యుద్ధాన్ని తాను ఆపానన్నారు. పాక్ -అఫ్ఘానిస్థాన్ సైనిక ఘర్షణ ఒక్కటే మిగిలిందని, త్వరలోనే దాన్ని కూడా ఆపుతానని అమెరికా ప్రెసిడెంట్ స్పష్టం చేశారు. థాయ్‌లాండ్-కాంబోడియా యుద్ధాన్ని ఆపినందుకు గర్వంగా ఉందని, శాంతిఒప్పందంకుదిరినందున ఆ రెండుదేశాలు ఇకపై స్నేహపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు.

# కరూర్ బాధిత కుటుంబాలను నేడు కలవనున్న విజయ్

**చెన్నై, అక్టోబరు 26:** ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన విషయం అందరికీ తెలిసిందే . ఈ ఘటనలో మొత్తంగా 41 మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. విజయ్ బాధిత కుటుంబాలను కలిసేందుకు ఎంతగానో ప్రయత్నిస్తున్నారు. కానీ కేసులు, అనుమతి నిరాకరణ వల్ల జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ క్రమంలోనే మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి, పరామర్శించడానికి ఆయన ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఓ రిసార్ట్‌లో 50 గదులు బుక్ చేసి మరీ బాధిత కుటుంబాలక కోసం ప్రత్యేక బస్సులను పెట్టారు. వాటిల్లోనే వీరంతా రిసార్ట్ రానుండగా విజయ్ వారందరినీ పరామర్శించనున్నారు. విజయ్ సోమవారం చెన్నై శివార్లలోని ఒక రిసార్ట్‌లో బాధిత కుటుంబాలను కలవనున్నారు. ఈ సమావేశం కోసం టీవీకే పార్టీ ఏకంగా 50 గదులను బుక్ చేసినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ ఏర్పాటు ద్వారా బాధిత కుటుంబాల ప్రతినిధులను ఒక్కొక్కరినీ విడివిడిగా కలిసి, వారి బాధను పంచుకుని, వ్యక్తిగతంగా సానుభూతి తెలియజేయాలని విజయ్ భావిస్తున్నారు. వాస్తవానికి ఆయన నేరుగా కరూర్ వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించాలనుకున్నారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా, అలాగే శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆయన పర్యటనకు అనుమతి నిరాకరించింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులందరినీ చెన్నైకి తీసుకు వచ్చి పరామర్శించేందుకు ఈ ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నట్లు పార్టీ స్పష్టం చేసింది. మేము సమావేశ స్థలానికి చేరుకోవడానికి టీవీకే పార్టీ వారు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. మా కుటుంబాల నుంచి చాలా మంది సభ్యులు ఈ పరామర్శ కార్యక్రమానికి వెళ్తున్నామని బాధిత కుటుంబానికి చెందిన ఒక సభ్యుడు తెలిపారు.

# సతారా డాక్టర్ కేసులో సబ్ ఇన్‌స్పెక్టర్ అరెస్ట్



**సతారా, అక్టోబరు 26:** మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మహిళా డాక్టర్ ఆత్మహత్య చేసుకున్న కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆమెపై పలుమార్లు అత్యాచారం చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గోపాల్ బదానేను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో మరో నిందితుడైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్‌ను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీడ్ జిల్లాకు చెందిన ఒక మహిళా డాక్టర్ సతారాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. గురువారం రాత్రి ఫల్టాన్ పట్టణంలోని ఒక హోటల్ గదిలో ఆమె ఉరివేసుకుని విగతజీవిగా కనిపించారు. తన అరచేతిపై రాసుకున్న సూసైడ్ నోట్‌లో ఎస్ఐ గోపాల్ బదానే తనపై పలుమార్లు అత్యాచారం చేశాడని, ప్రశాంత్ బంకర్ మానసికంగా వేధించాడని ఆమె ఆరోపించారు. దీంతో పోలీసులు అత్యాచారం, ఆత్మహత్యకు ప్రేరేపణ కింద కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులు మొదట ప్రశాంత్ బంకర్‌ను పుణెలో అరెస్ట్ చేశారు. ఆ తర్వాత కొన్ని గంటలకే ఎస్సై బదానే ఫల్టాన్ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. బంకర్‌ను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం నాలుగు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఈ ఆరోపణల నేపథ్యంలో ఎస్సై బదానేను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రశాంత్ బంకర్, మృతురాలు నివాసం ఉంటున్న ఇంటి యజమాని కుమారుడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిందితులకు ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేస్తున్నారు. వేధింపుల గురించి ఆమె గతంలో చాలాసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని బంధువులు ఆరోపించారు. పోస్ట్‌మార్టం డ్యూటీలో ఉన్నప్పుడు మెడికల్ రిపోర్టులు మార్చాలంటూ కొందరు రాజకీయ నేతల నుంచి ఒత్తిళ్లు వచ్చేవని కూడా వారు తెలిపారు. ఈ కేసు ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. గతంలో ఓ సందర్భంలో బీజేపీ మాజీ ఎంపీ రంజిత్‌సింగ్ నాయక్ నింబాల్కర్ ఆమెపై ఒత్తిడి తెచ్చారని శివసేన (యూబీటీ) నేత అంబదాస్ దన్వే ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను నింబాల్కర్ ఖండించారు. ఈ కేసులోకి కావాలనే తన పేరును లాగుతున్నారని ఆయన స్పష్టం చేశారు. మృతురాలు ఒక సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, ఎండీ చేయాలని కలలు కన్నారని ఆమె బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. ఎంబీబీఎస్ కోసం తీసుకున్న రూ.3 లక్షల అప్పు కూడా ఇంకా తీర్చలేదని వారు తెలిపారు.

# మణిపూర్‌లో విజృంభిస్తున్న డెంగ్యూ



**మణిపూర్, అక్టోబరు 26:** మణి పూర్‌లో డెంగ్యూ విజృంభిస్తున్నది. అక్టోబర్ 25నాటికి ఆ రాష్ట్రవ్యాప్తంగా 3,334 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. ఇంఫాల్ వెస్ట్‌లో అత్యధికంగా 2,323 కేసులు వెలుగులోకి వచ్చాయి. ఇంఫాల్‌తూర్పులో మొత్తం 608 కేసులు నమోదయ్యాయి. మణిపూర్‌లో గత 24 గంటల్లో 69 కొత్త కేసులు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య సేవల డైరెక్టరేట్ తెలిపింది. ఇంఫాల్ వెస్ట్‌లో కొత్తగా 38 కేసులు, ఇంఫాల్ తూర్పులో 21 కొత్త కేసులను గుర్తించినట్లు పేర్కొంది. కాగా, మణిపూర్‌లోని అన్ని జిల్లాల్లో డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్‌లో 96, తౌబాల్‌లో 74, సేనాపతిలో 61, కాక్చింగ్ జిల్లాలో 45 డెంగ్యూ కేసులు నమోదై నట్లు చెప్పారు. ఉఖ్రుల్,చందేల్, తమెంగ్‌లాంగ్, టెంగ్నౌపాల్, కామ్‌జోంగ్, నోనీ, కాంగ్‌పోక్‌పి, చురచంద్‌పూర్ జిల్లాల్లో 50 కంటే తక్కువ కేసులు ఉన్నాయన్నారు. మరోవైపు జిరిబామ్, ఫెర్జావల్‌లో ఎలాంటి డెంగ్యూకేసులు నమోదు కాలేదని ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. బిష్ణుపూర్ జిల్లాలో డెంగ్యూవల్ల ఒకరు మరణించినట్లు వెల్లడించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నట్లు వివరించారు.



# ఐర్లాండ్‌ప్రధానిగా వామపక్ష స్వతంత్ర నేత కేథరీన్ కన్నోలి

**ఐర్లాండ్, అక్టోబరు 26:** ఐర్లాండ్ అధ్యక్ష ఎన్నికలలో వామపక్షవాద స్వతంత్రనేత కేథరీన్ కన్నోలి ఏకపక్షంగా ఘన విజయం సాధించారు. ఆమెకు సిన్ ఫెయిన్‌తోపాటు వామపక్ష పార్టీలన్నీ మద్దతిచ్చాయి. దాంతో ఆమె ప్రత్యర్థి, సెంటర్ రైట్ పార్టీ అయిన ఫైన్ గాయెల్ అభ్యర్థి హీథర్ హంఫ్రేయ్స్ ఘోర పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లో కేథరీన్‌కు మొదటి ప్రాధాన్య ఓట్లలోనే ఏకంగా 63 శాతం ఓట్లు దక్కాయి. హంఫ్రేయ్స్ కేవలం 29 శాతం ఓట్లతోనే సరిపెట్టుకున్నారు. కాగా బారిస్టరు అయిన కన్నోలి.. 2016 నుంచి చట్టసభ సభ్యురాలిగా ఉన్నారు. గాజాపై ఇజ్రాయెల్ దాడులను ఆమె బహిరంగంగా వ్యతిరేకించారు. ఇజ్రాయెల్‌ను టెర్రరిస్టు దేశంగా అభివర్ణించారు. రష్యాఉక్రెయిన్ యుద్ధంనేపథ్యంలో ఐరోపా కూటమి సైనికీకరణనూ తప్పుబట్టారు. ప్రస్తుతం ఐర్లాండ్ అధ్యక్షులుగా మైఖేల్ డి హిగ్గిన్స్ ఉన్నారు.

# మధ్యప్రదేశ్‌లో అక్రమ ఆయుధాల ఫ్యాక్టరీ



**భోపాల్, అక్టోబరు 26:** ఫామ్‌హౌస్‌లో గుట్టుగా ఆయుధాలు తయారు చేస్తున్నారు. గన్స్‌తో దొరికిన ఒక వ్యక్తి నుంచి సేకరించిన సమాచారంతో అక్రమ ఆయుధ ఫ్యాక్టరీపై రైడ్ చేశారు. పలు పిస్టల్స్‌తోపాటు తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మధ్యప్రదేశ్‌లోని భిండ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 21న అమల్హరి గ్రామ కూడలి సమీపంలో ఒక వ్యక్తి అక్రమంగా పిస్టల్స్ అమ్మేందుకు వేచి ఉన్నట్లు బరోహి పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్‌కు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని అతడ్ని అరెస్ట్ చేశారు. 32బోర్ పిస్టల్ ఒకటి, మూడు 315బోర్ పిస్టల్స్, మూడు లైవ్ కార్ట్రిడ్జ్‌లను స్వాధీనం చేసుకున్నారు. కాగా, ఆ వ్యక్తిని పోలీసులు ప్రశ్నించారు. దీంతో రూపవైలోని ఒక ఫామ్‌హౌస్‌ను నెలకు రూ.20,000 చొప్పున అద్దెకు తీసుకుని అక్రమంగా ఆయుధాలు తయారు చేస్తున్నట్లు బయటపడింది. ఈ నేపథ్యంలో పోలీసులు రైడ్ చేశారు. 12 దేశీయ పిస్టల్స్, మూడు లైవ్ కార్ట్రిడ్జ్‌లు, ఆయుధ తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిపుణులైన సిబ్బందిని నియమించుకుని వారికి నెలకు రూ.50,000 చొప్పున చెల్లిస్తూ ఈ తుపాకీ ఫ్యాక్టరీని పూర్తి స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఇది తెలుసుకుని పోలీసులు షాక్ అయ్యారు. పిస్టల్స్‌ను అసెంబుల్ చేస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే సెప్టెంబర్ 19 నుంచి ఈ ఫామ్‌హౌస్‌లో అక్రమంగా ఆయుధాలు తయారు చేస్తున్నారు. ఇప్పటి వరకు 22 పిస్టళ్లను తయారు చేశారు. ఇందులో ఏడు పిస్టల్స్‌ను అమ్మారు. వీటిని కొనుగోలు చేసిన ముగ్గురు వ్యక్తులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. మరికొందరి సమాచారం సేకరించారు. ప్రధాన నిందితుడైన పేరుమోసిన నేరస్తుడు పరారీలో ఉన్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. అతడ్ని పట్టుకోవడం కోసం రూ. 10,000 రివార్డు ప్రకటించారు.

# యమునా మురికినీటితో సిఎం రేఖాగుప్తా నివాసానికి ఆప్ నేతలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది కాలుష్యంపై రాజకీయ వివాదం కొనసాగుతున్నది. ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ యూనిట్ చీఫ్ సౌరభ్ భరద్వాజ్ యమునా నది నుంచి మురికి నీటిని ఒక బాటిల్‌లో సేకరించారు. ఆప్ నేతలతో కలిసి సీఎం రేఖ గుప్తా నివాసానికి చేరుకున్నారు. ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన బీజేపీ యమునా నదిని శుభ్రం చేసిందని భావిస్తే ఆ బాటిల్ లోని నీటిని సీఎం రేఖ గుప్తా తాగాలని సౌరభ్ భరద్వాజ్ సవాల్ చేశారు. ఛత్ పూజకు ముందు అబద్ధాలను బీజేపీ వ్యాప్తి చేస్తున్నదని ఆయన ఆరోపించారు. కాగా, బీజేపీ ప్రభుత్వం నెలల తరబడి శుద్ధి చేసిన తర్వాత యమునా నది నీరు ఆచారాలకు అనుకూలంగా ఉన్నదని ఢిల్లీ బీజేపీ అధికార ప్రతినిధి అనిల్ గుప్తా తెలిపారు. ఆచమనం చేసిన ఆయన ఆ నీటిని తాగారు. ఈ వీడియో క్లిప్ వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆప్ ఢిల్లీ యూనిట్ చీఫ్ సౌరభ్ భరద్వాజ్ స్పందించారు. 'బీజేపీ అబద్ధాల కారణంగా యమునా నదిని సీఎం శుభ్రం చేశారని లక్షలాది మంది పూర్వాంచల్ మహిళలు, చిన్న పిల్లలు భావిస్తారు. ఛత్ పూజ సందర్భంగా ఆ నీటిని తాగుతారు. ఆ తర్వాత ప్రాణాంతక అనారోగ్యానికి గురవుతారు' అని అన్నారు.




# తలసీమా రోగులకు హెచ్ఐవి పాజిటివ్!



**రాంచీ, అక్టోబరు 26:** జార్ఖండ్‌లోని చాయ్ బసాలో దారుణం వెలుగు చూసింది. తలసీమియా వ్యాధితో బాధపడుతున్న ఐదుగురు చిన్నారులకు హెచ్ఐవీ పాజిటివ్ నిర్ధారణ కావడం కలకలం సృష్టిస్తోంది. స్థానిక బ్లడ్ బ్యాంక్‌లో రక్తం ఎక్కించుకున్న తర్వాత తలసీమియా వ్యాధితో బాధపడుతున్న తమ ఏడేండ్ల కుమారుడికి హెచ్ఐవీ సోకిందని బాధిత కుటుంబం వైద్యాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో జార్ఖండ్ ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ నిమిత్తం ఉన్నతస్థాయి వైద్య బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ వైద్య బృందం విచారణ జరపగా, మరో నాలుగు కేసులు వెలుగులోకి వచ్చాయి. వైద్య బృందానికి నేతృత్వం వహిస్తున్న డాక్టర్ దినేశ్ కుమార్ సదర్ ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసీమియా రోగికి కలుషిత రక్తం ఎక్కించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందన్నారు. ఈ క్రమంలో బ్లడ్ బ్యాంకును పరిశీలించాం. బ్లడ్ బ్యాంకులో కొన్ని లోపాలు ఉన్నట్లు గుర్తించామని, దానిపై విచారణ చేస్తున్నామన్నారు. లోపాలను సరి చేయాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించామని డాక్టర్ దినేశ్ కుమార్ తెలిపారు.


# సంక్షిప్తంగా..



## అణుశక్తి క్షిపణిని పరీక్షించిన రష్యా

**మాస్కో, అక్టోబరు 26:** రష్యా అమ్ములపొదిలో సరికొత్త అస్త్రం వచ్చి చేరనుంది. అణుశక్తితో నడిచే 'బూరెవెస్ట్‌నిక్' క్షిపణిని విజయవంతంగా పరీక్షించినట్లు దేశాధినేత పుతిన్ ప్రకటించారు. అపరిమితమైన పరిధి కలిగిన ఈ క్షిపణి మోహరింపునకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సాయుధ దళాలను ఆదేశించారు. రష్యా సైన్యం ఇటీవల 'అణు' విన్యాసాలు నిర్వహించింది. పుతిన్ వాటిని స్వయంగా పర్యవేక్షించారు. ఈ క్రమంలోనే రష్యా చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, ఇతర సైనిక కమాండర్లతో ఆయన ఓ సమావేశంలో మాట్లాడారు. పరీక్షల సమయంలో 'బూరెవెస్ట్‌నిక్' క్రూయిజ్ క్షిపణి 15 గంటలపాటు గాల్లోనే ఉందని, 14 వేల కిలోమీటర్లు ప్రయాణించిందని తెలిపారు. అంతకుముందు సైనిక ఉన్నతాధికారులతో పుతిన్ భేటీ అయ్యారు. రష్యా సాయుధ బలగాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ జనరల్ వాలెరీ గెరాసిమోవ్ నేతృత్వంలోని కమాండర్లతో సంభాషించారు.

## పారిస్‌లో ప్రియురాలితో జస్టిన్ ట్రూడో



**ఒట్టావా, అక్టోబరు 26:** కెనడా మాజీప్రధాని జస్టిన్ ట్రూడో, అమెరికన్ పాప్‌స్టార్ కేటీ పెర్రీతో డేటింగ్ లో ఉన్నారంటూ వార్తలు వస్తున్నవేళ తాజా వారిద్దరూ కలిసి ఓపార్టీలో పాల్గొన్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పారిస్‌లోని థియేటర్ నుంచి శనివారం రాత్రి ట్రూడో కేటీపెర్రీ చేతిలో చేయి వేసుకొని బయటకు వస్తున్న దృశ్యాలు కనిపించాయి. అక్కడ జరిగిన ఓ మ్యూజికల్ షోకు వీరు హాజరైనట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కేటీ పెర్రీ 45వ పుట్టినరోజు సందర్భంగా వీరు అక్కడికి వెళ్లినట్లు సమాచారం. ఈ యేడాది జూలైలో ట్రూడో-పెర్రీలు మాంట్రియల్‌లోని ఓ రెస్టారెంట్‌లో తొలిసారి కనిపించారు. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారనే ప్రచారం మొదలైంది. ట్రూడో-కేటీలు దీనిపై ఇప్పటివరకూ స్పందించలేదు. కొద్దిరోజుల క్రితం ఓఖరీదైన నౌకపై వీరు అత్యంత సన్నిహితంగా విహరించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.


## బిష్ణోయ్ గ్యాంగ్ అనుచరుడిని భారత్‌కు రప్పించిన సిబిఐ

**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** వ్యవస్థీకృత నేరాలపై భారత ఏజెన్సీలు ఉక్కుపాదం మోపాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌తో సంబంధాలున్న కీలక గ్యాంగ్‌స్టర్ లఖ్వీందర్ కుమార్‌ను అమెరికా నుంచి భారత్‌కు దర్యాప్తు అధికారులు రప్పించారు. ఢిల్లీ విమానాశ్రయంలో అడుగుపెట్టిన వెంటనే హర్యానా పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ వెల్లడించింది. లఖ్వీందర్‌పై హర్యానాలో హత్యాయత్నం, బెదిరించి డబ్బులు వసూలు చేయడం, అక్రమ ఆయుధాలు కలిగి ఉండటం వంటి పలు తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. ఈ కేసుల నేపథ్యంలో అతడు విదేశాలకు పారిపోయాడు. దీంతో హర్యానా పోలీసులు చేసిన విజ్ఞప్తి మేరకు, సీబీఐ ఇంటర్‌పోల్ ద్వారా 2024 అక్టోబర్ 26న అతడిపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది. సీబీఐ, విదేశాంగ శాఖ, హోం మంత్రిత్వ శాఖల సమన్వయంతో అమెరికా అధికారులతో సంప్రదింపులు జరిపి లఖ్వీందర్‌ను భారత్‌కు బహిష్కరించేలా చర్యలు తీసుకున్నాయి.



## అంకెల్లోనే బిలియనీర్.. క్షణకాలంలోనే మాయం

**భోపాల్, అక్టోబరు 26:** మధ్యప్రదేశ్‌కు చెందిన నోటరీ, ప్రైవేటు స్కూలు యజమాని వినోద్ డోంగ్లే తలరాత రాత్రికి రాత్రే మారిపోయింది. ఆయన డీమ్యాట్ ఖాతాలోని ఓ కంపెనీ షేర్ల విలువ రూ.2,817 కోట్లకు చేరినట్లు చూపించింది. అయితే, ఈ ఆనందం కాసేపటికే ఆవిరైపోయింది. అప్పటి వరకు ఒక్కో షేరు రూ.2.14 కోట్లు చొప్పున 1,312 షేర్ల విలువ రూ.2,817 కోట్లుగా చూపించగా కాసేపటికే ఆ అంకెలన్నీ మాయమై పాత విలువనే చూపించాయి. ఒక్కో షేరు 63 పైసల చొప్పున రూ.826.56 పైసలుగా చూపించింది. హర్సిల్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ షేర్ల విషయంలో వినోద్ డోంగ్లేకు ఈ విచిత్ర అనుభవం ఎదురైంది. కాసేపే అయినా అంకెల్లో తను బిలియనీర్‌ను అయ్యానని వినోద్ డోంగ్లే సంతోషం వ్యక్తం చేశారు.



## ఎప్పటికైనా అమెరికా అధ్యక్షురాలినవుతా: కమలా హ్యారిస్

**వాషింగ్టన్, అక్టోబరు 26:** అమెరికా అధ్యక్ష పదవిపై మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను మరోసారి అధ్యక్ష పదవికి పోటీ చేసే అవకాశం లేకపోలేదని ఆమె పేర్కొ న్నారు. భవిష్యత్తులో అమెరికా అధ్యక్షురాలిగా ఒక మహిళ వైట్‌హౌస్‌లో ఉండడం ఖాయమని, బహుశా అది నేనే కావచ్చు అన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కమలా హారిస్ మాట్లా డుతూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ట్రంప్ ఫాసిస్ట్ ధోరణితో వ్యవహరిస్తారని హెచ్చరించానని, ఇప్పుడు అదినిరూపితమైందని ఆమె అన్నారు. నా మనవరాళ్లు వారి జీవితంలో ఖచ్చితంగా ఓ మహిళా అధ్యక్షురాలిని చూస్తారని ఆమె పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి పోటీ చేసే విషయంపై ఇంకా నిర్ణయంతీసుకోలేదని, రాజకీయాల్లో భవిష్యత్తు ఉందని ఇప్పటికీ నమ్ముతున్నానని హారిస్ పేర్కొన్నారు.

# 31 కస్టమ్స్ సుంకాల నోటిఫికేషన్లు విలీనం

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డ్ (సీబీఐసీ) 31కస్టమ్స్ డ్యూటీ నోటిఫికేషన్లను ఏకైక ఏకీకృత నోటిఫికేషన్‌గా విలీనంచేసింది. ఇది వచ్చే నెల 1 నుంచి అమల్లోకి వస్తుందని ఎక్స్ పోస్ట్‌లో తెలిపింది. సరళీకరణ, పారదర్శకత, వ్యాపారం చేయడం సులభతరంగా మార్చడంలో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు పేర్కొంది. ప్రస్తుత సుంకాల మినహాయింపులు, ప్రయోజనాలన్నీ ఈకొత్త నోటిఫికేషన్‌లో ఉన్నాయి. అదే సమయంలో ఇవన్నీ మరింత నిర్మాణాత్మకంగా, సరళంగా ఉన్నాయి. కస్టమ్స్ విధానాలను హేతుబద్ధం చేయడం లో, వీటిని పాటిం చడంలో వ్యాపారులు, కస్టమ్స్ అధికారులపై భారాన్ని తగ్గించడంలో ఈ చర్య మైలురాయి వంటిది.

27-10pg6exHMNWJQE 10_27-10pg6exHMNWJQE.qxd 26/Oct/25 11:01 PM Page 1



## తుపాన్ సమయంలో వ్యాధుల నియంత్రణకు

# మూడు అంచెల వ్యూహం!

**సంసిద్ధత, ప్రతిస్పందన, ఇతర చర్యలపై కొత్త విధానాలు**

**మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో వైద్య ఆరోగ్య శాఖ చర్యలు**



విశాఖ సముద్ర తీరప్రాంతంలో తుపాన్ హెచ్చరికలు చేస్తున్న జీవీఎంసీ అధికారులు

విజయవాడ, అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: తుపాన్ వంటి ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కొత్తగా ప్రామాణిక నిర్వహణ విధానాలు (స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్స్) రూపొందించింది. తుపాన్ రాక ముందు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రులవారీగా సంసిద్ధత ఎలా ఉండాలి? వచ్చినప్పుడు వైద్యులు ఎలా స్పందించాలి? అనంతరం వ్యాధులు ప్రజలకుండా, పునరావాస, ఇతర చర్యలు జిల్లా స్ధాయి నుంచి రాష్ట్ర స్థాయిలో తీసుకోవాలన్న దాని గురించి 7 పేజీల్లో వైద్య శాఖ వివరించింది. రాష్ట్రానికి మొంథా ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అదేశాల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పూర్వ ఉత్తర్వులను సమీక్షి ంచి, డిజాస్టర్ మేనేజ్మెంటు (విపత్తు నిర్వహణ), వాతావరణ కేంద్రం అధికారులతో సంప్రదించి రూపొందించిన ప్రామాణిక నిర్వహణ విధానాల్లో.. ప్రజల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక, ప్రాంతీయ, జిల్లా, భోదనాసుపత్రుల వరకు సంస్థాగతంగా తీసుకోవాల్సిన చర్యలు వైద్య ఆరోగ్య శాఖ వివరించింది. మంత్రి సత్యకుమార్ ఆమోదంతో వీటిని జిల్లాలకు వైద్య ఆరోగ్య శాఖ పంపింది. వీటిని తప్పకుండా అనుసరించాలని జిల్లా అధికారులకు మంత్రి సత్యకుమార్ స్పష్టంచేశారు.

### పీహెచ్సీల్లో యాంటీ స్నేక్ వీనమ్, ర్యాబిస్ వ్యాక్సిన్లు సిద్ధంగా ఉండాలి

ఆసుపత్రుల్లో అవసరాలకు సరిపడా యాంటీ బయాటిక్ మందులు, యాంటి స్నేక్ వీనమ్, 100 యాంటీ ర్యాబిస్ డోస్ లు నిల్వ ఉంచుకోవాలని తెలిపింది. ముఖ్యగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యాంటీ స్నేక్ వీనమ్ 30 వయల్స్ కనీసం 500 మందికి సరిపడా యాంటీ బయాటిక్ మందులు, ఓఆర్ఎస్ ఫ్లూయడ్స్ 500 ప్యాకెట్లు/ 200 బాటిల్స్ చొప్పున ఉండాలని స్పష్టంచేసింది. అనుపత్రుల సామర్థ్యానికి తగ్గట్లు అనుసరించాల్సిన విధానాల గురించి కొత్త ఎస్ఓపీలో వైద్య ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. అలాగే... బాధిత ప్రాంతాల్లో వైద్య శిబిరాల నిర్వహణ, అంటు వ్యాధులు ప్రబలకుండా, నీరు కలుషితం కాకుండా, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఆయా శాఖలతో సమన్వయం ఎలా ఉండాలన్న దానిపై కూడా ప్రామాణిక విధివిధానాల్లో వివరించింది.

### రాష్ట్ర నోడల్ ఆఫీసర్గా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్

ప్రకృతి వైపరీత్యాల సమయంలో రాష్ట్రంలో తీసుకోవాల్సిన చర్యలపై పర్యవేక్షణ, సమన్వయ అధికారిగా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారి వ్యవహరిస్తారు. రాష్ట్ర సర్వైలెన్స్ ఆఫీసర్ అధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఎపిడమిక్ సెల్ 24 గంటలపాటు పనిచేయాలి. తుపాన్ సమయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విపత్తు నిర్వహణ శాఖ, ఇతర శాఖల అధికారులతో రాష్ట్ర సెల్లో ఉన్న సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిస్థితుల గురించి తెలుసుకుంటూ సదరు శాఖలతో సమన్వయం చేస్తూ బాధితులకు వైద్యసేవలను చేరువ వేయాలి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎమర్జెన్సీ ఆపరేషన్స్ సెంటర్తో డిస్ట్రిక్ట్ ఎపిడమిక్ కంట్రోల్ రూం అనుసంధానం జరగాలి. భారతీయ వాతావరణ శాఖ నుంచి వచ్చే తుపాన్ హెచ్చరికలకు అనుగుణంగా ఎపిడమిక్ కేంద్రాల్లో ఉండే వారు తమ పరిధిలోని వారితో సంప్రదిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలి.

### వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలి

అనుపత్రుల్లో వైద్యులు, ఇతర పూర్తిస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండాలి. ఆయా ప్రాంతాల్లోని గర్భిణులు, వృద్దులు, అంగవైకల్యం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు కలిగిన వారి వివరాలు సిద్ధం చేసుకోవాలి. తుపాన్కు, ప్రసవ అంచనా తేదీకి మధ్య 15రోజుల వ్యవధి కలిగిన గర్భిణుల వివరాలు సిద్ధంచేసుకోవాలి. తుపాన్ హెచ్చరికలకు అనుగుణంగా కనీసం 2 రోజుల ముందు దగ్గర్లోని ఆసుపత్రులకు వీరిని తరలించేలా క్షేత్రస్థాయి సిబ్బంది చర్యలు తీసుకోవాలి. ప్రతి 50వేల జనాభాకు ఒక ఐడీఎస్పీ (సర్వైలెన్స్) అధికారిని అందుబాబులో ఉంచాలి. అనుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు, పారా మెడికల్, అంబులెన్సుల సిబ్బందిని సమన్వయం చేసుకునేలా వాట్సన్ గ్రూపులు ఏర్పాట్లు చేసుకోవాలి. సీహెచ్ఓలు, ఆశా వర్కర్లు, ఎ.ఎన్.ఎం.లు ప్రజల్లో ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి. మంచినీరు, పారిశుధ్యం, ప్రాథమిక చికిత్సల గురించి వివరించాలి. సైక్లోన్ షెల్టర్లలో ఏర్పాటుచేసే వైద్య శిబిరాల్లో ఒక వైద్యుడు, సీనియర్ నర్సు, కనీసం ఇద్దరు పారా మెడికల్ సిబ్బంది ఉండాలి. 108, 104, 102 అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇంధన సమస్య తలెత్తకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలి. తుపాన్ బాధిత ప్రాంతాల్లోని వారిని అవసరాలకు తగ్గట్లు సమీపంలోని సీహెచ్సీ వంటి ఆసుపత్రులకు తరలించేందుకు వీటిని రెడీ చేయాలి.

### వైద్య సేవలు వెంటనే అందించేలా సిద్ధంగా ఉండాలి

తుపాన్ సమయంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అప్రమత్తంగా వ్యవహరించాలి. బాధిత ప్రాంతాలను గుర్తించి రోగులకు వైద్య సేవలు అందించాలి. సైక్లోన్ షెల్టర్లలో వైద్య శిబిరాలు నిర్వహించాలి. ప్రతి 6 గంటలకు క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షి స్తూ వచ్చిన వివరాలకు అనుగుణంగా వైద్య సేవలు కొనసాగాలి. వరదలు సంభవించే ప్రాంతాల్లో బోటు క్లినిక్కులను సైతం సిద్ధంచేయాలి. మత్స్య శాఖ వారితో సంప్రదించి ఇందుకు సంబంధించిన ఏర్పాటు చేసుకోవాలి. తుఫాన్ కారణంగా నీరు కలుషితమయ్యే అవకాశాలున్నందున క్లోరిన్ మాత్రలు, జీచింగ్ పౌడరును స్థానికులకు అందించాలి. పంచాయతీ, గ్రామీణ నీటి పారుదల శాఖల సమన్వయంతో ఈ ప్రక్రియ జరగాలి. విద్యుత్తు సరఫరాకు అవరోధం ఏర్పడితే వెంటనే ఆసుపత్రుల్లో జనరేటర్ వినియోగించేలా ముందస్తు చర్యలు ఉండాలి. కనీసం 3 రోజుల పాటు జనరేటర్ వినియోగానికి తగ్గట్లు ఇంధనం నిల్వలో ఉండాలి. ర్యాపిడ్ రెస్పాన్స్ టీం (ప్రతి స్పందన)లు సిద్ధంగా ఉండాలి. జిల్లా కేంద్రం మంచి వచ్చే అదేశాలకు అనుగుణంగా అవసరమైన ప్రాంతాలకు ఈ టీంలు వెళ్లాలి. డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తిచెందకుండా తగిన చర్యలు తీసుకోవాలి.

## పాలిటెక్నిక్ సప్లిమెంటరీ పరీక్షలు వాయిదా

గుంటూరు విద్య, అక్టోబరు 26 ప్రభాతవార్త: ఈనెల 27, 28తేదీల్లో నిర్వహించాల్సిన పాలిటెక్నిక్ డిప్లొమా సప్లిమెంటరీ పరీక్షలు (సి-16,సి-20 స్కీములు) ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సూచనల మేరకు వాయిదా వేయబడినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా మరియు శిక్షణా మండలి (ఎస్బిటిఈటి -ఏపి) కార్యదర్శి తెలిపారు. వాయిదా వేసిన పరీక్షల కొత్త తేదీలు త్వరలో ప్రకటించబడతాయని, అభ్యర్థులు ఎస్బిటిఈటి అధికారిక వెబ్సైట్ ఎస్బిటిఈట్.ఏపి.జివోవి. ఇనను సందర్శించి వివరాలు తెలుసుకోవాలని కార్యదర్శి సూచించారు.

## విద్యుత్ ఉద్యోగులకు సెలవులు రద్దు



గుంటూరు, అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: మొంథా తుపాను నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో విద్యుత్ ఉద్యోగులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానం




కోవూరు (నెల్లూరు), అక్టోబరు 26 ప్రభాతవార్త: సమాజ రక్షణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోవూరు పోలీస్స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ శాంతి భద్రతల రక్షణలో అశువులు బాసిన పోలీసుల త్యాగాలు ఎనలేనివన్నారు. ఒక యూనిట్ రక్తంతో మరో ముగ్గురు ప్రాణాలను రక్షించవచ్చనే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ డీఎస్పీ జి. శ్రీనివాసరావు, సీఐలు సురేంద్రబాబు, శ్రీనివాసులురెడ్డి, కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఉన్న ఎస్సైలతో పాటు పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్రెడ్డి, ఎంపీపీ టి. పార్వతి, గ్రామ సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్రెడ్డి, సీనియర్ నాయకులు జెట్టి మదన్మోహన్రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ శ్యామ్ సుందర్రెడ్డి, బాల రవి, సీహెచ్ పెంచలయ్య, చిన్నయ్య, రమేష్ యాదవ్, ఐదు మండలాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ హయాంలో మార్కెట్ కమిటీలు నిర్వీర్యం

**మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్ విమర్శలు**

రాజమహేంద్రవరం, అక్టోబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి: వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో వ్యవసాయ మార్కెట్ కమిటీలను నిర్వీర్యం చేశారని, మురుగు కాలువలు, పంట కాలువాలలో ఒక తట్ట మట్టి కూడా తీయలేదని జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడులు ఆరోపించారు. ఆదివారం స్థానిక అల్లూరి సాంస్కృతిక కేంద్రంలో నరసాపురం మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, వైస్ చైర్మన్ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఇవ్వవలసిన రూ.1645 కోట్లు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చెల్లించిందన్నారు. ధాన్యం అమ్ముకున్న రైతుకు ఏడాది వరకు డబ్బులు చెల్లించేవారు కాదని, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటలలో రైతుల ఖాతాలో సొమ్ము జమచేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అధ్యక్షత వహించి మాట్లాడారు. చైర్మన్గా జక్కం శ్రీమన్నారాయణ ఇతర పాలకవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కమిటీ సభ్యులందరికీ బొమ్మిడి నాయకర్, పొత్తూరి రామరాజులు అభినందనలు తెలిపారు.

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్ఫూర్తితో రైతుల సంక్షేమం కోసం ఈ కమిటీ కృషి చేయాలని ప్రభుత్వ సలహాదారు ఎం ఏ షరీఫ్, విజయవాడ మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాకృష్ణ సూచించారు.

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు తోట సీత మహాలక్ష్మి, పీతల సుజాత, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరాజులు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్, డిసిఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, నిప్పులేటి తారక రామారావు, బందెల రవీంద్ర తదితరులు మాట్లాడారు. జనసేన, టీడీపీ, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున



## రక్తదానం గొప్పదానం

సంగం (నెల్లూరు), అక్టోబరు 26 ప్రభాతవార్త:సంగం మండలకేంద్రంలో పోలీసుల అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా పోలీసులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం చాలా గొప్పదానమని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఆత్మకూరు డివిజన్ పోలీసులను ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసం సమయాల్లో ప్రజలు ప్రాణాలు కాపాడే శక్తి ఒక్క రక్తదానానికి మాత్రమే ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు స్వచ్చంధంగా రక్తదానం చేసి ప్రజల ప్రాణాలు కాపాడి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఒ పావనీ, డిఎస్పి వేణుగోపాల్, తాళ్లూరు గిరినాయుడు, కాటమరెడ్డి రవీంద్రరెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు బాణా శ్రీనివాసులు రెడ్డి, సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్, టిడిపి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాసులు యాదవ్, డైరక్టర్లు పట్టాభిరామిరెడ్డి, జనార్దన్ రెడ్డి, గునుపూడి గిరి, వెంగారెడ్డిపాళెం సర్పంచ్ ఆనం ప్రసాద్రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, జెండాదిబ్బ నాయకులు పవన్, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి

**చైర్మన్ సాయి సహా 15 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం**



చైర్మన్గా సాయి, సభ్యులుగా ప్రమాణం చేయిస్తున్న ఇఓ బాపిరెడ్డి

శ్రీకాళహస్తి, అక్టోబరు 26 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మన్గా నామినేట్ చేసిన జనసేనకు చెందిన కొట్టె సాయి ప్రసాద్ ఆలయంలోని మహిమాన్విత అంజంజి వినాయకుని ఆలయం వద్ద ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీగా విచ్చేసారు. ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. ఎమ్మెల్యేలు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి, జంగాలపల్లి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, మాజీ శాసనసభ్యుడు ఎస్సివి నాయుడు హాజరయ్యారు. ఆలయంలో మహిమాన్వితమైన అంజంజి వినాయకుని ఆలయం వద్ద ప్రమాణం చేయాలని నిర్ణయించారు. దాంతో కొంత గందరగోళ పరిస్థితి చోటు చేసుకుంది. ఇక్కడ స్థలం తక్కువ కావటం అక్కడ నుంచి రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజలకు వెళ్ళు భక్తులకు అంతరాయం కల్గింది. ప్రమాణ స్వీకారం సందర్భంగా అధికారులు, పాలకుల సమన్వయ లోపం స్పష్టంగా కనబడింది. దాంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలిలో 16 మంది సభ్యులను నియమించారు. వారిలో ఈ నెల 24న బిజెపి సభ్యురాలు కోలా విశాలాక్షి, తెలుగుదేశం సభ్యులు వాకచర్ల గుర్రప్ప, గోపినాథ్, లక్ష్మమ్మ ప్రమాణం చేయగా ఆదివారం తెలుగుదేశం పార్టీకి చెందిన బీలా స్రవంతి (ఎలమంచిలి), చిన్నప్రోలు లక్ష్మినారాయణ (పుట్టపర్తి), కుసుమ కుమారి.కె (ఒంగోలు), కొమ్మనబోయిన రజని (చీరాల), కొప్పర్ల నాగరాజు (చింతలపూడి), కొమ్మురి విజయమ్మ (నెల్లూరు సిటి), రుద్రాక్షల కౌసలమ్మ (వెంకటగిరి), కల్పై సావిత్ర (రాజంపేట), పెనగలూరు హేమావతి (కడప), జనసేనకు చెందిన దండి రాఘవయ్య (శ్రీకాళహస్తి), పగడాల మురళి (తిరుపతి)లు ప్రమాణ స్వీకారం చేసారు. తెలంగాణకు చెందిన ప్రకాష్రెడ్డి ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. ఎక్స్ అఫీషియో సభ్యుడుగా ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన సంబంధం గురుకుల్కు అవకాశం కల్పించారు. కొత్త బోర్డు గతంలో పని చేసిన వాకచర్ల గుర్రప్పశెట్టి, సంబంధం గురుకుల్లు ఉన్నారు. ఆదివారం సభ్యులచే ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్రెడ్డి పర్యవేక్షణలో ఒకేసారి ప్రమాణం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గం ఆదివారం సమావేశం హాలులో మొదటి సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు ఒకరినొకరు పరిచయం చేసుకున్నారు. అలాగే కలసికట్టుగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా పరిపాలించాలని సూచించారు.

## ఆర్పిఎఫ్ నియామకాలలో మార్పులు


### రైల్వేబోర్డు గెజిట్ నోటిఫికేషన్ జారీ

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 26 ప్రభాతవార్త: భారతీయ రైల్వేలో చేపట్టబోయే ఆర్పిఎఫ్ కానిస్టేబుల్స్, సబ్ ఇన్స్పెక్టర్ నియామకాల వయోపరిమితిని శారీరక కొలతలను పెంచుతూ రైల్వేబోర్డు గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. ఇటీవల రైల్వే రక్షక దళం (ఆర్పిఎఫ్) క్యాడర్ నియామకాల ప్రక్రియను సెంట్రల్ ఆర్మ్డ్ ఫోర్సెస్లో విలీనం చేసిన విషయం తెలిసిందే. వీటికి సంబంధించి దేశవ్యాప్తంగా ఖాళీలను స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్సి) ఏటా నిర్వహించే నియామకాల ద్వారా ఆర్పిఎఫ్ ఖాళీలను సైతం ఎస్ఎస్సి భర్తీ ప్రక్రియ ద్వారా భర్తీ చేస్తారు. ఇందులో భాగంగా ఆర్పిఎఫ్ నియామకాల నిబంధనలను "ఆర్పిఎఫ్ అమెండ్మెంట్ రూల్స్ 2025" సవరిస్తూ ఈమేరకు రైల్వేబోర్డు గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. తాజాగా అమలులోకి వచ్చిన ఈవిధానం మేరకు ఎగ్జిక్యూటివ్ క్యాడర్ కానిస్టేబుల్ పోస్టుల అభ్యర్థుల వయోపరిమితి 18-23 సంవత్సరాలు గాను, ఎత్తు 170 సెంటిమీటర్లకు పెంచారు. అలాగే నాన్ ఎగ్జిక్యూటివ్ క్యాడర్ కానిస్టేబుల్ పోస్టులకు అభ్యర్థు కనీస ఎత్తును 165 సెంటిమీటర్లు. ఇక ఛాతీ కొలతలు 85/ 80 సెంటీమీటర్లు, ఈరెండు క్యాడర్లలో ఎలాంటి మార్పులు లేవు.

## కాకినాడ- మైసూరు మధ్య బై వీక్లీ ఎక్స్ప్రెస్

గుంతకల్లు రైల్వే, అక్టోబరు 26 ప్రభాతవార్త: ప్రయాణీకుల సౌకర్యార్థం రాష్ట్రంలోని కాకినాడ మైసూరుకాకినాడ మధ్య ప్రత్యేక బై వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. నెంబర్ 07033 ప్రత్యేక రైలు నవంబర్ 03 నుంచి 28 వరకు ప్రతి సోమ, శుక్రవారాల్లో కాకినాడ నుంచి బయలుదేరి మరుసటి రోజు మైసూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నెంబర్ 07034 బై వీక్లీ ఎక్స్ప్రెస్ రైలు నవంబర్ 4 నుంచి 29 వరకు ప్రతి మంగళ, శనివారాలలో మైసూరు నుండి బయలుదేరి మరుసటి రోజు కాకినాడ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో సామర్లకోట, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట్, లింగంపల్లి, వికారాబాద్, సేడం, యాద్గిర్, క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు కంటోన్మెంట్, బెంగళూరు సిటీ, కెంగేరి, మాండ్యా స్టేషన్లలో నిలుస్తాయి.

# అంకితభావంతో పనిచేద్దాం



**పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తెద్దాం**

**జనసేన కార్యకర్తల సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్**

శ్రీకాళహస్తి, అక్టోబరు 26 ప్రభాతవార్త: జనసేన పార్టీ అంటే క్రమశిక్షణకు మరో పేరు, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారు, మనందరం అంకిత భావంతో పనిచేసి పార్టీకి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్ఎస్ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జనసేన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా వచ్చారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడు తూ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందనటానికి శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా కొట్టె సాయికి వరించిందంటే ప్రతి ఒక్కరు పార్టీలో గుర్తింపుకు నిదర్శనమన్నారు. ఎక్కడ ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా వెళ్ళి సమీక్షిస్తున్నారని వివరించారు. పదవులు అవకాశాన్ని బట్టి వస్తాయని ఎవ్వరూ బాధ పడకూడదన్నారు. ఈ సమావేశంలో కార్యకర్తలు పవన్ కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. జనసేన ఎమ్మెల్యేలు జంగాలపల్లి శ్రీనివాసులు, అరవ శ్రీధర్, ప్లానింగ్ వర్కింగ్ కమిటి చైర్మన్ పగడాల మురళి, శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయి, రాజారెడ్డి, కిరణ్ రాయల్, తాతం శెట్టి నాగేంద్ర, బోర్డు సభ్యులు దండి రాఘవయ్య, గరికపాటి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్



జగ్గయ్యపేట, అక్టోబరు 26 ప్రభాతవార్త: ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఆదివారం కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ప్రముఖ సినీనటులు సుమన్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈకార్యక్రమంలో ముఖ్య, విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. పట్టణశివారులోని పివిఆర్ గార్డెన్స్ ప్రాంగణంలో తపోవన్ స్కూలు యాజమాన్యం ఆధ్వర్యంలో కరాటే గ్రాండ్ బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్ జరిగింది. సభలో ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ నేటితరం బాలలు క్రీడల్లో, ముఖ్యంగా కరాటే వంటి ఆత్మరక్షణ కళల్లో ముందుకు రావటం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ధైర్యం, ఆత్మవిశ్వాసాలను పెంపొందించటం అవశ్యమన్నారు. కార్యక్రమంలో కర్రసాము ప్రదర్శన చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ బాలలను విశేషంగా ఆకర్షించారు. స్కూలు ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ మందడపు సుధీర్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో సినీ ప్రముఖులు సుమన్ తల్వార్ మాట్లాడుతూ కరాటే ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులకు చక్కగా శిక్షణ ఇస్తున్న తపోవన్ విద్యాలయ కరాటే టీచర్ పూజను ప్రత్యేకంగా అభినందించారు. చివరగా బెల్ట్ ఎగ్జామ్లో పాల్గొన్న విద్యార్థులకు సుమన్ బెల్ట్స్, సర్టిఫికెట్లు బహూకరించారు. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోలా ప్రతాప్కుమార్, తపోవన్ విద్యాలయ డైరెక్టర్ మందడపు రాధాకృష్ణ, స్థానిక సిఐ పి వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

సిసి కెమెరాల ఏర్పాటుపై పోలీసులను అభినందించిన సుమన్ జగ్గయ్యపేట పట్టణంతోపాటు నియోజకవర్గ పరిధిలోని నాలుగు పోలీస్స్టేషన్ల పరిధిలో ప్రజల సహకారంతో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రముఖ సినీనటులు సుమన్ ప్రశంశించారు. ఆదివారం జగ్గయ్యపేట పట్టణానికి విచ్చేసిన సుమన్ పోలీసు అధికారుల అభ్యర్థనతో స్థానిక పోలీస్స్టేషన్ను సందర్శించారు. దొంగతనాలు, ఎలాంటి నేరాలు జరిగినా వాటిని రికార్డుచేసి కోర్టుకు అవసరమైన సాక్ష్యాలను, నేర పరిశోధన త్వరితగతిన పూర్తిచేసే వీలు కలుగుతుందని సుమన్ అన్నారు. ఇలా ముఖ్యమైన వీధుల్లో కెమెరాలు ఏర్పాటు చేయటం తనకు ఎంతో ఆశ్చర్యాన్ని సంతోషాన్ని కలిగించాయని స్పందన తెలియజేస్తూ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజులను అభినందించారు.

27-10P□g7exHMNWJQE 11_27-10P□g7exHMNWJQE.qxd 26/Oct/25 11:53 PM Page 1



## వాయు కాలుష్యంతో భారత్‌లో మసకబారుతున్న సూర్యుడు

# సౌరశక్తి లక్ష్యాలకు భారీ దెబ్బ

• వ్యవసాయ రంగంపైనా తీవ్ర ప్రభావం • ఆందోళన వ్యక్తం చేస్తున్న శాస్త్రవేత్తలు • సైంటిపిక్ రిపోర్ట్స్ జర్నల్‌లో కథనం



హైదరాబాద్, అక్టోబరు 26 ప్రభాతవార్త: సౌర శక్తి రంగంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలవాలని లక్ష్యాలను నిర్ణయించుకుని సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న భారత్‌కు వాతావరణ కాలుష్యం రూపంలో సరికొత్త సవాల్ ఎదురవుతోంది. గడచిన మూడు దశాబ్దాలుగా దేశ వ్యాప్తంగా సూర్యరశ్మి భూమిని తాకే సమయం (ఎండ గంటలు) క్రమంగా తగ్గుతున్నట్లు శాస్త్రవేత్తల పరిశోధనలో వెల్లడయ్యింది. వాము కాలుష్యానికి తోడు, వీటి వల్ల ఏర్పడుతున్న ధూళి, దీని కారణంగా భూమిపై సరిగ్గా వర్షించలేక ఆగిపోతున్న దట్టమైన మేఘాలు, దీనికి తోడుగా ఆయా ప్రాంతాలలోని వాతావరణ పరిస్థితులు వీటన్నింటికి కారణమని శాస్త్రవేత్తలు తేల్చారు. ఈ పరిణామాలు దేశ సౌరశక్తి లక్ష్యాలతో పాటు వ్యవసాయ రంగంపైనా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం వుందని శాస్త్రవేత్తలు ఆందోళన చెందుతున్నారు. భారత్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో పాటు వాతావరణ శాఖకు చెం దిన ఆరుగురు శాస్త్రవేత్తల బృందం నిర్వహించిన ఈ అధ్యయన వివరాలను ప్రఖ్యాత సైంటిఫిక్ రిపోర్ట్స్ జర్నల్‌లో ఇటీవల ప్రచురితమయ్యింది. బనారస్ హిందూ యూనివర్శిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ, భారత వాతావరణ శాఖకు చెందిన సైంటిస్టులు 1998 నుంచి 2018 వరకు 20 ఏళ్ల కాలంలో దేశంలోని 20 వాతావరణ కేంద్రాల నుంచి సేకరించిన డేటాను విశ్లేషించారు. ఈ విశ్లేషణలో సంచలన విషయాలను వారు వెలుగులోకి తెచ్చారు. ఈశాన్య రాష్ట్రాల్లో స్వల్ప మినహాయింపులు వున్నప్పటికీ దేశంలోని దాదాపు అన్ని ప్రాంతాలలో ఏటా సూర్యరశ్మి గంటలు తగ్గుతున్నట్లు వారి పరిశోధనలో తేలింది. ముఖ్యంగా ఉత్తర భారతంలోని అమృత్‌సర్, ఢిల్లీ, హిమాయల పర్వతాలు, తూర్పున వున్న కోల్‌కతా, పశ్చిమాన వున్న ముంబాయి, గుజరాత్ సహా ఇతర ప్రాంతాలలో ఈ తగ్గుదల అత్యధికంగా వుందని సైంటిస్టుల పరిశోధనలో తేలింది.

గాలిలో తేలియాడే అతి సూక్ష్మ ధూళి కణాలు (ఏరో సోల్స్) ఈ సమస్యకు మూల కారణంగా వారు గుర్తించారు. పరిశ్రమలు, వాహనాల నుంచి వెలువడే పొగ, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల ఏరో సోల్స్ వాతావరణంలో ఎక్కువగా చేరుతోందని వారు తేల్చారు. దీనివల్ల నీటితో నిండి వుండే మేఘాలు ఎక్కువసేపు వర్షించలేక పోతున్నాయని, దీని ఫలితంగా సూర్యరశ్మిని ఇవి మరింతగా అడ్డుకుంటున్నాయని సైంటిస్టుల పరిశోధన లో తేలింది. ఈ పరిస్థితులు దేశ సౌర విద్యుత్ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం వుందని వారంటున్నారు. వాయు కాలుష్యం వల్ల సోలార్ ప్యానెళ్ల సామర్థ్యం ఇప్పటికే గరిష్టంగా 41 శాతం తగ్గిందని, రాబోయే రోజుల్లో ఇది మరింత పెరిగే వీలుందని వారు హెచ్చరించసాగారు. దీనివల్ల ఏటా 245 మిలియన్ల నుంచి 835 మిలిమన్ డాలర్ల మేర విద్యుత్ ఉత్పత్తికి నష్టం వాటిల్లే ప్రమాదం వుందని సైంటిస్టులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో దేశంలోని అత్యంత కలుషిత ప్రాంతాలలో వరి, గోధుమ వంటి పంటల దిగుబడి 36 శాతం నుంచి 50 శాతం వరకు పడిపోయే ప్రమాదం వుందని వారంటున్నారు. 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాధక ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలని భారత్ లక్ష్యంగా చేసుకోగా తగ్గుతున్న సూర్యరశ్మి గంటల కారణంగా ఈ లక్ష్యానికి తూట్లు పడే ప్రమాదం వుందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రపంచంలోని యూరప్ దేశాలతో పా టు చైనాలోనూ ఈ సమస్య వున్నా అక్కడి కఠినమైన కాలుష్య నియంత్రణ చట్టాల వల్ల సమస్యను చాలా వరకు నియంత్రించబడ్డాయని వారంటున్నారు. భారత్‌లో ఆ తరహా చట్టాలు వస్తే తప్ప సౌరశక్తి లక్ష్యాలను సాధించడం కష్టమని సైంటిస్టులు చెబుతున్నారు.

# పరకామణి చోరీపై రిటైర్డ్ జడ్జితో విచారణ కమిటీ వేయాలి

• రవికుమార్‌పై కేసు రీరిజిస్టర్ చేయాలి • కన్నీరు పెట్టుకున్న టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి

హైదరాబాద్ (జూబ్లీహిల్స్), అక్టోబరు 26, ప్రభాత వార్త: తిరుమల తిరుపతి దేవస్థానం పరకామణిలో డాలర్ల చోరీ వ్యవహారంపై విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో విచారణ కమిటీ వేయాలని టిటిడి మాజీ ఇఒ, విశ్రాంత ఐఎఎస్ అధికారి ఎల్వీ సుబ్ర మణ్యం కోరారు. పరకామణిలో చోరీ సంఘటన, తదితర అంశాలపై పాట్నా హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డి, సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ, చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధానఅర్చకుడు రంగరాజన్, సీనియర్ న్యాయవాది, తాళ్లపాక అన్నమా చార్య వంశస్థుడు తాళ్లపాక కె.రఘువన్, సీనియర్ న్యాయవాది, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ చందర్‌రావు, విహెచ్‌పి భావ్యనగర్ క్షేత్ర కార్యదర్శి తనికెళ్ల సత్యరవికుమార్, టిడిపి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, మాజీ విజిలెన్స్ కమిషనర్, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ రంజనాకుమార్ తదితరుల తో కలిసి హైదరాబాద్‌లోని తాజ్‌డెక్కన్ లో ఆదివారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పరకామణిలోకి సేవకులు శరీరంపై ఏ వస్తువు లేకుండా వెళ్తారని, ఏదైనా ఉంటే అది హుండీలో వేస్తారన్నారు. 2012 నుంచి పరకామణి లెక్కింపులో కొన్ని మార్పులు తెచ్చా రని, విధుల్లో ఉండే సిబ్బంది అందుబాటులో లేకపోవడం వంటి సమస్యల కారణంగా భక్తులకు లెక్కింపు అవశాకం కల్పించడం ప్రారంభించారన్నారు. 2023 ఏప్రిల్ 29న పెద్ద జియ్యంగార్ కార్యాలయానికి చెందిన రవికుమార్ అనే క్లర్క్ పరకామణి విధులుకు హాజర య్యారన్నారు. రవికుమార్ 900 డాలర్లను తస్కరించినట్లు గుర్తించిన సతీష్ కుమార్ అనే విజిలెన్స్ అధికారి ఫిర్యాదు చేశారన్నారు. ఇంతటి వ్యవహారం లోక్‌అదాలత్‌లో రాజీ కుదరడం, రవికుమార్ తనకున్న ఏడు ఆస్తులను టీటీడీకి దానం చేస్తున్నట్లు ప్రకటించడం, ఈ అంశాన్ని టిటిడి ముందుగా పత్రికల్లో ప్రచురించకపోవడం తదితర అంశాలన్ని అనుమానప్రదంగా ఉన్నాయ న్నారు. పోలీసుల ఒత్తిడితో తాను రాజీకి అంగీకరించినట్లు సతీష్‌కుమార్ చెబుతుండటంతో పాటు, స్వామివారి ఆస్తులు కాపాడే ప్రక్రియ సరిగా జరగలేదన్నారు. రూ. 100 కోట్లు ఉన్న వ్యక్తి టిటిడిలో క్లర్క్‌గా పనిచేయడమేంటి? అని పాట్నా హైకోర్టు విశ్రాంత ప్రధానన్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి సంఘటన చోటుచేసుకోవడం బాధాకం ^మన్నారు. ఇలాంటి సంఘటనలు చోటుచేసు కోకుండా పాలకవర్గం జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు.

**కేసు రీరిజిస్టర్ చేయాలి: జెడి లక్ష్మీనారాయణ**

పరకామణి చోరీ వ్యవహారంలో మళ్లీ విచారణ చేపట్టాలని సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారా యణ కోరారు. రవికుమార్, అతని భార్య టిటిడికి రూ. 14 కోట్ల ఆస్తులు దానంగా ఇచ్చారని, అవి ఎక్కడి నుంచి వచ్చాయనే అంశంపై ఎక్కడ విచారణ జర గలేదన్నారు. ఈ వ్యవహారంపై మొత్తం ప్రక్రియను పున సమీక్షించాలని ఆయన కోరారు.



సమావేశంలో పాల్గొన్న జస్టిస్ నర్సింహారెడ్డి, ఎల్వీ సుబ్రమణ్యం, రంగరాజన్, భానుప్రకాశ్‌రెడ్డి, తాళ్లపాక రఘువన్, రంజనాకుమార్, తనికెళ్ల సత్య రవికుమార్

**అన్యాయంపైనే పోరాటం: భానుప్రకాశ్‌రెడ్డి**

టిటిడి పరకామణిలో చోటుచేసుకున్న డాలర్ల చోరీ తదనంతర పరిణామాలపై న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తానని టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఈ సమావేశాన్ని అడ్డుకోవడానికి చాలామంది ప్రయత్నించారని. చాలా బెదరింపు తరహా సందేశాలు వచ్చాయి. నాపై ఎంతో ఒత్తిడి తీసు కొస్తున్నారని భానుప్రకాశ్‌రెడ్డి ఉద్వేగానికిలోనై కన్నీటి పర్యంత మయ్యారు. ఈ సంఘటన తనను ఎంతో కలచి వేసిందని చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్ అన్నారు. బాధ్యు లను శిక్షించాలన్నారు. తనికెళ్ల సత్య రవికుమార్ మాట్లాడుతూ పరకామణాలో జరిగింది దొంగతనం కాదని, సామిద్రోహమన్నారు.

# దిగజారిన ఎపి, టిజి విద్యుత్ డిస్కమ్స్ రేటింగ్

• మసకబారిన రాష్ట్ర పంపిణీ సంస్థల పనితీరు • బిల్లింగ్ సామర్థ్యంలో తగ్గుదల నమోదు



హైదరాబాద్, అక్టోబరు 26, ప్రభాతవార్త: వార్షిక రేటింగ్‌లో గుజరాత్ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) అగ్రస్థానంలో కొనసాగుతుండగా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డిస్కంలు వెనుకబడి ఉన్నాయి. దేశ వ్యాప్తంగా 2023-24 వార్షిక సంవత్సరానికి సంబంధించి డిస్కంల రేటింగ్‌ను కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ ఇటీవలే విడుదల చేసింది. 2024-25 రేటింగ్స్‌ను 2026లో విడుదల చేయనుంది. తాజా డిస్కమ్‌ల రేటింగ్ ప్రకారం దేశంలోని 42 రాష్ట్రాల డిస్కంలు, 10 ప్రైవేటు డిస్కంలు, 11 రాష్ట్రాల విద్యుత్ శాఖలకు సంబంధించి పనితీరును పరిశీలించిన కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ పంపిణీ సంస్థలు దిగజారినట్లు తేల్చింది. ప్రధానంగా ఈ హబ్‌గా ఎదుగుతున్న హైదరాబాద్ పరిధిలోని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ పనితీరు మసగబారుతోందనేది రేటింగ్‌లో వెల్లడవుతోంది. ఈ 13వ వార్షిక ఇంటిగ్రేటెడ్ రేటింగ్‌లో మొత్తంగా 63 డిస్కంల్లో 21 సంస్థలు వాటి రేటింగ్‌ను మెరుగుపరచుకున్నాయి.

మరో 29 డిస్కంలు అప్పటి వరకూ ఉన్న వాటి రేటింగ్‌ను నిలుపుకొన్నాయి. అయితే 13 పంపిణీ సంస్థల గ్రేడ్ పడిపోయింది. ఇక గుజరాత్ డిస్కంలు ఎ+ స్థానాన్ని నిలుపుకొన్నాయి. ఇలా ఈ అగ్రశ్రేణి రేటింగ్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన 11 డిస్కంలు ఉన్నాయి. ఇందులో గుజరాత్ నుండి 4 డిస్కంలు, ఒడిశా నుండి 3, హర్యానా నుండి 2, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లోని ఒక్కొక్క డిస్కం ఉన్నాయి. తెలంగాణకు సంబంధించి సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎస్పీడీసీఎల్) ఇప్పటి వరకూ సి గ్రేడ్‌లో ఉండగా, అది ఈ రేటింగ్‌లో సి-కు పడిపోయింది. ఈ సంస్థ 53,325 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను విక్రయించి తద్వారా 4,466 కోట్ల రూపాయల మేర ఆదాయాన్ని ఆర్జించింది. అయితే సేకరణ సామర్థ్యం 83.82 శాతం నుండి 88.18 శాతానికి పెరగడంతో సాంకేతిక, వాణిజ్య నష్టాలు (ఎటి అండ్ సి) 22.19 నుండి 20 శాతానికి తగ్గింది. ఇదే సమయంలో బిల్లింగ్ సామర్థ్యం 92.83 శాతం నుండి 90.73 శాతానికి తగ్గింది. ఎన్పీడీసీఎల్ కూడా సి కేటగిరి నుండి సి- కు తగ్గింది. ఆ కంపెనీ 21,063 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను విక్రయించి 2,317 కోట్ల రూపాయలను సంపాదించింది. ఎటి అండ్ సి నష్టాలు కూడా 22.19 నుండి 20 శాతానికి తగ్గాయి. బిల్లింగ్ సామర్థ్యం 92.83 నుండి 90.73 శాతానికి తగ్గింది.

ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ 2024లో ఎ నుండి బి కి తగ్గింది. 27,347 మిలియన్ యూనిట్ల విద్యుత్ విక్రయించగా, సేకరణ సామర్థ్యం 100 నుండి 95.46 శాతానికి తగ్గడం వల్ల సాంకేతిక, వాణిజ్య నష్టాలు 5.94 నుండి 10.41 శాతానికి భారీగా పెరిగాయి. బిల్లింగ్ సామర్థ్యం కూడా 94.06 నుండి 93.85 శాతానికి పడిపోయింది. ఇక సెంట్రల్ పవర డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్‌కు బి ఉండే గ్రేడ్ సి కి పడిపోయింది. సాంకేతిక, వాణిజ్య నష్టాలు 10.33 నుండి 11.37 శాతానికి పెరగ్గా, బిల్లింగ్ సామర్థ్యం 91.98 నుండి 92 శాతానికి మెరుగుపడింది. బి- ఉండే సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ సి కి తగ్గిపోయింది. సేకరణ సామర్థ్యం 100 నుండి 93.6 శాతానికి తగ్గడం వల్ల సాంకేతిక, వాణ్యి నష్టాలు 8.08 నుండి 13.95 శాతానికి భారీగా పెరిగింది.

## దేశంలో 22 నకిలీ యూనివర్సిటీలు




న్యూఢిల్లీ, అక్టోబరు 26: దేశంలో మొత్తం 22 నకిలీ ఫేక్ యూనివర్సిటీలు ఉన్నాయని 'యూని వర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) హెచ్చరించింది. ఢిల్లీలోని కోట్లా ముబారక్‌పూర్‌లోగల ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్ సంస్థ విషయంలో యూజీసీ మరోసారి హెచ్చరికలు చేసింది. ఆ యూనివర్సిటీ అనుమతులు లేని డిగ్రీ కోర్సులను నిర్వహిస్తోందని పేర్కొంది. ఆ సంస్థ జారీచేసే డిగ్రీలకు ఎలాంటి విలువ లేదని తెలిపింది. అసలు ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన ఏ చట్టాలకు లోబడి ప్రారంభించ లేదని యూజీసీ స్పష్టం చేసింది. యూజీసీ డేటా ప్రకారం దేశంలో 22 గుర్తింపులేని యూనివర్సిటీలను నిర్వహిస్తున్నారని తేలింది. వీటిల్లో 9 దేశ రాజధాని ఢిల్లీలో ఉన్నాయి. వాటిలో ఐదు ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉండగా మిగిలినవి కేరళ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరిల్లో నిర్వహిస్తున్నట్లు యూజీసీ గణాంకాలు చెబుతున్నాయి. ఢిల్లీలోని విద్యార్థులను మాయచేసి ఈ విశ్వవిద్యాలయాలు ఆకర్షిస్తున్నాయి. తమ సంస్థలకు పేర్లుపెట్టే సమయంలో 'నేషనల్', టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ వంటి పదాలు వాడుతున్నారు.

ఇక యూపీలో విద్యాపథ్, పరిషద్, ఓపెన్ యూనివర్సిటీలాంటి పదాలను వినియోగిస్తున్నారు. విద్యార్థులు ఏదైనా సంస్థలో చేరే సమయంలో దాని పేరు సెక్షన్ 2 (ఎఫ్) లేదా 3 కింద యూజీసీ గుర్తించిన జాబితాలో ఉందో లేదో చెక్ చేసుకోవాలి. ఇక ఏఐసీటీఈ, పీసీఐ, ఎన్‌ఎంసీ వంటి కౌన్సిల్స్ నుంచి ఆయా సంస్థల్లో ఏ కోర్సుల నిర్వహణకు అనుమతులు లభించాయో సరిచూసుకోవాలి.

## 111 ఆదివాసీ జంటలకు ఒకే వేదికపై పెళ్లిళ్లు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 26, ప్రభాతవార్త: అడవులను నమ్ముకొని జనజీవనానికి దూరంగా జీవిస్తున్న ఆదివాసీలను ఒక్క చోటుకు చేర్చి సాంప్రదాయ పద్ధతులను పాటిస్తూ ఒకే వేదికపై 111 మందికి సామూహిక వివాహాలు జరిపించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వనవాసి కళ్యాణ పరిషత్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో చెంచు గిరిజన యువతి యువకులకు 111 జంటలకు సామూహిక వివాహ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్యఅతిథులుగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైకోర్టు జడ్జ్ టీ మాధవి దేవి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఆదివాసి కళ్యాణ ఆశ్రమం అఖిల భారత కార్యకారిణి ఇండోర్‌కు చెందిన రేఖ నాగర్, ప్రాంత అధ్యక్షులు కాట్రాజు వెంకటయ్య, శ్రీశ్రీశ్రీ అంబత్రాయ క్షేత్ర పీఠాధిపతి అదిత్య పర శ్రీ స్వామిలు సామూహిక వివాహాలు చేసుకున్న దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ అడవి బిడ్డల వివాహానికి హాజరుకావడం ఆనందంగా ఉందని ఈ ప్రాంత చెంచు గిరిజనులను మరొకసారి కలుసుకుంటానని గవర్నర్ అన్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ ప్రకారం ఆదివాసీల వివాహాలు జరిపించడం అభినందనీయమని నిర్వాహకులను ఆయన అభినందించారు.



నూతన వధువరులకు వివాహ ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

హైకోర్టు జడ్జ్ టి.మాధవి దేవి మాట్లాడుతూ సామూహిక వివాహాలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం సామూహిక వివాహాలు చేసుకున్న నూతన వధువరులకు వివాహ సర్టిఫికెట్లను గవర్నర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కళ్యాణ పరిషత్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఉడతనూరి లింగయ్య, తెలంగాణ ఆదివాసి మహిళ ప్రముఖ గుర్రం శంఖులత, ఆర్‌ఎస్‌ఎస్ బాధ్యులు ఏమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రాజు, భాస్కరాచారి, అధికారులు ఉన్నారు.



సహస్ర దీపాలంకరణలో భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు

## దుర్గమ్మవారి ఆలయంలో భక్తుల రద్దీ

### వేదోక్తంగా సహస్ర లింగార్చన, కార్తీకమాస పూజలు



ఇంద్రకీలాద్రి, అక్టోబరు 26 ప్రభాతవార్త: శ్రీ కనకదుర్గ అమ్మ వారి ఆలయంలో ఆదివారం సంద ర్భంగా భక్తుల రద్దీ పెరిగింది. ఈఓ వికె శీనా నాయక్ అధికారులకు సూచనలు చేస్తూ భక్తులకు త్వరి తంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. శ్రీ మల్లేశ్వర స్వామివారి ఆలయంవద్ద జరిగిన సహస్ర దీపాలంకరణలో ఇఓ, చైర్మన్, పాలకమండలి పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవారు్లు భక్తులను ఊంజల్ సేవలందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చకస్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామివారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు.

### లోక రక్షణార్థం సూర్యోపాసన

దుర్గమ్మవారి ఆలయంలో లోక రక్షణార్థం ఆదివారం సూర్యోపాసన సేవను నిర్వహించారు. దుర్గమ్మ వారి ఆలయంలో ఆదివారం కాకి నాడకు చెందిన స్వరరాగసుధ సంగీత విద్యాలయం విద్యార్థులు శ్రీ ముత్తుస్వామి దీక్షితార్ వారి కీర్త నాలాపాలనలను చేసి అలరించారు.



ఆదివారం మాదాపూర్ విఠల్‌రావునగర్‌లో అగ్రసేన్ బ్యాంకు నూతన బ్రాంచ్‌ను ప్రారంభించిన రాజ్యసభ మాజీసభ్యుడు, 'వార్త' సిఎండి గిరీష్‌కుమార్ సంఘీ తదితరులు

## మెరుగైన సేవల్లో అగ్రసేన్ బ్యాంక్ మేటి

### బ్యాంక్ కొత్త శాఖను మాదాపూర్‌లో ప్రారంభించిన 'వార్త' సిఎండి గిరీష్‌కుమార్ సంఘీ

హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), అక్టోబరు 26, ప్రభాతవార్త: అగ్రసేన్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ తన 11వ నూతన బ్రాంచ్‌ను హైటెక్ సిటీ పరిధిలోని మాదాపూర్ విఠల్‌రావునగర్‌లో ప్రారంభించింది. రాజ్యసభ మాజీసభ్యుడు, 'వార్త' సిఎండి గిరీష్‌కుమార్ సంఘీ ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరై అగ్రసేన్ బ్యాంకు నూతన బ్రాంచ్‌ను ప్రారంభించారు. బ్యాంకు ఆవరణలో ఏరా ్పటుచేసిన స్ట్రాంగ్‌రూమ్, సేఫ్ డిపా జిట్ లాకర్ సౌకర్యాన్ని తెలంగాణ సీనియర్ న్యాయవాది పి.రఘురాం ప్రారంభించారు. బ్యాంకులోని ఇతర బ్యాంకింగ్ సౌకర్యాలను పారిశ్రామికవేత్త చంద్రకాంత్ అగర్వాల్, సీనియర్ న్యాయవాది దుష్యంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరీష్‌కుమార్ సంఘీ మాట్లాడుతూ నేటి సమాజంలో బ్యాంకింగ్ సేవలకు డిమాండ్ పెరిగిందన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో అగ్రసేన్ బ్యాంకు గొప్పపేరు సంపాదించిందని, హైటెక్‌సిటీ పరిధిలోని ఖాతాదారులకు సైతం ఉత్తమ సేవలు అందిస్తుం దనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అగ్రసేన్ బ్యాంకు రాష్ట్రవ్యాప్తంగా తమ సేవలను విస్తరించేందుకు ప్రయత్నిస్తుండడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధునాతన టెక్నాలజీని అగ్రసేన్ బ్యాంకు అందిపుచ్చుకోవాలని, తద్వారా ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించే అవకాశం ఉంటుందని సూచించారు. బ్యాంకింగ్ సేవలకు పెరిగిన డిమాండ్‌ను తీర్చడంలో అగ్రసేన్ బ్యాంకు చైర్మన్ ప్రమోద్ కుమార్ కేడియా ముందున్నారని అన్నారు. నేడు గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజలు సైతం బ్యాంకింగ్ సేవల మీద ఆధారపడుతున్నారని, ప్రజల అవసరాలకు అనుగుణంగా బ్యాంకు సేవలను మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎన్.రామారావు, సూర్యకాంత్ ఆడెప్ప, సురేష్ అగర్వాల్, హజారిలాల్ కేడియా, ఎంఎల్ అగర్వాల్, శాంతనుచౌదరిలతోపాటు సీనియర్ వైస్‌చైర్మన్, సిఎ నవీన్‌కుమార్ అగర్వాల్, వైస్‌చైర్మన్ సురేష్‌కుమార్ అగర్వాల్, బిఓఎం చైర్మన్ నారాయణ్‌దత్, డైరెక్టర్లు మోహన్ అగర్వాల్, గోపాల్‌చంద్ అగర్వాల్, రాజేష్‌కుమార్ అగర్వాల్, అంజూ కేడియా, బజరంగ్ ప్రసాద్‌గుప్తా, సిఎ పంకజ్‌కుమార్ అగర్వాల్, బిఓఎం సభ్యులు మహావీర్ పిట్టీ, జనరల్ మేనేజర్ సివి.రావు, డిజిఎం ఆనంద్ అగర్వాల్, ప్రసాద్ గోలెగాంకర్, గోపాల్ తివారీ, నితేష్ గుప్తా తదితరులతోపాటు బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ నుంచి చైనాకు విమాన సర్వీసులు

కోల్‌కతా, అక్టోబరు 26: భారత్ నుంచి చైనాకు నేరుగా విమానసర్వీసులు పునరుద్ధరి స్తున్నారు. నాలుగేళ్లనుంచి సర్వీసులను సస్పెండ్‌చేసినతర్వాత మొట్టమొదటిసారిగా ఆదివారం రాత్రి పది గంటలకు కోల్‌కత్తానుంచి చైనాలోని గ్వాంగ్‌ఝౌ నగరానికి విమాన సర్వీసు బయలు దేరుతోంది. అలాగే షాంఘై, న్యూఢిల్లీకి నేరుగా విమాన సర్వీసు వచ్చేనెల 9నుంచి ప్రారంభిస్తారు. వారానికి మూడు సార్లు ఈసర్వీసు నడుస్తుందని భారత్‌లోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యుజింగ్‌చెన్ వెల్లడిం చారు. రెండుదేశాల మధ్య నిరంతర సర్వీసులు 2020వరకూ నడిచాయి. కొవిడ్-19 కారణంగా ఈ సర్వీసులు రద్దయ్యాయి. అలాగే తూర్పుప్రాంతంలోని లడక్ సరిహద్దు వివాదంతో కూడా ఈ సర్వీసులు నిలిచిపోయాయి. దౌత్యపరమైన చర్చలతో ప్రైవేటు క్యారియర్ ఇండిగో తన సేవలను చైనాకు విస్తరించనున్నట్లు వెల్లడించింది. ప్రతినిత్యం కోల్‌కత్తా నుంచి గ్వాంగ్‌ఝౌ నగరానికి నాన్‌స్టాప్ విమానసర్వీసులు 26వతేదీ నుంచి ప్రారంభిస్తామని తెలిపింది.

# ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్


## భారత్ మహిళల టీమ్‌కు టైటిల్




**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్, అండర్ 23లో భారత మహిళల జట్టు చరిత్రలో తొలిసారిగా టైటిల్ కైవసం చేసుకుంది. భారత్ ఫ్రీస్టైల్ రెజ్లింగ్ బృందం జపాన్‌ను ఓడించి ఈ టైటిల్‌ను దక్కించుకుంది. ఐదు కాంస్య, రెండు రజత పతకాలతో భారత మహిళల జట్టు మొత్తం 121 పాయింట్లు సాధించి, ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన జపాన్‌ను నాలుగు పాయింట్ల తేడాతో ఓడించింది. మహిళల పోటీల చివరి రోజున హన్సిక లాంబా, సరిక రజత పతకం గెలుచుకున్న తర్వాత భారత్ అగ్రస్థానానికి చేరుకుంది. మహిళల 53 కిలోల ఫైనల్‌లో పోటీ పడిన లాంబా, ఛాంపియన్‌షిప్‌లలో భారత్‌కు తొలి రజతాన్ని అందించింది. బంగారు పతక పోరులో ఆమె జపాన్‌కు చెందిన హరునా మోరికావా చేతిలో 0–4 తేడాతో ఓడిపోయింది. దాదాపు 30 నిమిషాల తర్వాత, సరికా భారత్ ఖాతాలో మరో రజతం చేరింది. మహిళల 59 కిలోల ఫైనల్లో ఆమె జపాన్‌కు చెందిన రుకా నటమి చేతిలో 1–3 తేడాతో ఓడిపోయింది. మహిళల ఫ్రీస్టయిల్‌లో భారతదేశం తరపున పతకాలు గెలుచుకున్న ఇతర క్రీడాకారులలో నిషు (55 కిలోలలో కాంస్యం), నేహా (57 కిలోలలో కాంస్యం), పుల్కిత్ (65 కిలోలలో కాంస్యం), సృష్టి (68 కిలోలలో కాంస్యం), మరియు ప్రియ (76 కిలోలలో కాంస్యం) ఉన్నారు.

## మహిళల ఆసియా ఛాంపియన్‌షిప్..

# షైనా, దీక్షకు టైటిల్స్




**న్యూఢిల్లీ:** బ్యాడ్మింటన్ ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్–2025లో షైనా, దీక్ష అండర్ 15 అండర్ 17 మహిళల సింగిల్స్ టైటిళ్లను గెలుచుకున్నారు. ఆదివారం జరిగిన ఛాంపియన్‌షిప్‌లో భారత యువ క్రీడాకారిణిలు షైనా మణిముత్తు, దీక్షా సుధాకర్ వరుసగా అండర్15, అండర్17 విభాగాలలో ఈ టైటిళ్లను దక్కించుకున్నారు. ఫైనల్లో షైనా 21–14, 22–20తో జపాన్‌కు చెందిన చిహారు టొమిటాపై విజయం సాధించింది. అలాగే దీక్ష 21–16, 21–9 తేడాతో తన స్వదేశానికి చెందిన లక్ష్య రాజేష్‌ను ఓడించి భారతదేశానికి తొలి అండర్17 సింగిల్స్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. రజతం గెలిచిన లక్ష్యపై దీక్ష విజయంతో, అండర్17 విభాగంలో భారత్ 10 ఏళ్ల బంగారు పతక కరువుకు తెరపడింది. అలాగే షైనా ఆసియా అండర్15 మహిళల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్న భారతదేశపు నాల్గవ మహిళా సింగిల్స్ క్రీడాకారిణిగా నిలిచింది. కాగా భారత పురుష షట్లర్లు సెమీఫైనల్ మ్యాచ్‌లలో ఓడిపోయిన తర్వాత పురుషుల అండర్17, సింగిల్స్, డబుల్స్ విభాగాలలో రెండు కాంస్య పతకాలను సాధించారు. దీంతో భారత్ టోర్నమెంట్‌ను ఐదు పతకాలతో ముగించింది. వీటిలో 2 బంగారు, 1 రజతం మరియు 2 కాంస్య పతకాలు ఉన్నాయి.




## ఆస్ట్రేలియన్ పారా బ్యాడ్మింటన్..

# ప్రమోద్‌కు 2 స్వర్ణాలు

### సుకాంత్‌కు స్వర్ణం, రజతం

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్–2025 లో ప్రమోద్ భగత్ రెండు స్వర్ణాలు సాధించగా, సుకాంత్ కదమ్ ఒక స్వర్ణం, ఒక రజతంతో మెరిశాడు. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్3 ఫైనల్‌లో ప్రమోద్ తన స్వదేశీయుడు మనోజ్ సర్కార్‌ను వరుస సెట్లలో (21–15, 21–17) ఓడించి క్లినికల్ ప్రదర్శన ఇచ్చాడు. పురుషుల డబుల్స్ ఎస్ఎల్3–ఎస్ఎల్4 ఫైనల్‌లో సుకాంత్ కదమ్‌తో జతకట్టి భగత్ తన రెండవ స్వర్ణ పతకాన్ని సాధించాడు. అద్భుతమైన మూడు సెట్ల మ్యాచ్‌లో (21–11, 19–21, 21–18) భారత ద్వయం ఉమేష్ విక్రమ్ కుమార్–సూర్యకాంత్ యాదవ్‌లను ఓడించింది. పురుషుల సింగిల్స్ ఎస్ఎల్4లో సూర్య కాంత్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో (21–23, 21–14, 19–21) అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన సుకాంత్ రజత పతకాన్ని గెలుచుకున్నాడు. వరుస కాగా ఇప్పటికే కమాండింగ్ ప్రదర్శనలతో మానసి జోషి 2 స్వర్ణ పతకాలను గెలుచుకుంది. మహిళల సింగిల్స్ ఎస్ఎల్3ను ఆస్ట్రేలియాకు చెందిన సెలిన్ వినోట్‌పై గెలుచుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఎస్ఎల్3–ఎస్‌యు5ను రుథిక్ రఘుపతితో కలిసి గెలుచుకుంది. పురుషుల డబుల్స్ ఎస్‌యు5లో రుతిక్ భాగస్వామి చిరాగ్ బరేతతో కలిసి ఇంగ్లాండ్‌కు చెందిన రాబర్ట్ డోనాల్డ్–సీన్ ఓఖిసుల్లివన్‌లను వరుస సెట్లలో ఓడించి స్వర్ణం సాధించారు. పురుషుల డబుల్స్ ఎస్‌హెచ్6లో శివరాజన్ సోలైమలై మరియు సుదర్శన్ ముత్తుస్వామి వరుసగా స్వర్ణం, రజతం గెలుచుకున్నారు.

# ఆస్ట్రేలియా సిరీస్: టీం ఇండియాకు గుణపాఠం

## మ్యాచ్ నేర్పిన ఐదు అంశాలు




**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌ను 1–2 తేడాతో కోల్పోయినా, ఈ సిరీస్ టీమ్ ఇండియాకు అనేక పాఠాలు నేర్పింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ సాధారణ శైలిలో బ్యాటింగ్, ఆకర్షణీయమైన ఇన్నింగ్స్ ద్వారా తమ సామర్థ్యం ఏపాటిదో చెప్పకనే చెప్పారు. ఫలితంగా మూడవ, చివరి వన్డేలో భారత్ ఆసీస్‌ను 9 వికెట్ల తేడాతో 69 బంతులు మిగిలి ఉండగానే ఓడించింది. భారత్ ముందు 237 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించినా రోహిత్, కోహ్లీ దానిని చిన్నదిగా చూపించడానికి అవకాశానీన వదిలిపెట్టలేదు. రోహిత్ 125 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్సులతో 121 పరుగులు, కోహ్లీ 81 బంతుల్లో 74 పరుగులు, ఏడు ఫోర్లు బాది భారత్‌ను ఈ జోడీ గెలిపించింది. అయితే, ఈ సిరీస్ నుండి టీమ్ ఇండియా చాలా నేర్చుకుంది. ఈ సిరీస్‌లో జస్‌ప్రీత్ బుమ్రాను టీమ్ ఇండియా స్పష్టంగా కోల్పోయింది. ఫాస్ట్ బౌలింగ్ లైనప్‌ను ఎవరూ నడిపించలేదు. మహమ్మద్ సిరాజ్ కూడా తన పూర్తి సామర్థ్యాన్ని ప్రదర్శించడంలో విఫలమయ్యాడు. అందువల్ల, బుమ్రా లేకపోయినా భారత్ పెద్ద జట్లపై బలంగా రాణించాల్సి ఉంటుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌ల్లోనూ శుభ్‌మాన్ గిల్ ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేదు. అతని వన్డే కెప్టెన్సీ బ్యాటింగ్‌తో అంత బాగా లేదు. అందువల్ల, గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించి పెద్ద స్కోరు సాధించే అవకాశం ఉన్నందున, అతను ముందుకు సాగడానికి బ్యాట్స్‌మన్‌గా బాగా రాణించాల్సి ఉంది. ఇక విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలను జట్టు నుండి తొలగించడంపై నిరంతరం పుకార్లు వస్తున్నప్పటికీ, వారు లేకుండా టీం ఇప్పటికీ అసంపూర్ణంగా అనిపిస్తుంది. ఈ సీనియర్ ఆటగాళ్ళు ఇతర ఆటగాళ్లకు చాలా నేర్పుతారు. అయితే, రాబోయే టోర్నమెంట్‌కు ముందు రోహిత్, విరాట్ కోల్పోవడం జట్టు అనుభవాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. అలాగే ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో భారత్ లోయర్ మిడిల్ ఆర్డర్ కూడా రాణించలేకపోయింది. వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, నితీష్ కుమార్, హర్షిత్ రాణా వంటి ఆటగాళ్ళు బ్యాట్‌తో బాగా రాణించగలరు. కానీ వారు ప్రదర్శన ఇవ్వడంలో విఫలమయ్యారు. అందువల్ల, వారు కొంత బాధ్యత తీసుకుని రాణించాల్సి ఉంది.



## యూరోపియన్ చెస్ క్లబ్ కప్‌లో

# గుకేష్, దివ్య డబుల్ స్వర్ణం

### నిహాల్ వ్యక్తిగత గోల్డ్ మెడల్

**న్యూఢిల్లీ:** యూరోపియన్ చెస్ క్లబ్ కప్–2025లో భారత గ్రాండ్‌మాస్టర్లు దొమ్మరాజు గుకేష్, దివ్య దేశ్‌ముఖ్ రాణించి, ఒక్కొక్కరు రెండు బంగారు పతకాలను గెలుచుకున్నారు. ఓపెన్ విభాగంలో దొమ్మరాజు బోర్డు నంబర్ 1లో జట్టు టైటిల్, వ్యక్తిగత స్వర్ణాన్ని గెలుచుకోగా, దేశ్‌ముఖ్ మహిళల జట్టు టైటిల్, బోర్డు నంబర్ 2లో స్వర్ణాన్ని గెలుచుకుంది. టీమ్ సూపర్ చెస్ తరఫున ఆడుతున్న గుకేష్ ఐదు పాయింట్లలో 4 పాయింట్లు సాధించి రెండు డ్రాలు, మూడు విజయాలు సాధించి తన జట్టును విజయపథంలో నడిపించాడు. ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ టోర్నమెంట్‌ను మూడవ రౌండ్ నుండి ప్రారంభించగా, అతని జట్టు 14/14 స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఇక దివ్య సెర్కిల్ డి ఎచెక్స్ డి మోంటే–కార్లో జట్టు తరఫున 14 లో 13 స్కోరుతో టైటిల్ గెలుచుకున్నారు. రెండవ బోర్డులో దివ్య ఆరు రౌండ్లలో 4.5 పాయింట్లు సాధించి టోర్నమెంట్ సమయంలో 2500 రేటింగ్ అవరోధాన్ని అధిగమించింది. మరో చోట, భారత్‌కే చెందిన నిహాల్ సరిన్ కూడా వ్యక్తిగత బంగారు పతకాన్ని సాధించాడు. బయేగాన్ పెండిక్ చెస్ స్పోర్ట్స్ క్లబ్ తరఫున నాల్గవ బోర్డులో ఆడుతూ, అతను ఏడు రౌండ్లలో ఐదు పాయింట్లు సాధించాడు.

# యుఎస్ ద్రవ్యోల్బణంతో పడిలేచిన పసిడి ధరలు!

వాణిజ్యం




**ముంబయి, అక్టోబరు 26:** తొమ్మిది వారాలుగా లాభాల బాటలో పయనిస్తున్న పసిడి జోరుకు ఎట్టకేలకు బ్రేక్ పడింది. బంగారం ధరలు ఇప్పటికే అత్యధిక స్థాయికి చేరాయన్న అంచనాలతో మార్కెట్లో దిద్దుబాటు జరగడంతో ఈ వారం ధరలు భారీగా నష్టపోయాయి. దీంతో తొమ్మిది వారాల లాభాల పరంపరకు తెరపడింది.అయితే అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు అంచనాల కంటే సానుకూలంగా రావడంతో పసిడి నష్టాల నుంచి కొంతమేర కోలుకుంది. దీంతో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఈ ఏడాది రెండుసార్లు తగ్గించే అవకాశాలున్నాయన్న అంచనాలు బలపడ్డాయి. సాధారణంగా వడ్డీ రేట్లు తగ్గితే, ఎలాంటి వడ్డీ ఆదాయం లేని బంగారం వైపు పెట్టుబడిదారులు మొగ్గుచూపుతారు. ఇది పసిడి ధరకు మద్దతుగా నిలిచింది. మరోవైపు, వచ్చే వారం జరగనున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీపై ఇన్వెస్టర్లు దృష్టి సారించారు. ఒకవేళ ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరితే, అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుతాయి. ఫలితంగా సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడికి డిమాండ్ తగ్గే అవకాశం ఉంది. ఆగస్టు మధ్యలో రికార్డు స్థాయిలో ఔన్సుకు 4,381.52 డాలర్లకు చేరిన బంగారం, ఆ మరుసటి రోజు నుంచే పతనాన్ని ప్రారంభించింది. ఇదే సమయంలో గోల్డ్‌బ్యాక్డ్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)ల నుంచి నిధులు భారీగా బయటకు వెళ్లాయి. ప్రస్తుత దిద్దుబాటు స్థిరపడుతున్నట్లు కనిపిస్తోంది. కానీ, రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరగడంతో మార్కెట్లో అస్థిరత కొనసాగవచ్చు అని శాక్సో క్యాపిటల్ మార్కెట్స్ స్ట్రాటజిస్ట్ చారు చనానా తెలిపారు. పసిడి ధర 4,148 డాలర్ల వద్ద నిరోధాన్ని ఎదుర్కొంటుందని, మళ్లీ బుల్ ర్యాలీ మొదలవ్వాలంటే 4,236 డాలర్ల స్థాయిని స్పష్టంగా దాటాల్సి ఉంటుందని ఆమె వివరించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధర 57 శాతం పెరిగింది. న్యూయార్క్‌లో స్పాట్ గోల్డ్ 0.3 శాతం నష్టపోయి ఔన్సుకు 4,113.05 డాలర్ల వద్ద ముగిసింది. ఈ వారంలో మొత్తం 3.3 శాతం నష్టాన్ని నమోదు చేసింది. గత వారం ఔన్సుకు 54 డాలర్లకు పైగా రికార్డు సృష్టించిన వెండి కూడా ఈ వారం 6 శాతం పైగా నష్టపోయింది.




## నవంబరు నుంచి అమలులోకి

# వస్తున్న మార్పులివే!

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కొత్త నెల నవంబర్‌లోకి అడుగు పెట్టనున్న క్రమంలో కొత్త నిబంధనలు, మార్పులు, సవరణలు అమలులోకి వస్తున్నాయి. నవంబరు 1వ తేదీ నుంచే చాలా మార్పులు వస్తున్నాయి. ప్రతి నెలా 1వ తేదీన ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు సమీక్షిస్తాయి. గత మూడు నెలల నుంచి 19 కిలోల గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ వచ్చింది. ఈసారి నవంబర్ 1వ తేదీన సైతం 14 కిలోల వంట గ్యాస్, 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరల్లో మార్పులు ఉండవచ్చు. వాటితో పాటు సీఎన్‌జీ, పీఎన్‌జీ ధరలను సైతం సవరించే అవకాశాలు ఉన్నాయి. కచ్చితంగా ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ క్రెడిట్ కార్డ్ యూజర్లకు షాకిచ్చింది. క్రెడ్, మొబిక్విక్, చెక్ వంటి థర్డ్ పార్టీ యాప్స్ ద్వారా చేసే ఎడ్యుకేషన్ చెల్లింపులపై కొత్త ఛార్జీలు విధిస్తోంది. థర్డ్ పార్టీ యాప్స్‌తో స్కూల్స్, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేమెంట్లు చేస్తే 1 శాతం ఛార్జ్ పడుతుంది. అలాగే రూ.1000 ఆపైన వాలెట్ లోడింగ్ చేస్తే 1 శాతం ఛార్జ్, కార్డ్ టు చెక్ చెల్లింపులకు రూ.200 వరకు ఛార్జీలు వర్తించనున్నాయి. బ్యాంకింగ్ సవరణ చట్టం 2025ని నవంబర్ 1వ తేదీ నుంచే అమలులోకి తీసుకొస్తున్నారు. ఇకపై బ్యాంక్ ఖాతాదారులు తమ ఖాతాలు, లాకర్లు, సేఫ్ కస్టడీలకు నలుగురు నామినీలను ఎంచుకోవచ్చు. అలాగే ఎవరికి ఎంత వాటా ఇవ్వాలి అనేదిసైతంనిర్ణయించుకోవచ్చు. మొదటి నామినీమరణిస్తే ఆటోమేటిక్‌గా రెండో నామినీకి అధికారం వస్తుంది. బ్యాంకింగ్ చట్టాల్లో పారదర్శకతను పెంచేందుకు ఈ నలుగులు నామినీల రూల్స్ తీసుకొస్తున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పెట్టుబడిదారుల రక్షణ,పారదర్శకతను పెంచేందుకు కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఎఎంసి ఉద్యోగి లేదా వారి బంధువులు రూ.15 లక్షలకు మించి లావాదేవీలు చేస్తే ఆ వివరాలను సదరు కంపెనీ కంప్లైయన్స్ ఆఫీసరుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఈదశ పెట్టుబడిదారుల రక్షణను బలోపేతం చేస్తుందని, అవకతవకలు జరగకుండా నిరోధిస్తుందని సెబీ చెబుతోంది. ఆధార్ జారీ సంస్థ యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధార్ కార్డ్ అప్డేట్ ప్రక్రియను సులభతరం చేసింది. ఆధార్ కేంద్రానికి వెళ్లకుండానే పేరు, అడ్రస్, డేట్ ఆఫ్ బర్త్, మొబైల్ నంబర్ వంటివి ఆన్‌లైన్ ద్వారా ఇంటి నుంచే అప్డేట్ చేసుకోవచ్చు. బయోమెట్రిక్ వివరాల కోసం అయితేనే ఆధార్ కేంద్రానికి వెళ్లాల్సి ఉంటుంది. కొత్తవ్యవస్థను తీసుకొచ్చింది. దీనిప్రకారం మీవివరాలను పాన్, పాస్‌పోర్ట్, రేషన్‌కార్డు, స్కూల్ రికార్డులవంటి ప్రభుత్వ డేటాబేస్‌లతో ఆటోమేటిక్‌గా ధ్రువీకరిస్తుంది. దీంతో నేరుగా పత్రాలు అప్లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు.




# ఇక వెండిపైనా తనఖా రుణాలు!

### వచ్చే ఏప్రిల్‌నుంచి అమలులోకి

**ముంబయి, అక్టోబరు 26:** బంగారంపై రుణాల మాదిరిగానే ఇకపై వెండిపై కూడా రుణాలు లభించనున్నాయి. భారత రిజర్వుబ్యాంకు కీలక నిర్ణయం తీసుకుంటున్నది. కొత్త మార్గదర్శకాలు 2026 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఆర్బీఐతాజా ఆదేశాలప్రకారంవాణిజ్య బ్యాంకులు, బ్యాంకింగ్‌యేతర ఆర్థిక సంస్థలు (ఎన్‌బిఎఫ్‌సిఎస్) వెండి నగలు, ఆభరణాలు, కాయిన్స్‌ను తనఖా పెట్టుకుని రుణాలు మంజూరు చేయవచ్చు.అయితే వెండికడ్డీలు, ఇటిఎఫ్‌లపై రుణాలు ఇవ్వరాదని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి గరిష్టంగా 10 కేజీల వరకు వెండిని తాకట్టు పెట్టి రూ.10 లక్షల వరకు రుణం పొందవచ్చు. అలాగే 500 గ్రాముల బరువులోపు సిల్వర్ కాయిన్స్ తాకట్టు పెట్టుకోవడానికి అనుమతిఉంది. రుణ పరిమాణం వెండి ప్రస్తుత మార్కెట్‌విలువ ఆధారంగా నిర్ణయించబడుతుందని పేర్కొంది. ప్రస్తుతం దేశీయ మార్కెట్‌లో వెండి ధర కేజీకి రూ.1.70 లక్షల వద్దఉంది. కొన్ని నెలలక్రితం రూ.2 లక్షల మార్క్ దాటిన సంగతి తెలిసిందే. వెండిని కేవలం ఆభరణాలకే కాకుండా పారిశ్రామిక రంగాల్లోనూ విస్తృతంగా వినియోగిస్తున్నారు. వెండి మార్కెట్ పెరుగుదల నేపథ్యంలో ఆర్‌బిఐ నిర్ణయం ఆర్థిక రంగంలో కొత్త వెసులుబాటు అని భావిస్తున్నారు.

# మరోసారి తెరపైకి ప్రభుత్వ బ్యాంకుల విలీనం




**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రభుత్వ రంగంలోని బ్యాంకుల విలీనం మరోసారి వినిపిస్తోంది. మలివిడత విలీన ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు సేవలందిస్తున్నాయి. అయితే వీటిలో నుంచి నాలుగు బ్యాంకులను విలీనం చేసి ప్రభుత్వ బ్యాంకుల సంఖ్యను 8కి పరిమితం చేసే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది. దీంతో నాలుగు బ్యాంకులు కనుమరుగు కానున్నాయి. దశాబ్దాలుగా సేవలందించిన ఆ బ్యాంకుల పేర్లు కనిపించవు. ప్రస్తుతం ఉన్న 12 బ్యాంకుల్లో నాలుగింటిని పెద్ద బ్యాంకుల్లో విలీనం చేయాలని కేంద్రం సన్నాహాలు చేస్తున్నట్లు జాతీయ మీడియా సంస్థలు పేర్కొన్నాయి. విలీనం చేసే బ్యాంకుల జాబితాలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఒబి), సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ ఇండియా (బిఒఐ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఓఎం) ఉన్నట్లు తెలుస్తోంది. ఈ బ్యాంకులను దేశంలోని పెద్ద బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ వంటి వాటిల్లో కలపే అవకాశం ఉన్నట్లు సమాచారం. అయితే ఈ విలీన ప్రక్రియకు సంబంధించి ఇప్పటి వరకు తమకు ప్రభుత్వం నుంచి ఏ సమాచారం అందలేదని బ్యాంకింగ్ వర్గాలు చెబుతున్నాయి.బ్యాలెన్స్ షీట్ల బలోపేతం కోసమే ఈ మేరకు బ్యాంకుల విలీనానికి కేంద్రం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఒక బ్యాంకులో మరో బ్యాంకును విలీనం చేయాలా వద్దా అనే నిర్ణయం దీర్ఘకాలిక దృక్పథంతో తీసుకోవాల్సింది. ఈ విషయంపై ఇప్పటి వరకు అధికారికంగా చర్చలు జరగలేదు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి సైతం అలాంటి ప్రతిపాదనలు ఏవీ రాలేదు. ఇప్పటి వరకు అయితే బ్యాలెన్స్ షీట్లను బలోపేతం చేసుకోవడంపైనా బ్యాంకులు దృష్టి సారిస్తున్నాయి. అయితే సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా కనీస ప్రజల వాటా సాధించేలా కొన్ని బ్యాంకులు ప్రభుత్వ వాటాను తగ్గించేందుకు సన్నాహలు చేస్తున్నట్లు మరొకరు చెప్పారు.



# విదేశీ కరెన్సీ ఖజానా కళకళ

### 702.280 బిలియన్ డాలర్లకు చేరిక

**ముంబయి, అక్టోబరు 26:** విదేశీ మారకపు నిల్వలు మరోసారి ప్రకాశించాయి. ఈనెల 17తో ముగిసిన వారంలో 4.5 బిలియన్ డాలర్లుపెరిగి మొత్తం 702.280 బిలియన్ డాలర్లకు విదేశీ కరెన్సీ ఖజానాచేరింది. బంగారంనిల్వలు పెరుగుదల కారణంగానే ఈ వృద్ధి నమోదయిందని ఆర్బీఐ వెల్లడించింది. 2024 సెప్టెంబరు చివరిలో నమోదయిన 704.885 బిలియన్ డాలర్ల విదేశీ నిల్వలే ఇప్పటివకూ జీవితకాలగరిష్టంగా ఉన్నాయి. ఆర్బీఐగణాంకాలప్రకారం ప్రస్తుత సమీ క్షలో ఉన్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 1.692 బిలియన్ డాలర్లుతగ్గి 570.411 బిలియన్ డాలర్లకు చేరాయి. పసిడి నిల్వలు 6.181 బిలియన్ డాలరు పెరిగి 18.546 బిలియన్ డాలర్లకుచేరాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితిలు, ఫెడ్‌రిజర్వు ఫండ్‌రేట్ల తగ్గింపు వల్ల బంగారం సురక్షిత ఆస్థిగా భావించి పెట్టుబడులు పెడుతుండటంతోనే బంగారం డిమాండ్ భారీస్థాయిలో పెరిగింది.

# ఎంక్యాప్ టాప్‌టెన్‌లో నంబర్‌వన్ రిలయన్స్!




**న్యూఢిల్లీ,అక్టోబరు 26:** దేశంలోని టాప్ పది మార్కెట్ విలువలున్న కంపెనీల్లో ఏడు కంపెనీల విలువలు 1,55,710.74 కోట్లు పెరిగాయి. సెలవులతో వారం రోజులు తగ్గినా ఈ దిగ్గజాలు టర్నోవర్ మాత్రం పెరిగింది. రిలయన్స్, టాటాకు చెందిన టిసిఎస్‌లు భారీగా లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ 46,687.03 కోట్లుపెరిగి రూ.19,64,170.74 కోట్లకు చేరింది. ఇక టిసిఎస్ మార్కెట్ టర్నోవర్ కూడా 36,126 కోట్లుపెరిగి రూ.11,08,021.21 కోట్లకు చేరింది. ఇక ఇన్ఫోసిస్ 34,938.51కోట్లుపెరిగి రూ.6,33,712.38 కోట్లకుచేరితే భారతీయ స్టేట్‌బ్యాంకు 13,892.07 కోట్లుపెరిగి 8,34,817.05 కోట్లకు చేరింది. బజాజ్ ఫైనాన్స్ 11,947.17 కోట్లుపెరిగి రూ.6,77,846.36 కోట్లకు చేరింది. భారతి ఎయిర్‌టెల్‌కూడా 9779.11కోట్లుపెరిగి రూ.11,57,014.19 కోట్లకు చేరితే జీవితబీమా సంస్థ 2340.25 కోట్లుపెరిగి మార్కెట్ విలువలు 5,62,513.19 కోట్లకు చేరాయి. ఇక ఐసిఐసిఐబ్యాంకు మార్కెట్ విలువలు మాత్రం 43,744.59కోట్లు క్షీణించి రూ.9,82,746.76 కోట్లకు చేరింది. ఇక హిందూస్థాన్ యూనిలీవర్ విలువలు రూ.20,523.68 కోట్లు క్షీణించి రూ.5,91,486.10 కోట్లకుచేరితే హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు విలువలు రూ.11,983.68 కోట్లు క్షీణించి రూ.15,28,227.10 కోట్లకు చేరాయి. టాప్ పది సంస్థల్లో రిలయన్స్ అగ్రగామిగా నిలిస్తే ఆ తర్వాత స్థానాల్లో వరుసగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, భారతి ఎయిర్‌టెల్, ఐసిఐసిఐబ్యాంకు, భారతీయ స్టేట్‌బ్యాంకు, బజాజ్‌ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనిలీవర్, ఎల్ఐసిలు నిలిచాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps